వినోదానికి కథలు, సీరియల్స్
విజ్ఞానానికి వివిధ శీర్షికలతో
రంగుల బొమ్మలతో పిల్లలను, పెద్దలను
రంజింప చేసే....
తెలుగు కామిక్స్ మాస పత్రిక
నవచిత్రకథ

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన అగ్రశ్రేణి దినపత్రిక

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

సింద్‌బాద్ సాహసయాత్రలు
చిత్రవిచిత్రమైన అనుభవాలు
ఏమా అనుభవాలు? ఏమా సాహసయాత్రలు
వెంటనే కొని చదవండి...
బాలల మనోరంజని బాలరంజని

ANDHRA PATRIKA Simultaneously Published From HYDERABAD & VIJAYAWADA Regd. H/HD 231

సంపుటం: 77 సంచిక: 235 ఉదయం * హైదరాబాదు సోమవారం 26-11-90 పుటలు: 8 వెల: 1-30 పైసలు

అసమ్మతియాత్రలో 105 మంది?

ఢిల్లీకి 'శివ'గణం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 25:

ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి స్థానే మరొక కొత్తనాయకుడిని ఎంపిక చేయాలని కాంగ్రెస్ అధిష్ఠానవర్గంపై వత్తిడి తీసుకురావడానికి రాజ్యసభలో కాంగ్రెస్‌పార్టీ నాయకుడు శ్రీ పి.శివశంకర్ అధ్వర్యంలో 85 మంది కాంగ్రెస్ సభ్యులు, లోక్‌సభ, రాజ్యసభలలో ప్రాతినిధ్యం వహిస్తున్న 20 మంది పార్లమెంటు సభ్యులు త్వరలో కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీని కలవడానికి ఢిల్లీ వెళ్లాలని నిర్ణయించినట్లు తెలిసింది.

గత రెండురోజులుగా మాజీ కేంద్ర మంత్రి శ్రీ శివశంకర్ నివాసగృహంలో కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలోని అసమ్మతి నాయకులు, కొందరు పార్లమెంటు సభ్యులు చర్చలు జరిపి ఈమేరకు నిర్ణయం తీసుకున్నట్లు విశ్వసనీయ వర్గాలద్వారా తెలిసింది.

రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఉన్నత విద్యాశాఖమంత్రి శ్రీ నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి ప్రభృతులు కాంగ్రెస్ పార్టీలోని అసమ్మతివాదులతో చేర్చేరుగా చర్చలు జరుపుతూ అసమ్మతివాదుల బలాన్ని సమీకరిస్తున్నట్లు తెలిసింది.

మరో మాజీమంత్రి శ్రీ సంగీత వెంకటరెడ్డి కాపులలానికి చెందిన పలువురు ఎమ్మెల్యేలతో చర్చలు జరుపుతూ ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి నాయకత్వానికి వ్యతిరేకంగా ఒక వర్గాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిసింది.

తమ [illegible] డాక్టర్ చెన్నారెడ్డి [illegible] కోగ [illegible]

వర్గంలో పౌర సరఫరాల శాఖామంత్రి శ్రీ ముద్రగడ పద్మనాభానికి వ్యతిరేక వర్గం ఎమ్మెల్యేలంతా మాజీమంత్రి శ్రీ సంగీత వెంకటరెడ్డి వర్గంలోచేరి ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డికి వ్యతిరేకంగా నాయకత్వం మార్పు విషయంలో ఢిల్లీ వెళ్లడానికి నిర్ణయించినట్లు తెలిసింది.

పార్లమెంటు సభ్యుడు డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డి రాయలసీమకు చెందిన పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను సమీకరించడానికి పూనుకుంటున్నట్లు తెలిసింది. నిన్న మొన్నటి వరకు తటస్థవైఖరిని అవలంబించిన కడపజిల్లాకు చెందిన ఎమ్మెల్యే డాక్టర్ మైసూరారెడ్డి వర్గంకూడా డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి వర్గంతో చేతులు కలిపినట్లు తెలిసింది.

ఈ జిల్లాకు చెందిన మరో ఎమ్మెల్యే శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి మాత్రం ఎటువైపు మొగ్గకుండా తటస్థంగా ఉన్నట్లు అంటున్నారు.

తూర్పుగోదావరి, కృష్ణాజిల్లాలో మొత్తం ఎమ్మెల్యేలలో సగానికిపైగా మాజీ కేంద్ర మంత్రి శ్రీ శివశంకర్ అధ్వర్యంలో ఢిల్లీ యాత్రకు సమాయత్తం అయినట్లు కాంగ్రెస్ అసమ్మతివాదులు బాహాటంగా చెపుతున్నారు.

రాష్ట్ర కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలోని కార్యకలాపాలను మాజీమంత్రి శ్రీ శివశంకర్ ఎప్పటికప్పుడు పార్టీ అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీకి, ఎ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శులు శ్రీ హెచ్.కె. ఎల్. భగత్, శ్రీ గాడ్గిల్ ప్రభృతులకు వివరిస్తున్నట్లు తెలిసింది.

ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి నిన్న మొన్నటివరకు చేదోడు వాదోడుగా వున్న నలుగురు మంత్రులలో ఇద్దరు మంత్రులు డాక్టర్ చెన్నారెడ్డి నాయకత్వంపట్ల వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. వీరులో ఒకరు మాజీ కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ జలగం వెంగళరావును కలసి డాక్టర్ చెన్నారెడ్డి స్థానే మీరు నాయకత్వాన్ని చేపట్టడానికి మేమంతా కృషి చేస్తామని చెప్పినట్లు తెలిసింది.

మరొక మంత్రి మాజీ ముఖ్యమంత్రి శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డిని కలిసి డాక్టర్ చెన్నారెడ్డి నియంతృత్వ ధోరణులను తీవ్రంగా నిరశించినట్లు నాయకత్వం మార్పు విషయంలో తాను మిమ్ములను సమర్థిస్తానని చెప్పినట్లు తెలిసింది.

గత రెండురోజుల నుంచి మంత్రి శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డిని పలువురు ఎమ్మెల్యేలు కలసి ఆయన జరుపుతున్న పోరాటానికి మద్దతునిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిసింది.

ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ఒక వర్గంపట్లనే శ్రద్ధచూపుతూ మిగిలిన వర్గంవారిని నిర్లక్ష్యం చేస్తున్నారని ఎమ్మెల్యేలతో నియోజకవర్గంలో సమస్యలు చర్చించడంలేదని కాంగ్రెస్ అధిష్ఠానవర్గానికి ఫిర్యాదు చేయడానికి వీరంతా ఢిల్లీ వెళ్లుతున్నట్లు తెలిసింది.

డాక్టర్ చెన్నారెడ్డి ప్రభుత్వం ఏడాది వార్షికోత్సవాలకు ముందే నాయకత్వాన్ని మార్చాలని వీరంతా కాంగ్రెస్‌పార్టీ అధిష్ఠానవర్గంపై ఒత్తిడి తీసుకు

(మిగతా 7వ పేజీలో)

ఆర్థికబలహీనులకూ సహకారం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 25:

నేషనల్ ఫ్రంట్ ఎన్నికల ప్రణాళికలోని మండల్ కమిషన్ సిఫార్సులు అమలుకు తన మద్దతుకూడా వుందనీ, వెనుకబడిన కులాలవారికి రిజర్వేషన్‌లను రాష్ట్రంలోకూడా పెంచాలని తాను ప్రయత్నించానని నేషనల్ ఫ్రంట్ అధ్యక్షుడు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశంపార్టీ అధినాయకుడు శ్రీ ఎన్.టి.రామారావు అన్నారు. అగ్రకులాలవారిలో ఆర్థికంగా వెనుకబడినవారికి కూడా తగిన సహకారం అందించాలనీ, వారినికూడా కలుపుకుని ముందుకు సాగాలని ఆయన స్పష్టం చేశారు.

ఆదివారంనాడు నగరంలోని గండిపేటలో జరిగిన తెలుగుదేశంపార్టీ విస్తృతస్థాయి సమావేశానికి వివిధ జిల్లాలనుండి విచ్చేసిన కార్యకర్తల నుద్దేశించి ఆయన ప్రసంగం చేశారు. తన ప్రసంగంలో జాతీయ రాజకీయాలనీ, రామజన్మభూమిలోని మసీదు అనబడే కట్టడాన్ని తొలగించి రామమందిర నిర్మాణాన్ని చేపట్టాలని భారతీయ జనతాపార్టీ ప్రయత్నించిన విషయాన్ని ఉటంకిస్తూ "అక్కడ నమాజ్ జరిగినా, జరక్కపోయినా దాన్ని రక్షించాలి, దాన్ని కూలగొట్టి గుడికట్టాల్సిన అవసరం ఏమిటి? ఇలా అయితే మనం ఎటుపోతాం? ఇలా అయితే మనం ఎటుపోతాం? ఇలా అయితే మనం ఎటుపోతాం

రైళ్లరాకపోకలు

జంటనగరాలలో రైళ్ళరాకపోకల వివరాలు

హైదరాబాద్ (బ్రాడ్ గేజ్)

నెం	రైలుపేరు	పోక	రాక
7054/7053	హైదరాబాద్-మద్రాసు ఎక్స్‌ప్రెస్	సా. 3.15	ఉ. 7.30
325/326	హైదరాబాద్-వరంగల్ ఫాస్ట్‌పాసెంజర్	సా. 5.30	ఉ. 9.50
7429/7430	హైదరాబాద్-తిరుపతి రాయలసీమ ఎక్స్‌ప్రెస్	సా. 5.00	ఉ. 8.00
6060/6059	హైదరాబాద్-మద్రాసు చార్మినార్ ఎక్స్‌ప్రెస్	సా.6.30	ఉ.8.30
70008/7007	హైదరాబాద్-విశాఖపట్టణం గోదావరి ఎక్స్‌ప్రెస్	సా. 5.15	ఉ. 6.45
5089/5090	హైదరాబాద్-గోరఖ్‌పూర్ వైపీల్లీ ఎక్స్‌ప్రెస్	ఉ. 7.40 (బుధ, ఆదివారాలు)	సా. 4.10 (మంగళ, శుక్రవారాలు)
7056/7055	హైదరాబాద్-నరసాపూర్ ఎక్స్‌ప్రెస్	రా. 9.20	ఉ. 6.15
7021/7022	హైదరాబాద్-భాగ్యనగర్ సికాముక్కిర్ ఎక్స్‌ప్రెస్	రా. 8.00	ఉ. 7.15
7032/7031	హైదరాబాద్-బోంబాయి ఎక్స్‌ప్రెస్	రా. 7.35	ఉ. 6.30
349/350	హైదరాబాద్-పల్లి వైద్యనాథ్ పాసెంజర్	రా. 9.30	ఉ. 9.00
330/329	హైదరాబాద్-పూనే పాసెంజర్	మ. 2.40	మ. 12.00
7085/7086	హైదరాబాద్-విజయవాడ నేటి ఎక్స్‌ప్రెస్	సా. 5.50	ఉ. 9.15
8046/8045	హైదరాబాద్-బోరా లష్కర్‌కోట్ ఎక్స్‌ప్రెస్	ఉ. 7.00	సా. 6.55
7030/7029	హైదరాబాద్-కాచిగుడా వైపీల్లీ ఎక్స్‌ప్రెస్	ఉ. 11.00 (సోమ, శుక్రవారాలు)	మ. 1.40 (బుధ, ఆదివారాలు)
360/359	హైదరాబాద్-వాడి పాసెంజర్	ఉ. 6.00	రా. 12.00

సికింద్రాబాద్ (బ్రాడ్ గేజ్)

2723/2724	సికింద్రాబాద్-న్యూఢిల్లీ ఆంధ్రప్రదేశ్ ఎక్స్‌ప్రెస్	ఉ. 6.35	సా. 4.50
7406/7405	సికింద్రాబాద్-తిరుపతి కృష్ణా ఎక్స్‌ప్రెస్	ఉ. 5.45	రా. 9.05
2120/2119	సికింద్రాబాద్-భగవతీపుర్ కోణార్క్ ఎక్స్‌ప్రెస్	మ. 12.40	మ. 3.10
7202/7201	సికింద్రాబాద్-గుంటూరు నాగార్జున ఎక్స్‌ప్రెస్	మ. 2.15	మ. 1.35
7054/7053	హైదరాబాద్-మద్రాస్ ఎక్స్‌ప్రెస్	మ. 3.45	ఉ. 6.40
2102/2101	సికింద్రాబాద్-బొంబాయి మినార్ ఎక్స్‌ప్రెస్	మ. 3.35	మ. 12.15
325/326	హైదరాబాద్-వరంగల్ ఫాస్ట్‌పాసెంజర్	సా. 6.00	ఉ. 9.05
3060/6059	హైదరాబాద్-మద్రాస్ చార్మినార్ ఎక్స్‌ప్రెస్	రా. 7.00	ఉ. 7.55
7008/7007	హైదరాబాద్-విశాఖపట్టణం గోదావరి ఎక్స్‌ప్రెస్	సా. 5.45	ఉ. 7.55
7048/7047	హైదరాబాద్-కాకినాడ కాకతీయ ఎక్స్‌ప్రెస్	రా. 7.30	ఉ. 7.20
7056/7055	హైదరాబాద్-నరసాపూర్ ఎక్స్‌ప్రెస్	రా. 9.50	ఉ. 5.25
347/348	సికింద్రాబాద్-పల్లి వైద్యనాథ్ పాసెంజర్	ఉ. 8.50	రా. 9.15
351/352	సికింద్రాబాద్-గుంటూరు పాస్ట్‌పాసెంజర్	ఉ. 8.30	సా. 6.45
33/7034	సికింద్రాబాద్-సిర్‌పూర్‌కాగజ్ నగర్ ఎక్స్‌ప్రెస్	సా. 4.30	ఉ. 11.05
5089/5090	హైదరాబాద్-గోరఖ్‌పూర్ వైపీల్లీ ఎక్స్‌ప్రెస్	ఉ. 8.10 (బుధ, ఆదివారాలు)	మ. 3.30 (మంగళ శుక్రవారాలు)
8046/8045	హైదరాబాద్-బోరా లష్కర్‌కోట్ ఎక్స్‌ప్రెస్	ఉ. 7.30	సా. 6.10
2732/2731	సికింద్రాబాద్-రాక్‌కోట పీల్లీ ఎక్స్‌ప్రెస్	మ. 2.20 (మంగళవారం)	ఉ. 11.10 (శుక్రవారం)
7030/7029	హైదరాబాద్-కాచిగుడా వైపీల్లీ ఎక్స్‌ప్రెస్	ఉ. 11.30 (సోమ, శుక్రవారాలు)	మ. 1.00 (బుధ, ఆదివారాలు)

సికింద్రాబాద్ (మీటర్ గేజ్)

7598/7597	సికింద్రాబాద్-తిరుపతి వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్	మ. 3.30	ఉ. 9.25
7552/7551	కాచిగూడ-మన్మాడ్ అజంతా ఎక్స్‌ప్రెస్	సా. 6.30	ఉ. 10.30
7569/7570	కాచిగూడ-జైపూర్ ఎక్స్‌ప్రెస్	రా. 9.25	ఉ. 6.30
7508/7507	సికింద్రాబాద్-కర్నూల్‌టౌన్ తుంగభద్ర ఎక్స్‌ప్రెస్	ఉ. 7.35	రా. 8.20
561/562	సికింద్రాబాద్-మన్మాడ్ పాసెంజర్	ఉ. 5.50	రా. 10.15
7505/7506	సికింద్రాబాద్-గుంతకల్ ఎక్స్‌ప్రెస్	రా. 8.05	ఉ. 6.05
573/574	సికింద్రాబాద్-నిజామాబాద్ పాసెంజర్	మ. 12.10	ఉ. 9.55
582/581	కాచిగూడా-లక్నీర్ ఫాస్ట్‌పాసెంజర్	సా. 4.35	మ. 1.15
563/564	కాచిగూడా-మన్మాడ్ ఫాస్ట్‌పాసెంజర్	రా. 10.55	ఉ. 4.00
8.30 మ. 12.40	సికింద్రాబాద్-పూర్ణా ఎక్స్‌ప్రెస్	ఉ. 9.10	సా. 5.25

కాచిగూడా (మీటర్ గేజ్)

సా. 6.30	సికింద్రాబాద్-తిరుపతి వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్	మ. 3.55	ఉ. 9.00
రా. 9.30	కాచిగూడా-మన్మాడ్ అజంతా ఎక్స్‌ప్రెస్	సా. 5.50	ఉ. 11.10
11.10	కాచిగూడా-జైపూర్ ఎక్స్‌ప్రెస్	రా. 8.45	ఉ. 7.10
ఉ. 6.30	సికింద్రాబాద్-కర్నూలుటౌన్ తుంగభద్ర ఎక్స్‌ప్రెస్	ఉ. 7.52	రా. 7.55
7506	సికింద్రాబాద్-గుంతకల్ ఎక్స్‌ప్రెస్	రా. 8.30	ఉ. 5.30
553/554	కాచిగూడా-ద్రోణాచలం పాసెంజర్	ఉ. 6.10	రా. 9.40
571/572	కాచిగూడా-ముంబాయి పాసెంజర్	ఉ. 9.25	సా. 5.30
555/556	కాచిగూడా-కర్నూలుటౌన్ పాసెంజర్	సా. 6.05	మ.12.40
582/581	కాచిగూడా-అజ్మీర్ ఫాస్ట్‌పాసెంజర్	మ. 3.50	మ. 2.00
563/564	కాచిగూడా-మన్మాడ్ ఫాస్ట్‌పాసెంజర్	రా. 10.15	ఉ. 4.40

ఎం.జి.ఆర్.వంటిపూజనీయుడుమనకేరి?

ఎం.పి. శ్రీ కావూరి ప్రశ్న!

గుంటూరు, నవంబరు 25:(నవవార్త): తమిళనాడులో ఎం.జి.ఆర్. వలె మన రాష్ట్రంలో ఎవరినీ పూజించబడే వ్యక్తి లేరు, రాజ్యసభ పార్లమెంటు సభ్యులు శ్రీ కావూరి సాంబశివరావు అన్నారు.

నత్తెనపల్లి మార్గంలోని పేరేచర్ల గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం జరిగిన శ్రీ ఎం.జి. ఆర్. విగ్రహావిష్కరణ సభలో శ్రీ కావూరి పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఆ గ్రామంలోని వందలాది మంది తమిళ కార్మికులు ఈ విగ్రహాన్ని స్థాపించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎం.ఎల్.ఎ. శ్రీ కన్నా లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు. ఐ.ఎన్.టి.యు.సి. సిటీ ప్రసిడెంట్ శ్రీ వీనుగుల సాంబశివరావు (రమణ) స్వాగతం పలికారు.

శ్రీ కావూరి ప్రసంగిస్తూ "శ్రీ ఎం.జి.ఆర్. అతికారం, డబ్బులేనం ఏనాడు దాసోహమని ఎన్నడుపోలేదన్నారు. తన ఆస్తిపాస్తులను, శక్తిని పేదలకు వినియోగించి వారు మనస్సుల్లో దేవునిగా పూజింపబడినాడని, అలాంటి వ్యక్తిగా శ్రీ ఎన్టీఆర్‌ను ఎలాంటి పోలిక లేదన్నారు. మన రాష్ట్రానికి ఎందరో ముఖ్యమంత్రులుగా చేశారని వారిలో శ్రీ టంగుటూరి లాంటి వారిని గుర్తుకు తెచ్చుకొంటే చూస్తే ఎస్టుండని, మరి వస్తుందన్నారు. సమర్థత, నిస్వార్థం గల వారినే ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకోవాలని అప్పుడే ఇతర నాయకులు సిగ్గుతో తలదించుకొంటారన్నారు. యువ శాసనసభ్యులు శ్రీ కన్నాలక్ష్మీనారాయణ పేదలకు అందించే సేవలో శ్రీ ఎం.జి.ఆర్. నందుకొనే స్థాయికి దేశం కోగలదన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

దాదాపు నేటి నాయకులందరూ తమ కుటుంబసభ్యులను, అన్నలను పెంచుకొనే తపనలో మన్నారన్నారు. ప్రజలచే ఎన్నుకొనబడిన వ్యక్తులందరూ నాయకులు కాలేరన్నారు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ శ్రీ ఎం.జి.ఆర్. పేదల కష్టానష్టాలు తెల్సుకొని వారితో మెలగని అందుకే శ్రీ ఎం.జి.ఆర్. ప్రభుత్వ పథకాలు అమలులో జాప్యం లేకుండా తక్షణ చర్యలు తీసుకొని లబ్దిదారులకు ఉపయోగపడిన అధికారులను ఎంపిక చేయటం జరిగిందని వచ్చే ఏడాది బంగారు పతకం బహూకరిస్తామన్నారు.

సెమినార్ శ్రీయుతులు ఆంధ్రా బ్యాంక్ రీజనల్ మేనేజర్ శ్రీ టి.వి. ఎస్. పారగోపాల్, ఎన్.టి.వి. యు.జె.ఎ. శ్రీ ఎ.ఆర్.కె. మూర్తి పాల్గొన్నారు.

చెరకుకు హెచ్చు ధరపై పరిశీలన

చేమూరు, నవంబరు 25: (నవవార్త) : లోటుపాట్లను సరిదిద్దుకోవానికి సమీపజన సభలు ఉపయోగపడతాయని, సహకార సంఘ కర్మాగారాలలో ఎక్కడో సిబ్బంది నిర్లక్ష్యంగా ఉండరని, కాని - మాటి పదవాలు కూడా అలాగే నడుస్తున్నాయని. ఎం.డి. లను సిన్సియంటే పదవులలో కామన్ కేడర్ నెలకట్టి పస్తారని, ఉన్నవారిలో నుంచి వ్యక్తులను నెలకట్టి చేసుకుంటుంటారని, మన రాష్ట్రంలో సహకార సంఘాలు మిగిలిన సంఘాలకన్నా లోస్థాయి (3వ తరగతి)లో ఉంటున్నాయని చెబూరాష్ట్రంలో సహకార సంఘాలు సక్రమమార్గంలో నడుస్తున్నాయని ఉప సభాపతి శ్రీ అలపాటి అన్నారు.

జంపనిలోని శ్రీ నన్నపనేని చక్కెర కర్మాగారంలో గురువారం ఏర్పాటు చేసిన మహిళా సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ (ఐ) నాయకులు, శాసన సభ్యులు, ఉప సభాపతి, శ్రీ అలపాటి ధర్మారావు ప్రసంగిస్తూ గత ప్రభుత్వ హయాంలో ఎలాంటి లోటుపాట్లు కర్మాగారంలో జరుగుతున్నా తమ బోటీదారు కూడా ఏదైనా విషయం వర్తించటానికి ఎలాంటి అవకాశాన్ని ఇచ్చేవారు కారని, చక్కెర కర్మాగారాల ద్వారా లభించే మొలాసిస్ ద్వారా, అనేక ఉపయోగాలు ఉన్నప్పటికీ ప్రభుత్వం అధిక లాభాలు పొందుతోందని, దాని ధర గతంలో రూ. 60లు కాగా, యిప్పుడు రు. 120లకు పెంచారని చెప్పారు.

రాబోవు సీజన్‌కుగాను రాష్ట్రంలో ప్రపంచ బ్యాంక్ సహకారంతో త్వరలో రోడ్లు, తదితర పనులు ప్రారంభించనున్నారని, కర్మాగారంవారు ముందుగానే తగిన విధంగా సౌకర్యాలు ఒనగూర్చుకోవాలని చెరకు ధర టన్ను ఒకటికి ధరను అఖిల భారత స్థాయిలో రూ. 230లుగా వుందని రాష్ట్ర ప్రభుత్వం దానిని పెంపుదలచేసే సంగతిని పరిశీలిస్తున్నదని అన్నారు. కర్మాగారంలో 7 లక్షల రూపాయిలకు పైబడి జరిగిన కొనుగోలుపై తనకు కూడా అనుమానం వుందని, ఆ విషయమై స్థానిక అధికారులకు పూర్తి వివరాలు తెలియని ముఖ్యంగా అధికారుల అలసత్వంవల్లనే సమస్యలు సంభవిస్తుంటాయని, రకరాలు రకం కర్మాగారంలో ఫీల్డ్‌మెన్ చేసే అన్యాయాలు, దుర్వినియోగం ఉన్నాయని, అంచాలు అధికంగా తీసుకుంటూ, రైతులకు పూర్తి నష్టాన్ని కల్గిస్తున్నారని వారిపై చర్య గైకొనాలని ఫీల్డ్‌మెన్ తీసుకునే వెయ్యి రూపాయల అంచనా వల్ల కర్మాగారానికి లక్ష రూపాయల దాకా నష్టం కల్గుతుందని ఆయన చెప్పారు.

ఎం.డి. శ్రీ ఎన్. రవీంద్రనాథ్‌రాయల్ మాట్లాడుతూ కర్మాగారం ద్వారా ఎలాంటి నష్టం రైతులకు సంభవించకుండునట్లుగా తన వంతు కృషి చేస్తానని చెప్పారు.

కర్మాగారపు ఇన్‌ఛార్జి చైర్మన్, జిల్లా కలెక్టర్ శ్రీ రతన్ ప్రకాష్‌వాత్సల్ సభకు అధ్యక్షత వహించి గత సీజన్‌కన్నా, రాబోవు సీజన్‌కు అధికంగా అనగా 1 లక్ష 60 వేలు టన్నుల పైబడి క్రషింగ్ ఆడించాలని లక్ష్యంగా వుందని, చెఱకు ధరను టన్నుకు ముందుగా రూ. 300లు చొప్పున చెల్లించి, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన తదుపరి మిగిలిన సొమ్మును అందిస్తామని చెప్పారు.

ఎకౌంట్స్ ఆఫీసర్ ముందుగా సభలో కర్మాగారపు ఆదాయ, వ్యయాలను చదవగానే కొందరు రైతులు ఆందోళనలు ప్రారంభించారు. ఆధాయాలలో బ్యాంకుల ద్వారా తీసుకున్న అప్పుల లావాదేవీలు, వ్యయాలలో లోటు అంచనాలలో అనేక లోపాలు ఉన్నాయని కొందరు రైతులు మహిజన సభలో ఆగ్రహాలు చెందారు.

మాజీ చైర్మన్ శ్రీ ముమ్మినేని వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ రైతులను కర్మాగారపు పనులపై పన్నిన వారికి తగిన సదుపాయాలు ఒనగూర్చుకుండా కేవలం సిబ్బందికి భవనాలు నిర్మించాలనటం సరికాదని అన్నారు. విద్యుత్ మోటార్ల కనెక్షన్‌లను వెంటనే ఇవ్వాలనీ, బ్యాంకుల ద్వారా అడిగినంత బంగారాలను ఇప్పించు, తక్కువగా చెరకు చేసే రైతులపై తగిన విధంగా డూన్లన్ తీసుకోవాలంటారా కాని, రికవరీ లోపంలో తప్పుడు తోవ పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోరా? అని ఆయన ప్రశ్నించారు.

ప్రముఖ న్యాయవాది, కాంగ్రెస్ (ఐ) నాయకులు శ్రీ మండలి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ 1988-89 సంవత్సరపు అంచనాల విషయంలో లోపాల గురించి, ఆడిట్, తదితర వివరాలు వివరించాలని కోరారు.

తుళ్ళూరు మండలం, మందడం గ్రామ రైతు శ్రీ అలూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ చెరకును పండించి, కర్మాగారానికి తోలే రైతుకు కర్మాగారంలో తయారయ్యే పంచదారను చూసే అదృష్టం లేదని, చిన్న రైతులకు ఎరువులు, పురుగు మందులు ముందుగా, తగిన ధరలకు అందించి, చివరికి అతనికి అందించే సొమ్ములో మినహాయించుకొంటూ సహకరించాలన్నారు.

మండల తెలుగు రైతు నాయకులు శ్రీ వెలగపూడి గోపాలరావు తన ప్రసంగంలో కర్మాగారపు సిబ్బంది ఎం.డి. తదితరులు చేస్తున్న అవినీతి, అక్రమాలు అధికంగా ఉన్నాయన్నారు.

కొల్లూరు మండల కాంగ్రెస్ (ఐ) పార్టీ అధ్యక్షులు శ్రీ నర్రా వరదారావు మాట్లాడుతూ బైలా నెంబరు - 13 ప్రకారం 25 వేలు మించి ఖర్చు పెడితే, టెండర్ పద్ధతిన కావాలన్నారు. కాని, అంతకు మించి, వర్క్స్‌షన్‌లు లేకుండా ఖర్చులు పెడుతున్నారు. దానిపై చర్య తీసుకోరా? అని ప్రశ్నించారు.

ఇలా అనేక మంది రైతులు, అనేక సమస్యలను సభ ముందుంచారు. సభకు వ్యవసాయ ఉప సంచాలకులు, చక్కెర సంచాలకులు సహకార అధికారులు, చీఫ్ ఇంజనీర్లు, చీఫ్ కెమిస్టు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, చీఫ్ ఎకౌంట్సు ఆఫీసర్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌లు, ఇరిగేషన్ డెవలప్‌మెంట్ అధ్యక్షులు, శ్రీ ఇ. సుబ్బారెడ్డి, కొల్లిపర మండలాధ్యక్షులు శ్రీ బసివిరెడ్డి, వేమూరు మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి శ్రీ కోగంటి రామకోటేశ్వరరావు, జంపని సర్పంచ్ శ్రీ షేక్ మహబూబ్ సుబాని మరియు కర్మాగార పరిధిలోని 9 మండలాలలోని చెరకు రైతులు చాలామంది పాల్గొన్నారు.

గుంటూరు గుడివాడ అనుకుంటే వచ్చింది!

గుంటూరు, నవంబరు 25 : ముఖ్యంగా రైలు బస్సు ప్రయాణాల్లో ఒక్కోసారి ఎంతటి నేర్పుగలవైనా కొన్ని ఇక్కట్లను గురవటం, వారే పొరబడటం జరుగుతుంటుంది.

ఈ నెల 22వ తేది గుంటూరు జిల్లా పర్యటనకై బి.జె.పి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ బండారు దత్తాత్రేయ అనారోగ్యంతో కూడా హైదరాబాద్ నుండి నర్సాపూర్ ఎక్స్‌ప్రెస్‌కి గుంటూరు బయలుదేరారు. గతంలో విజయవాడ మీదుగా వచ్చేటప్పుడు గుంటూరు వచ్చేవరికి తెల్లవారేది. అయితే నడికుడి మీదుగా వస్తుండటంతో తెల్లవారకముందే చేరుకుంటున్నది. నర్సాపూర్ నడికుడి మీదుగా వస్తుందన్న సంగతి తెలియక శ్రీ దత్తాత్రేయ విజయవాడలో నిద్రలేచాడు అనుకొని పోయిగా నిద్రపోయారట. అయితే ఆ రైలు గుంటూరులో ఆగి విజయవాడ చేరుకున్నది.

ఈ విషయం తెలియని శ్రీ దత్తాత్రేయ గుంటూరులో దిగటానికి సమాయత్తమవుతూ విజయవాడస్టేషన్‌లో దిగి దినపత్రికలు కొనుక్కొని తన భోగీలోకి వచ్చారు. తీరా ఆ రైలు గుడివాడలో ఆగినదని విషయం తెల్సుకొన్న శ్రీ దత్తాత్రేయ వెంటనే అక్కడ దిగి ఎట్టకేలకు ఉదయం 9 గంటలకు గుంటూరు చేరుకున్నట్లు కార్యకర్తలు తెల్పారు. ఈలోగా శ్రీ దత్తాత్రేయ కోసం కార్యకర్తలు ఎదురుతెన్నులు చూస్తూ నిల్చారు. శ్రీ దత్తాత్రేయ గుంటూరు వచ్చిన తర్వాత అనుత్రిలో చికిత్స చేయించుకున్నారు.

తక్కువ ఖర్చుతో ఎక్కువ ఉత్పత్తి: వైస్‌అడ్మిరల్ పిలుపు

విశాఖపట్నం, నవంబరు 25: : దేశం తీవ్రమైన వనరుల సంక్షోభాన్నెదుర్కొంటున్నదని, ఖర్చు పెట్టే ప్రతి రూపాయికి పూర్తి విలువ పొందేట్లు చూడాలని, ప్రధానంగా తక్కువ వ్యయంలో ఉత్పత్తి మెరుగుపర్చాలని ఇక్కడ తూర్పు నౌకాదళ కమాండింగ్ - ఇన్ చైఫ్ అడ్మిరల్ ఎల్. రామదాస్ అన్నారు.

శనివారం నాడిక్కడ నౌకాదళ డాక్‌యార్డ్ దినోత్సవాలను ఆయన ప్రారంభిస్తూ సముద్రంలో కార్యకలాపాలు సాగించే ప్రతి నౌక, ప్రతి జలాంతర్గామి సిద్ధంగా కక్షపడి పని చేయవలసి ఉన్నదన్నారు. గత కొద్ది సంవత్సరాలలో శ్రీలంకలో సైనిక కార్యకలాపాలు సాగించవలసి వచ్చినందున తమపై అదనపు భారం పడిందన్నారు. నేవాలంలో నైపుణ్యంగల నౌకల ఉత్పత్తి దిశగా డాక్‌యార్డ్ కృషి కొనసాగాలని ఆయన అన్నారు.

ఈ సందర్భంగా నౌకాదళ డాక్‌యార్డ్ అడ్మిరల్ సూపరింటెండెంట్ అయ్యర్ అడ్మిరల్ ఎం.డి. ఘోష్ మాట్లాడుతూ నౌకాదళం వారి విస్తృత శక్తిని ప్రదర్శించడానికి ఈ ఉత్సవాలు ఒక అవకాశం కల్పించాయన్నారు. ఇక్కడ డాక్‌యార్డ్ అప్రెంటీస్ స్కూలు ప్రతి ఏటా 100 మంది నిపుణులైన సాంకేతిక పనివారిని ఉత్పత్తి చేస్తున్నదన్నారు.

ఉపయోగంలేని దృశ్య,శ్రవణ విద్యావిధానం

ఆదోని, నవంబరు 25: ప్రభుత్వం విద్యార్థుల సౌకర్యార్థం దృశ్యశ్రవణ విద్యావిధానం ప్రవేశపెట్టినా ఆశించిన ఫలితాలు లభించక పథకం నిర్వహణలోపంగా తయారైంది. ఆదోని మండలంలో వివిధ ప్రాథమిక కువ్వగల్లు, చిన్నహరివాణం, బైచిగేరి, సాదాపురం, ఇస్వి, నెట్టేకల్లు, గ్రామాలకు ప్రాథమిక పాఠశాలలో టీవీ, విసిపిలు సప్లై చేయడం జరిగింది. కాని విద్యాబోధనకు తగిన కేసెట్లు సప్లై చేయనందున టి.వి.లు ఉపయోగం అంతంత మాత్రమే. వి.సి.పి.లు దుర్వినియోగం కాకుండుటకు అన్ని ఎం.డి.ఓ ఆఫీసులకు చేర్చడం జరిగింది. 1985లో విరుపాపురం, అలసందుగుత్తి, మదిరె, బసాపురం, హానవాళు, పెద్దతుంబళం, మాంత్రికి, పెసలబండ గ్రామాలలో డిష్ ఆంటెనాలతో టీ.వి.లు ఏర్పాటు చేయడం జరిగింది. వీటిని నిర్వహించడానికి ఒక టీచర్, మరొక వ్యక్తికి కలిపి రు.300 గ్రాంటు ఇవ్వడం జరుగుతుంది.

అయితే కేసెట్లు సప్లై చేయడం జరుగలేదు. ఏమి బోధించాలో తెలియకుండా ఉందని టీచర్ల బాధ. ఇందులో సుమారు 6 టి.వి.లు పనిచేయడంలేదు. పని చేయని టి.వి.లు ఎన్నాడు రిపేరీ అవుతాయో ఆ భగవంతునికే తెలియాలి. (కం)

ప్రతికుటుంబానికి సుస్థిరస్థానం!

గుంటూరు, నవంబరు 25: (నవవార్త): గ్రామాల్లోని బలహీన వర్గాల వారి ఆర్థిక ఉన్నతికోసం, వారికి ఎలుపథకాలు అమలు పరచి, అర్థికంగా, సామాజికంగా సమాజంలో ప్రతి ఒక్క కుటుంబానికి సుస్థిర స్థానాన్ని కల్పించాలన్నదే గ్రామీణాభివృద్ధి సంస్థ లక్ష్యమని కలెక్టర్ శ్రీ రతన్ ప్రకాష్ అన్నారు.

స్థానిక డి.ఆర్.డి.ఎ. హాలులో శుక్రవారం నాడు జరిగిన సెమినార్‌లను కలెక్టర్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా 89-90లో డి.ఆర్.డి.ఎ. ఎన్.సి. కార్పొరేషన్ వారి పథకాలు చేపట్టి అమలుపరచిన గుంటూరు ఎం.డి.ఓ. శ్రీ ఎ.ఎల్. నరసింహారావు, కొల్లూరు ఎం.డి.ఓ. శ్రీ జి. సూరయ్యచౌదరి, చిలకలూరిపేట ఎం.డి.ఓ. శ్రీ నరకోటి లకు కలెక్టర్ అవార్డులు అందచేశారు. అలాగే సహకరించిన బ్యాంక్ అధికారులు ఎస్.బి.ఐ. అచ్చంపేట మేనేజర్ శ్రీ బి. మహేంద్రనాథ్, యూనియన్ బ్యాంక్ ఇండియా నల్లపాడు మేనేజర్ శ్రీ పి. శ్రీనివాసరావు, ఆంధ్రా బ్యాంకు తుమ్మకోట మేనేజర్ శ్రీ ఎం. వెంకటరామిరెడ్డిలకు అవార్డులు ప్రశంసాపత్రాలు అందచేశారు.

ఈ సందర్భంగా జిల్లా లీడ్ బ్యాంక్, మేనేజర్ శ్రీ ఎ. షణ్ముకాచారి, దేనా బ్యాంక్ మేనేజర్ శ్రీ వి. విజయేంద్రలకు ఉత్తమ సేవలందించినందులకు గాను కలెక్టర్ అవార్డులు అందచేశారు.

ఎస్.సి. కార్పొరేషన్ జిల్లా అధికారి శ్రీ దేవర సుబ్బారావు ప్రసంగిస్తూ ఈ అవార్డుల బహూకరణలో పలు పథకాలు అమలు పరచి, అర్థికంగా, సామాజికంగా సమాజంలో ప్రతి ఒక్క కుటుంబానికి సుస్థిర స్థానాన్ని కల్పించాలన్నదే గ్రామీణాభివృద్ధి సంస్థ లక్ష్యమని కలెక్టర్ శ్రీ రతన్ ప్రకాష్ అన్నారు.

26న దళితవర్గాల సమితి సదస్సు

హైదరాబాద్, నవంబర్ 25: ఆంధ్రప్రదేశ్ డిప్రెస్డ్ క్లాస్ లీగ్ రాష్ట్ర సదస్సు 26న విజయవాడలో జరుపుటకు నిశ్చయించారు. ఈ సదస్సుకు రాష్ట్ర నాయకులు తె.పానుమంతరావు అధ్యక్షత వహిస్తారు. కేంద్ర, రాష్ట్ర, హరిజన, గిరిజన బలహీనవర్గాల నాయకులను ఆహ్వానించారు. సుమారు పదివేల మంది ప్రతినిధులు రాగలరు.

సమ్మె ఉధృతం

నిర్మల్, నవంబర్ 25:(నవవార్త) మంచిర్యాల్, ఆసిఫాబాద్ ఆర్.టి.సి డిపో కార్మికుల ఆందోళనకు మద్దతుగా నిర్మల్, ఆదిలాబాద్, కరీంనగర్, హుజూరాబాద్, గోదావరిఖని డిపోలకు చెందిన ఆర్.టి.సి కార్మికులు ఆందోళనలో పాల్గొనాలని సి.కా.స ఆర్గనైజింగ్ సెక్రటరీ రమాకాంత్, ఆర్.ఎన్.యు కార్యదర్శి మనోహర్‌లు ఒక సంయుక్త ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల కార్మికులు సంఘటితంగా పోరాడి సమ్మెను విజయవంతం చేయాలని వారు కోరారు. సమ్మెవిఫలం చేయడానికి కార్మికులుకాని, యాజమాన్యంకాని, పోలీసులుకాని ప్రయత్నిస్తే రాబోయే పరిణామాలకు పూర్తి బాధ్యత వహించాల్సివుంటుందని వారు హెచ్చరించారు.

దినఫలం

సోమవారం

26-11-1990

గంటల పంచాగము

శ్రీ ప్రమోద నామ సం. మార్గశిర మాసం, శు. అష్టమి : సోమవారం.

1990వ సంవత్సరము నవంబరు 26, సోమవారం, సోమ : శు. అష్టమి : ఉ. 6-48, శత : వ. 2-33, వర్జ్యం : రా. 8-55 మొదలు 10-31 వరకు.

1990వ సంవత్సరము నవంబరు 27, మంగళవారం, మంగళ : శు. నవమి : ఉ. 6-23, శు. దశమి : తె. 5-06, పూ.భాద్ర : వ. 2-27 వర్జ్యం: రా.11-41 మొదలు 1-13 వరకు.

మేషం : పత్రికారంగాన యిబ్బందులుంటే సులభంగా నివృత్తి కాగల అవకాశం. అంతో యింతో ఆదాయం, 'కోర్టు' వ్యవహారాలు సానుకూలం అగుటకు దినఫలం ఆస్కారం.

వృషభం : సభామర్యాద యున్నది. ఆదాయమున్నది. అనుకూలమిత్ర సందడయున్నది. పుస్తకవ్యాపార విక్రేతలకు అనుకూలం, ఆరోగ్యరీత్యా జాగరూకత అవసరం.

మిధునం : పదిమందిలో ప్రసిద్ధి, సభా మర్యాద వ్యాపారానుకూల్యత. విద్యా పేత్తల, ధనవంతుల సహాయమున్నది. ఇటీవలి యిబ్బందులు తొలుగుతాయి. ధనలోపం రాదు.

కర్కాటకం : రాజకీయంగా ప్రసిద్ధులవంన మేలు చేకూరగలదు. విలువగల వస్తువులు సేకరించి, వ్యాపారం సాగించనున్నారు కొందరు, లాభదాయకమే.

సింహం : ఆదాయలోపం లేదు. సరదావిదాలా అనుకూలం. రాజకీయంగా అనుకోలతలేదు. ఒకానొక వ్యవహారం, పంచాయతీ మార్గాన సానుకూలం కాగలదు.

కన్య : వ్యాపారలోపం లేదు. అంతో యింతో చేతికి అందటం గ్రహించదగిన అంశం. 'సిపి' రంగాన శ్రమించువారికి యింకా అనుకూల సమయం రాలేదు.

తుల : చలనచిత్ర రంగాన ప్రసిద్ధిగలవారికి చక్కని అవకాశాలు. 'నూరు దినాల పండుగలలో' కొందరు నిమగ్నులవుతారు. ధనలబ్ధి, కార్యసిద్ధి, ఆరోగ్య వృద్ధికి ఆకరమైన దినం.

వృశ్చికం : దినమంతా శ్రమకరమే, శనిబాధ తప్పదు, బహువిలువగల వస్తువులు సేకరించుకోగలరు, వ్యాపారం అభివృద్ధి నొంద ఆస్కారం, స్థితియందు పెంపు చేకూరుటకు కృషి చేయాలి.

ధనుస్సు : దినమంతా మేలే, యత్నకార్యసిద్ధి, ఆదాయవృద్ధి, శుభవమయం, కార్యానుకూలత గలదు. సభా మర్యాద యున్నది. మూతనమిత్ర సహకారమున్నది.

మకరం : శుభదాయక దినం అనరాదు, శని, రాహువులు మేలు చేయరు, పరులవలన యిబ్బందులు, ప్రయాణ యిబ్బందులు నలుగురలో ప్రసిద్ధికిలోటు, యిత్యాదులు.

కుంభం : విలువగల వస్తువులు సేకరించగలరు. వ్యాపారం బాగోటంగా సాగించుటకు అస్కారం గలదు. రాజకీయంగా యిబ్బందులు రావచ్చు. చుట్టు ప్రక్కల తగాదాలుంటాయి, జాగ్రత్త.

మీనం : ధనలోపం లేదు, వ్యాపార లోపంలేదు. అప్తమిత్ర సహాయమున్నది. శుభకార్యాలోచనలుంటాయి. విద్యారంగాన జాతకులకు అభివృద్ధియున్నది. అప్రయత్నంగా ధనవసతి ఏర్పడనున్నది. గ

పోలీసునిర్బంధం, గూండాలదాడులు విప్లవోద్యమాన్ని ఆపలేవు

--సిపిఐ(ఎం.ఎల్), ప్రజాపంథా

రామగుండం, నవంబరు 25: సి.పి.ఐ(ఎం.ఎల్) ప్రజాపంథా వర్గంలో పని చేస్తున్న శ్రీ సారంగపాణికి ఇతర ఏ సంఘాలతో సంబంధంలేదని అతను మంచి క్రమశిక్షణగల ప్రజాపంథా కార్యకర్త అని సి.పి.ఐ(ఎం.ఎల్) ప్రజాపంథా ప్రతినిధి శ్రీ క్రాంతికిరణ్ ఇక్కడ విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ మధ్య కాలంలో శ్రీ సారంగపాణి కార్యక్రమాలు ఈ ప్రాంతంలో లేకపోవడంతో పోలీసులు, ఇతర వర్గాల్లో కూడ అనేక అనుమానాలు వచ్చి, దానితో శ్రీ పాణికి జనరక్షణ సంస్థతో సంబంధాలున్నాయని అబద్ధపు ఆరోపణలు చేశారని, కాని శ్రీ సారంగపాణికి అలాంటి ఏ సంస్థతో సంబంధంలేదని ఆయన స్పష్టం చేశారు.

అతిపేద కుటుంబంలో జన్మించిన శ్రీ సారంగపాణి ప్రతిగుడెబువుకొరకు ఎస్టీపీసీతో కాంట్రాక్టు కార్మికుడిగా చేరి సి.పి.ఐ (ఎం.ఎల్) ఫణిభాక్రి వర్గంతో పరిచయం ఏర్పడి, బాధ్యతాయుతమైన కార్యకర్తగా ధైర్యసాహసాలతో పార్టీ కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ ఫణిభాక్రి వర్గం అతివాద, అరాచక రాజకీయాలతో స్థానిక నాయకుని నిర్మాణనాహిత్య కార్యక్రమాలతో విసిగి ఈ సంవత్సరం మే 20న ఆ వర్గానికి రాజీనామా చేసి ప్రజాపంథాలో చేరాడని, దాంతో ఇది సహించని ఫణిభాక్రి వర్గం శ్రీ సారంగపాణిపై భౌతికదాడులు చేయడానికి ప్రయత్నిస్తే విప్లవకారులమధ్య ఐక్యతను దృష్టియందుంచుకొని మిర్యాలగూడ నివారించడానికి శ్రీ పాణిని శాంతాభిలాషంగా చేసే ప్రాంతం పంపామని శ్రీ క్రాంతికిరణ్ పేర్కొన్నారు.

ఆగస్టు పదవతేదీన ఓదెల రైల్వే స్టేషన్‌లో శ్రీరంగపాణిని పంపడానికి ఎ.పి.పి.పి గూండాలు రివాల్వర్‌తో దాడి చేయగా కత్తిపోట్లతో తీవ్రగాయాలతో తృటిలో ప్రాణాలతో బయటపడిన శ్రీ రంగపాణి మరింత పట్టుదలతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడు. జూలై 5న రామగుండంకాలనీలో అక్టోబర్ 10న ఎఫ్.సి.ఐ సిటీలోను, నవంబర్ ఒకటిన ఖాజీపేటలో శ్రీ పాణి కొరకు పోలీసులు దాడి చేశారని, పోలీసు ఏజెంట్లు ఇచ్చిన తప్పుడు సమాచారంతో కార్యకర్తల ఇండ్లపై పోలీసుదాడులు పెరిగాయని తెలుపుతూ పోలీసులు అక్రమదాడులను, అరెస్టులను ఆపాలని హెచ్చరిస్తూ పోలీసు నిర్బంధం, గూండాదాడులు విప్లవోద్యమాన్ని ఆపలేవని, విప్లవకారులను తమ మహోన్నత లక్ష్యంనుండి ఎంతమాత్రం ప్రక్కదారులు పట్టించలేవని శ్రీ క్రాంతి కుమార్ వివరించారు.

గూండాలకు చరిత్రలో పట్టినగతే నేటి ఎబివిపి గూండాలకు పడుతుందని ఆయన హెచ్చరించారు.

"కుంటిమద్ది"లో తిరిగివిధ్వంసకాండ

ధర్మవరం, నవంబరు 25: (నవవార్త) "భారత్‌బంద్" రోజున అనంత జిల్లా ధర్మవరం డివిజన్ రామగిరి మండల పరిధిలోని కుంటిమద్ది గ్రామంలో రగిలిన కక్షలు యింకా ఆరనేలేదు.

ఇటీవల తిరిగి గ్రామంలో విధ్వంసకాండ చెలరేగింది. పోలీసుల కథనం మేరకు కుంటిమద్దిలో ఆదిశేషయ్య (కాంగ్రెస్) వర్గానికి, సంజీవరాయుడు (తెలుగుదేశం) వర్గానికి గత కొన్నేళ్లుగా స్పర్థలున్నాయి. వారికందిన ఫిర్యాదు ప్రకారం సంజీవరాయుడు వర్గీయులు కె.ఓబులేసు, వన్నూరప్ప, ఆదినారాయణ, వారాధి, సంజీవరాయుడులతో బాటు మరో 36 మంది శనివారం తెల్లవారుఝామున వేటకొడవళ్లు, ఈటెలు, పెట్రోలు టిన్నులతో ప్రత్యర్థి వర్గంపై దాడి చేశారని పోలీసులు తెలిపారు.

సూర్యనారాయణ యింటిపై వారు దాడి జరిపి, గడ్డివామును, బైరుబండిని కాల్చివేశారని, ఇంటి తలుపులు పగులగొట్టి మోటారును సైతం కాల్చివేశారని పోలీసులు తెలిపారు.

తదనంతరం సుబ్బారెడ్డి యింటిపై దాడి జరిపి గుడిసెను, గడ్డివామును కాల్చివేశారని, కె.శ్రీరాములు అతని ముగ్గురు సోదరులకు చెందిన గుడిసెలను సైతం దగ్ధం చేసినట్లు పోలీసులు తెల్పారు. ఇందులో శ్రీరాములుకు చెందిన రేషం కూడా పరకుకారు ప్రీతి అయింది. సూర్యనారాయణరెడ్డికి, సుబ్బారెడ్డికి ఈ దాడిలో స్వల్పగాయాలయ్యాయని వారు తెల్పారు.

ఈ నెల 17న జరిగిన దాడి వార్త తెల్సిన వెంటనే ధర్మవరం డి.ఎస్.పి. శ్రీ హిమవంతరెడ్డి ఆధ్వర్యంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వెంకోలు హుటాహుటిన కుంటిమద్దికి వెళ్లి, పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. నిందితులు పరారీలో వున్నారని, వారి కోసం గాలిస్తున్నట్లు సి.ఐ. శ్రీ వెంకోలు తెల్పారు.

డి.ఎస్.పి. శ్రీ హిమవంతరెడ్డి పర్యవేక్షణలో సి.ఐ. శ్రీ వెంకోలు మరియు రామగిరి ఎస్. ఐ. శ్రీ గోపాలు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బాలికలపాఠశాలను నిర్మించాలి

ఆల్వాల్, నవంబరు 25: సికింద్రాబాద్ కంటోన్‌మెంట్ పరిధిలోని బొల్లారం డౌన్‌బజార్‌లో నున్న ప్రభుత్వ బాలికలపాఠశాల శిథిలావస్థలో వున్నదని దానిని వెంటనే పునర్నిర్మాణం చేయాలని, లేనిచో విద్యార్థుల ప్రాణాలకు అపాయం పొంచివున్నదని ఆల్వాల్ పట్టణ తె.దే పార్టీ కన్వీనర్ శ్రీ సి.బి. అశోక్‌కుమార్ సంబంధిత అధికారులను కోరారు.

సంవత్సరాల తరబడి ఈ పాఠశాల, రిపేరుకు నోచుకోని దయనీయమైన స్థితిలో ఉందన్నారు. గాలివానల్లో తడిసి ఉన్నత పాఠశాల ఏనిముషంలో ఏమవుతుందోనని, బాలికల తల్లిదండ్రులు తీవ్రమైన ఆందోళన చెందుతున్నట్లుగా ఆయన చెప్పారు.

దుర్భర శిథిలావస్థలో 5 గదులున్న ఈ పాఠశాలలో ఉపాధ్యాయులు, పిల్లలు, వర్షాకాలంలో నీటిలోనే కూర్చొనవలసిన దుస్థితి కలుగుతున్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

పిల్లలకు కనీసం త్రాగేనీటి సౌకర్యం లేక వీధులవెంట బోరింగ్‌ల దగ్గరకు వెళుతున్నారని తెలిపారు. పాఠశాలకు ఒక పని మనిషి లేకపోవటంతో శుభ్రపరిచేవాడుడు లేక, దుమ్ము, ధూళి, బూజులతో పాఠశాల రికార్డులు పాడైపోతున్నాయని ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారని ఆయన అన్నారు. రాత్రివేళల్లో, త్రాగుబోతులు, వ్యభిచారులు యదేచ్ఛగా ఈ పాఠశాలను నేరశాలగా వాడుకుంటున్నారని అన్నారు.

ప్రజాపనులశాఖవారు సంవత్సరంక్రితం పాఠశాల నిర్మాణం చేయటానికి కంకర, ఇసుక, ఇనుము చేర్చి ఉంచారని, అవి అక్కడేపడి చిందరవందరవుతున్నా, మళ్ళీ వాటిని పట్టించుకున్నవాడుడే లేడని ఆయన అన్నారు.

వారికంటే ఏమాత్రం తీసిపోనన్న విధంగా కనీసం కంటోన్‌మెంట్ అధికారులైనా ఈ పాఠశాల పరిస్థితిని పట్టించుకోవటంలేదని, నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

పాఠశాల భవనం కూలి, బాలికల ప్రాణాలను పరించకముందే కంటోన్‌మెంట్ అధికారులు, పి.డబ్ల్యు.డి అధికారులు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. (కం)

పట్టురైతులకు మినీక్రెడిట్ క్యాంపులు

ధర్మవరం, నవంబరు 25: (నవవార్త) ధర్మవరం డివిజన్‌లోని ధర్మవరం, చెన్నేకొత్తపల్లి, తాడిమర్రి, బుక్కపట్నం మండలాల పరిధిలో గుటేచల పట్టురైతులకు మినీ క్రెడిట్ క్యాంపులు నిర్వహించి, 83 మంది అర్హదారులను ఎంపిక చేసినట్లు ధర్మవరం పట్టుపరిశ్రమాభివృద్ధి అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ సి.మనోహర్‌రెడ్డి తెల్పారు.

"మృత్యువునుకోరే చట్టానికిహర్షం"

మారుతున్న కాలానికి అనుగుణంగా పరిస్థితులకు అనుగుణంగా చట్టాలు, పాలకులూ మారక తప్పటంలేదు. అమెరికాలో ఈ మధ్య ఓ కొత్త చట్టం చేయబడింది. అది చనిపోయే హక్కు కల్పించే చట్టం. అంటే అందరికీ కాదు. ఇక జీవితంమీద [illegible] లేని రోగు[illegible] వైద్యం చేయించుకోలేని, జీవితం[illegible] కడం ఇష్టంలేని రోగులకు తప్పనిసరి తిరస్కరించే చట్టపరమైన హక్కు. ఈ చట్టం కల్పిస్తున్న ఈ చట్టాన్ని అమెరికాలోని ఆసుపత్రులు, నర్సింగ్‌హోంలు స్వాగతించాయి. దీనివల్ల, నక్షత్రపరిస్థితి ఎదురైనవ్యక్తి పని తేలికవుతుందని అమెరికా ఆరోగ్యరక్షణ సంస్థ ప్రతినిధి ఒకరు చెప్పారు. ఈసంస్థ 10 వేల నర్సింగ్ హోంలకు ప్రాతినిధ్యం వహిస్తున్నది.

ఈ నేలరంధంలో అమెరికా అధ్యక్షుడు జార్జిబుష్ ఆ చట్టాన్ని ఆమోదిస్తూ సంతకాలు చేశారు. ఇంతకుముందు ఇలాంటి చనిపోయే హక్కు కల్పించవలసిందిగా, తన కుమార్తెకు ఆపరేషన్ ఇచ్చే గొట్టాన్ని తొలగించాలని కోరుతూ తల్లిదండ్రులు కోర్టులు చేసిన ఒక కేసులో ఆ దేశ సుప్రీం కోర్టు చనిపోయే హక్కును తిరస్కరించింది కూడా. దీర్ఘకాలం చికిత్స పొందుతూ బ్రతకాలని లేని కుటుంబాల వారికి ఆ చట్టం దోహదపడుతుందని అమెరికా న్యాయవాదులు ఆశాభావం వ్యక్తం చేశారు కూడా. 1991 నవంబరు నుంచి అమలులోకి రానున్న ఈ చట్టం ఆసుపత్రులు, నర్సింగ్ హోంలు, ఆరోగ్య పరిరక్షక సంస్థలు, ఇతర ఆరోగ్య రక్షణ సౌకర్యాలకు ఈ చట్టం వర్తిస్తుంది.

దండనకూ లొంగని....

పుట్టినప్పటినుంచి పలు దశల్లో, పలు రూపాల్లో వస్తూన్న వ్యభిచార ఆచారాన్ని అరికట్టడం ఎవరితరం? ఇరాన్ ఇస్లాం మత ప్రభుత్వం వెండితెరమీద 'ముద్దు'ల్ని అరికట్టగల్గింది కానీ వ్యభిచారం ఇరాక్‌ను వ్యభిచారరహిత దేశంగా చేయటం, అరికట్టడం సాధ్యం కాలేదట మరి! మత్తుమందులు సేవించటం, వ్యభిచారం, ముప్పైత్తుకొట్టడం మా సమాజంలో పెద్ద సమస్యలుగా ఉన్నాయని ఇరాక్ సంక్షేమ సంస్థ అధిపతి డాక్టర్ ముహ్మద్ యరిగార్ రవేష్ చాటోయారు. సాయుధాన దండోపాయాలేవీ ఈ వ్యభిచారం అరికట్టడంలో విజయం సాధించలేకపోయాయట. ప్రస్తుతం వ్యభిచారులను ప్రత్యేక పునరావాస కేంద్రానికి పంపుతున్నారు. తీవ్ర జాతావరణ పరిస్థితులున్న ఇరాక్‌లో అభివృద్ధి చెందని, మారుమూల ప్రాంతాల్లో పని చేయడానికి వారిని పంపించవున్నారు. పథకం మంచిదే కానీ ఆ మారుమూల ప్రాంతాలు కాస్తా వేశ్యాపాటికలుగా మారే ప్రమాదముందేమో మాదాల మరి!

ఖిల్లా ఘణపురం పోలీస్‌కాల్పుల్లో మృతి చెందిన మల్లేష్ సంతాపసభలో ప్రసంగిస్తున్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి శ్రీ చిత్తరంజన్‌దాస్, ఎంఎల్యేలు శ్రీ డి. కిరణ్‌కుమార్, మోహన్‌గౌడు, జి. చిన్నారెడ్డి, కలెక్టర్ శ్రీ సుబ్రమణ్యం. తదితరుల చిత్రం.

పోలీసుకాల్పుల్లో మృతి చెందిన మల్లేష్ కుటుంబానికి 50వేలు

వనపర్తి, నవంబరు 25: (నవవార్త) మహబూబ్‌నగర్ జిల్లా ఖిలా ఘణపురం మండల కేంద్రంలో ఈ నెల 8,9 తారీఖులలో జరిగిన పోలీసు కాల్పుల్లో మృతి చెందిన మల్లేష్ సంతాప సభలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఎక్స్‌గ్రేషియో 10,000 రూపాయల చెక్కును మృతుడి తండ్రికి రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చిత్తరంజన్‌దాస్ అందజేశారు.

ఈ సందర్భంగా గ్రామప్రజలు ఎలాంటి ఉద్రిక్తతలకు లోనుకావద్దని మతసామరస్యం కాపాడుతూ గ్రామాల్లో శాంతి నెలకొనేందుకు ప్రజలు కృషి చేయాలని మంత్రి శ్రీ చిత్తరంజన్‌దాస్ అన్నారు.

కాల్పులకు దారితీసిన సంఘటనపై మేజిస్ట్రేరియల్ విచారణ కొనసాగుతుందని ఆయన చెప్పారు. దోషులు ఎవరైనా కఠిన చర్యలు తీసుకోవడం తప్పదని ఆయన అన్నారు.

మృతుడి భార్యకు అంగన్‌వాడీలో ఉద్యోగం వచ్చేలా కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. కాల్పుల్లో గాయపడిన వారికి వెయ్యి రూపాయల చొప్పున అందజేశారు. సభకు కలెక్టర్ శ్రీ ఎ.వి. సుబ్రమణ్యం హాజరయ్యారు.

ఈ సందర్భంగా పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకుడు పుల్లయ్య మృతుడి కుటుంబానికి వనపర్తి కాంగ్రెస్ తరపున 50 వేల రూపాయలు ఇస్తామని వాగ్దానం చేశారు. ఈ మేరకు తాను వెయ్యి నూట వడహారు రూపాయలు ఇస్తానని సభాధ్యక్షుడు శ్రీ పుల్లయ్య వెల్లడించారు.

గ్రామాల్లో తిరుగుతూ ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు యువకులు, సాయకులు కృషి చేయాలని స్థానిక ఎం.ఎల్.ఎ. డాక్టర్ చిన్నారెడ్డి కోరారు.

దేశాభివృద్ధికి ప్రజలందరు కృషి చేయాలని మతవిద్వేషాలు రెచ్చగొట్టే ఏ శక్తులను క్షమించరాదని మహబూబ్‌నగర్ ఎం.ఎల్.ఎ. శ్రీ పులివీరన్న అన్నారు.

దేశంలో మతోన్మాదం పెచ్చరిపోతున్నదని ఇది విచారించదగ్గ విషయమని శ్రీ వాగర్‌కర్నూల్ ఎం.ఎల్.ఎ. శ్రీ మోహన్‌గౌడు అన్నారు.

రామమందిరం- బాబ్రీ మసీదు సమస్యను తీసుకొని రాజకీయులబ్ధి పొందటానికి కొందరు ప్రయత్నం చేస్తున్నారని అచ్చంపేట ఎం.ఎల్.ఎ. శ్రీ డి.కిరణ్ కుమార్ అన్నారు.

ధర్మవరంమున్సిపాలిటీకి 1.15 లక్షల కరవు నిధులు

అనంతపురంజిల్లాను ప్రభుత్వం కరువు జిల్లాగా గుర్తించి జిల్లాలోని 7 మున్సిపాలిటీలకు 10 లక్షలను కరవునులకు మంజూరు చేసిందని మున్సిపల్ చైర్మన్ శ్రీ గడ్డం పార్థసారథి తెలిపారు. ఇందులో 1.15 లక్షలు తమ మున్సిపాలిటీకి వచ్చాయనీ, వీటితో పైపులైన్ లేవి ప్రాంతాలలో పైపులైన్ వేయాలన్న ఉద్దేశ్యంతో, 4 ప్రాంతాలలో పైపులైన్ల ఏర్పాటుకై 1.28 లక్షలకు ప్రతిపాదనలు జిల్లా కలెక్టరుకు పంపినట్లు చెప్పారు.

సహచరులవిడుదలకే కిడ్నాప్‌లు, హత్యలు

మెదక్, నవంబరు 25: (నవవార్త) బస్వీపురం, లింగాగౌడ్, ఆకారము స్వామిగౌడ్, దుంపలపల్లి ప్రభుత్వాలపై ఉన్న అక్రమకేసులను ఎత్తివేయాలని లేదా ప్రజా ప్రతినిధులను, అధికారులను కిడ్నాప్ చేసి ఇతం చేస్తామని, రామాయంపేట ఏరియా పీడబ్ల్యుడి నాయకుడు రామన్న హెచ్చరించారు. వీటి అన్నింటికి ప్రభుత్వానిదే బాధ్యత అని రామన్న దళం పేర్కొంది. నక్సల్స్ అణిచివేతకు రమ్యా వ్యూహరచన చేసి రంగం సిద్ధం చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది. మెదక్ జిల్లాలో నక్సల్స్ ఏరివేతకు 1200 మంది సి.ఆర్.పి. దళాలు రంగంలో దింపినట్లు తెలిసింది. ప్రభుత్వ మొండివైఖరికి నక్సల్స్ ప్రాబల్యం ఉన్న గ్రామాలలో రామన్న కొద్దిరోజులలో యుద్ధవాతావరణం నెలకొనే సూచనలు కన్పిస్తున్నాయి. ప్రభుత్వం ఒకవైపు మరొక వైపు నక్సల్స్ వేధింపులకు చాలామంది గ్రామీణులు సురక్షిత ప్రాంతాలకుతరలి వెళ్తున్నారు. గ్రామాలలో వీరి పరిస్థితి ముందునుయ్యి వెనుకగొయ్యిలా వుంది. నక్సల్స్ ఏరివేత చర్యలో భాగంగా వారి ప్రాబల్యం ఉన్న గ్రామాలలోని సాంఘిక పరిస్థితులను, గ్రామాలలో యువకులను నెలల తరబడి పోలీస్‌స్టేషన్లలో ఇంటరాగేట్ పేరుతో హింసించడం వల్ల గ్రామాలలో జీవు శబ్దం వినగానే యువకులు పారిపోవటం కొన్ని గ్రామాలలో కన్పిస్తున్నవని. గ్రామాలలోని యువకులు నక్సల్స్ కార్యకలాపాలలో పాల్గొంటున్నారని పోలీసులు వారిని టాడా చట్టం

నక్సల్స్

క్రింద కేసు నమోదుచేసుకొని వారిని ఒప్పించే ప్రయత్నాలు చేస్తున్నారని తెలుస్తుంది. పోలీసులు చెప్పినది వినకపోతే చీతకబాదుతారని గ్రామీణులు చెప్పారు. అన్నలు చెప్పినది వినకపోతే చంపేస్తారన్న భయం గ్రామీణులలో నాటుకుపోయింది. కొద్ది రోజులుగా మరుగున పడిన నక్సల్స్ కార్యక్రమాలు మెదక్ డివిజన్లలో ప్రారంభమయ్యేసరికి ప్రజాప్రతినిధులు, అధికారులు భయాందోళనలతో వున్నారు. ఏ క్షణాన ఏమి జరుగుతుందోనని గ్రామీణ ప్రాంతాలలో పనిచేసే అధికారులు భయపడుతుండటం వల్ల ప్రభుత్వపనులలో జాప్యం ఏర్పడి అభివృద్ధి కుంటుపడుతున్నది. పోలీసులకు నక్సల్స్ సమస్య శాంతిభద్రతల సమస్యగా పరిణమించి ఉధృతచర్యలకు సమస్య ఆదేశాలు జారీచేసినట్లు తెలుస్తుంది. నవంబర్ 15న మండల్ నిషేధకకు మద్దతుగా, రామజన్మభూమి వివాదంకు వ్యతిరేకంగా హైదరాబాద్‌లో నిర్వహించిన ర్యాలీకి ఎఱువంటి పోలీకల్లకూడదనే దాదాపు 1½ మందిని కిడ్నాప్ చేసి వారి సభను జయప్రదం చేసుకోవడం వల్ల ప్రభుత్వానికి సమస్యగా తయారైంది. జిల్లాలో రెండు వర్గాలమధ్య జరిగిన అక్రమ్ పీత దాడులవల్ల దాదాపు 50 మంది హత్య చేసి వుండవచ్చని భావిస్తున్నారు. మెదక్ జిల్లాను మొదటి షెల్టర్‌గా వాడుకున్న వార్ కార్యకర్తలు పేరు అన్ని గ్రామాలలో రైతుకూలి సంఘాలు ఏర్పాటు చేసి వారి ఉనికిని నిలబెట్టుకున్నారు. ప్రభుత్వ కార్యకలాపాలవల్ల వారి ఉనికికి అడ్డురాకుండా కిడ్నాప్‌లు చేసి వారి సహచరులను విడుదలకై కేసులు ఎత్తివేతకు డిమాండ్ చేయడం పరిపాటిఅయింది.

గుండెజబ్బుతో బాధపడుచున్న

పద్మలత

ఆర్థికసహాయం అందించి, కుమార్తెను కాపాడండి

కదిరి, నవంబరు 25: కదిరి నివాసి శ్రీ ఓబులేసు కుమార్తె ఇంటర్‌మీడియట్ చదువుతున్న కుమారి పద్మలత (19) గత నాలుగు సంవత్సరాలుగా గుండెజబ్బుతో బాధపడుచున్నట్లు డాక్టర్లు ఆపరేషన్ చేయాలని తెలిపారని ఆమె తండ్రి తెలిపారు. తాను పేదవాణ్ణి అని తన కుటుంబభారులకే ఇబ్బందిగా ఉన్నదని ప్రభుత్వం ఆర్థికసహాయం చేయాలని దాతలు ముందుకు వచ్చి తమ కుమార్తె గుండెజబ్బుకు తగిన ఆర్థికసహాయం కలుగచేయాలని ఆయన కోరారు. ఓబులేసు ఇంటి నెంబరు 1-68-8 /-2విజయాబాకీను ప్రక్కన, కదిరి 515591 అనంతపురంజిల్లా పైఅడ్రసుకు దాతలు తమ విరాళాలు పంపవచ్చని ఆయన అభ్యర్థించాడు.

ధర్మవరండివిజన్‌లో 167మంది గ్రామపరిపాలనాధికారులు

ధర్మవరం, నవంబరు 25: (నవవార్త) ధర్మవరం డివిజన్‌లోని 17 మండలాల్లోని 219 రెవిన్యూ గ్రామాలను 167 గ్రూపులుగా విభజించి, 167 మంది గ్రామ పరిపాలనాధికారులను నియమించనున్నట్లు రెవిన్యూ అధికారులు చెప్పారు.

ఇందులో ధర్మవరం మండలాన్ని 12 గ్రూపులుగా విభజించి 12 మంది గ్రామ పరిపాలనాధికారులను, బత్తలపల్లి మండలంలో 11 రెవిన్యూ గ్రామాలకు 9 మందిని, చెన్నే కొత్తపల్లిలో 11 రెవిన్యూ గ్రామాలకు 10 మందిని, తాడిమర్రిని 12గా విభజించి 10 మంది గ్రామపరిపాలనాధికారులను నియమిస్తారు.

రామగిరి మండలాన్ని 10 రెవిన్యూ గ్రామాలుగా విభజించి 8 మందిని, కళ్యాణదుర్గంలో 15 రెవిన్యూ గ్రామాలకు 10 మందిని, కనగానిపల్లి మండలంలో 10 రెవిన్యూ గ్రామాలకు పది మందిని, బెళుగుప్ప మండలంలోని 14 గ్రామాలకు 9 మందిని, కంబదూరులో 12 గ్రామాలకు 10 మందిని నియమిస్తారు.

కుందుర్పి మండలంలోని 10 గ్రామాలకు 8 మందిని, బ్రహ్మసముద్రంలో 13 గ్రామాలకు 10 మందిని, శెట్టూరులో 10 రెవిన్యూ గ్రామాలకు 8 మందిని, రాయదుర్గం మండలంలో 15 గ్రామాలకు 9 మందిని , డి.హీరేహాల్‌లో 18 గ్రామాలకు 8 మందిని, గుమ్మఘట్టలో 11 రెవిన్యూ గ్రామాలకు 8 మందిని, కణేకల్ మండలంలో 17 రెవిన్యూ గ్రామాలకు 15 మందిని, బొమ్మనహాల్‌లో 16 రెవిన్యూ గ్రామాలకు 13 మందిని, గ్రామపరిపాలనాధికారులుగా నియమిస్తారు.

రు.33కోట్లతో మున్సిపల్ రోడ్లఅభివృద్ధి

తిరుపతి, నవంబరు 25: పురపాలక సంఘాల అధీనంలోగల రోడ్లను మెరుగుపరచే నిమిత్తం రోడ్లు భవనాల శాఖ తాత్కాలికంగా స్వీకరించేందుకు వీలుకల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఒక ఆర్డినెన్స్‌ను జారీచేసినట్లు పురపాలక శాఖ మంత్రి శ్రీ ఎమ్. నరసింహారెడ్డి శుక్రవారం ఇక్కడ పేర్కొన్నారు. ఇందు నిమిత్తం ప్రభుత్వం 33 కోట్ల రూపాయలను కేటాయించినట్లు మంత్రి విలేకరులకు తెలిపారు. ఈ మొత్తంలో 11.5 కోట్ల రూపాయలను జంట నగరాలలో రోడ్ల మరమ్మత్తులకు వెచ్చిస్తారు. ఈ పథకంలో భాగంగా వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉండే రోడ్ల మరమ్మత్తులను చేపట్టి 1991 జూన్‌లోగా పూర్తి చేస్తారు. జిల్లా ప్రజా పరిషత్‌ల అధీనంలో వున్న రోడ్ల అభివృద్ధికి కూడా నిధులు పెంచగలమని మంత్రి సూచనప్రాయంగా తెలిపారు.

తమను రాష్ట్ర ప్రభుత్వోద్యోగులుగా గుర్తించాలని ఎంతో కాలంగా మున్సిపల్ ఉద్యోగులు కోరుతున్నారనీ, ఈ ప్రతిపాదన రాష్ట్ర ఆర్థికశాఖ అనుమతికోసం ఎదురుచూస్తున్నదని మంత్రి తెలిపారు. ఇందువల్ల రాష్ట్ర ప్రభుత్వంపై 65 కోట్ల రూపాయల మేరకు అదనపు భారం పడగలదన్నారు. మున్సిపాలిటీలు తమ ఆదాయంలో 75 శాతాన్ని సిబ్బంది జీతాలకే ఖర్చుచేస్తున్నాయని మంత్రి తెలిపారు.

తిరుపతిలో భూగర్భ డ్రైనేజి వ్యవస్థ ఏర్పాటుకు జరుగుతున్న జాప్యాన్ని గురించి ఆయన ప్రస్తావిస్తూ ఈ విషయమై దేవాదాయశాఖ మంత్రితోనూ, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ ప్రసాద్‌తోను చర్చించగలరున్నారు.

సిరిస్ కంపెనీ కాలుష్యాన్ని 'తరిమి'వేయండి

హైదరాబాద్, నవంబరు 25: ఎల్.బి. నగర్‌లోని సిరిస్ కంపెనీ విడుదల చేస్తున్న కాలుష్యాన్ని అరికట్టవలసినదిగా కోరుతూ కాలుష్యనివారణ సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న నిరాహారదీక్ష, ఆందోళనకు రాడికల్ యువజన సంఘం పూర్తి మద్దతు ఇస్తున్నామని రాడికల్ యువజన సంఘం జంటనగరాల శాఖ అధ్యక్షులు శ్రీ కె. బెంజ్‌మెన్ ఒక ప్రకటనలో తెలిపారు.

సిరిస్ కంపెనీ విడుదల చేస్తున్న కాలుష్యం వలన ఈ ప్రాంతాలలో నీరు త్రాగటానికి పనికిరాకుండా పోతోందని ఆయన ప్రకటనలో తెలిపారు. కంపెనీ నుంచి వస్తున్న మురుగునీటిని వదలటానికి పకడ్బందీగా పైపులైన్లు నిర్మించలేదని ఆయన విమర్శించారు.

ప్రజలు ఆందోళన చేపట్టినప్పుడు కంపెనీ యజమానులు ఆందోళనకు నాయకత్వం వహిస్తున్న వారికి లంచాలు ఇచ్చి లొంగతీసుకుంటూ ఉద్యమాన్ని నీరు గారుస్తున్నారని ఆయన విమర్శించారు. కాలుష్యబోర్డు అధికారులు ఈ సమస్యపై ఎలాంటి చర్యతీసుకోవడాన్ని ఆయన ఖండించారు.

నిరాహారదీక్ష ప్రారంభించి 60వ రోజులు గడుస్తున్నా బోర్డు శ్రద్ధ తీసుకోకపోవడాన్నిబట్టి, బోర్డు అధికారులను అనుమానించాల్సిందే అని ఆయన అన్నారు.

నాయకత్వం మోసంచేసినా, ప్రజలు సంఘటితంగా పోరాడి సమస్యను పరిష్కరించుకోవలసినదిగా ఆయన పిలుపు ఇచ్చారు.

హైదరాబాద్ జిల్లాలో 188 లఘుపరిశ్రమలుఏర్పాటు

అక్టోబరు ఆఖరుకు హైదరాబాదు జిల్లాలో 188 చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటయినట్లు జనరల్ మేనేజరు తెలిపారు. లక్ష్యం 26.2 కనుక 72 శాతం ప్రగతి సాధించినట్లు వివరించారు. జిల్లాలో అక్టోబరు ఆఖరుకు 13017 కుని శక్తి చికిత్సలు జరిగాయి.

లిడ్‌కాప్ ఎం.డి.ని. సస్పెండ్ చేయాలి

ఆంధ్రప్రదేశ్ చర్మకార సేవా సంఘం ముఖ్యమంత్రికి ఒక మహజరు సమర్పిస్తూ 'లిడ్‌కాప్' మేనేజింగు డైరెక్టరు శ్రీ ఆర్.పి. సమాల్‌పై వెక్కు అవినీతి ఆరోపణలు చేసింది. హైకోర్టు ఆదేశాలకు భినంగా వ్యవహరిస్తున్నారని తెలిపింది. తక్షణం ముఖ్యమంత్రి కల్పించుకొని శ్రీ సమాల్‌ను సస్పెండు చేసి విచారణ జరిపించాలని కోరింది.

ఆర్టీసి సిబ్బంది సహకార సంఘం ఎన్నికలు జరపాలి

రాష్ట్రప్రభుత్వం, సుప్రీంకోర్టులో జరుగుతోమీ మేరకు ఆర్.టి.సి. సిబ్బంది సహకార పరపతి సంఘానికి డిసెంబరు 30 లోగా ఎన్నికలు జరుపుతామని, దాయిదా పేయరాజన్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి శ్రీ బి. రాఘవావు కోరుతున్నారు.

యూనియన్ కేంద్ర ప్రతినిధి మండలి యూనెల 21న జరిగిన సమావేశంలో ఆ విధంగా ఒక తీర్మానం ఆమోదించిందని తెలిపారు. తీర్మానం ప్రతులను సహకార శాఖ మంత్రికి, సహకార సంఘాల రిజిస్ట్రారుకు, ఆర్టీసి మేనేజింగు డైరెక్టరుకు పంపామని వివరించారు.

లంకలో 75మంది ఊచకోత

కొలంబో, నవంబరు 25: శ్రీలంకలో గురువారం జరిగిన వేరు వేరు సంఘటనలలో 75 మంది తమిళ తిరుగుబాటుదారులు మరణించారని, 100 మంది గాయపడ్డారని, మిలిటరీ అధికారులు చెప్పారు.

గురువారంరాత్రి ఎల్.టి.టి.ఇ. పోరాటవాదులు సైనికశిబిరంపై దాడి జరిపారు. దాదాపు "రెండు వందల మంది మా పై దాడి చేశారు. మేము వారి దాడిని త్రిప్పికొట్టాం. ఈ సంఘటనలో చాలామంది పోరాటవాదులు మరణించారు" అని ఒక సైనికాధికారి తెలిపారు. ఈ సంఘటనలో శ్రీలంక సైనికదళానికి చెందిన నలుగురు మరణించగా 8 మంది గాయపడ్డారని అధికారులు తెలిపారు.

ఉత్తర శిలావాతురాలో మిలిటెంట్లు ఒక శరణార్థి శిబిరంపై దాడిచేసి ముస్లింలను చంపివేశారు.

రాంనగర్ మీదుగా బస్సులుమళ్లీనడపాలి

హైదరాబాద్, నవంబరు 25: రాంనగర్ వంతెనను పడగొట్టి కొత్తది కడుతున్న కారణంగా రాంనగర్ కమ్యూనిటీ హాలు మీదుగా వెళ్లే 86, 107ఎ బస్సులను రద్దు చేశారు. కొన్ని రోజులు ఈ బస్సులను కమ్యూనిటీహాళు నుండి విద్యానగర్ మసీదురోడ్డు మీదుగా మళ్లించి ఆ మార్గాన నడిపారు. కానీ ఆరోడ్డు బాగాలేదని రద్దుచేశారు. మున్సిపల్ కార్పొరేషన్‌వారు ఆరోడ్డును బాగుచేసి మూడువారాలు అయినను ఆర్టీసివారు ఈ రూటులో 86, 107ఎ బస్సులను పునరుద్ధరించలేదు. దీని వల్ల రాంనగర్ చౌరస్తా, కమ్యూనిటీహాల్ స్టాపులప్రాంతీప్ర

విశ్వదర్శనం

లంకకు చైనాఆయుధాలు!

శ్రీలంకలోని ఈశాన్య ప్రాంతంలో తమిళ గెరిల్లాలను అణచివేసేందుకు శ్రీలంక ప్రభుత్వం చైనా సహాయం తీసుకుంటోంది. ఈ సహాయం అత్యాధునిక మయిన సైనిక సాధన సంపత్తి రూపంలో వుంటుంది. వచ్చే ఏడాది ప్రథమార్థంలో చైనా శ్రీలంకకు శతఘ్ని నౌకలను సరఫరా చేస్తుందట! యిందుకోసం రెండునెలల క్రితమే రెండు దేశాల మధ్య ఒక ఒప్పందం కూడా జరిగిందట!

లంక ప్రధాని విజేతుంగే క్రిందటేడాది బీజింగ్‌ను సందర్శించారు. చైనా నుంచి మరిన్ని ఆయుధాలను సైనిక సాధన సంపత్తిని కొనుగోలు చేయదలిచామని ఆయన చైనీస్ నాయకులకు చెప్పారు. ఈ చర్చల ఫలితంగా శతఘ్ని నౌకలతోపాటు రెండు తేలిక రకం సైనిక నావలు కూడా చైనా నుంచి శ్రీలంకకు అందుతాయి. సైనికులు తీరంలో ఎక్కడయినా (ఓడరేవు వుండనవసరంలేదు) సైనికులు దిగడానికి అనువుగా ఈ నావలు వుంటాయి. అంటే సరాసరి యివి తీరానికే వెళ్లిపోతాయి.

ఇలాంటి నావలను శ్రీలంకలోనే నిర్మించి యిచ్చే ఆలోచన చైనాకు వుందట! శ్రీలంక నౌకాదళంలో ప్రస్తుతం చైనా, ఇజ్రేల్, దక్షిణ కొరియాలు సరఫరా చేసిన శతఘ్ని నౌకలు వున్నాయి. చైనాలో తయారయిన వై-12 సైనిక రవాణా విమానం కడచిన ఆదివారం నాడే కొలంబో వచ్చింది. దానితో శ్రీలంక వైమానిక దళంలో యిలాంటి రవాణా విమానాల సంఖ్య తొమ్మిదికి పెరిగింది. శ్రీలంక వచ్చే ఏడాది చైనా నుంచి ఎ-5 జెట్ విమానాలను కూడా దిగుమతి చేసుకుంటుందని అంటున్నారు. ఈ విమానాలను నడపడంలో శ్రీలంక వైమానికులు చైనాలో శిక్షణ పొందుతున్నారు. ఎ-5 జెట్ విమానాల వల్ల గెరిల్లాలను అణచడం మరింత తేలికవుతుందని శ్రీలంక సైనిక వర్గాలు అంటున్నాయి.

యింతే కాకుండా శ్రీలంక కొన్ని పాశ్చాత్య దేశాలనుంచి హెలికాప్టర్లను, బాంబర్ విమానాలను కూడా కొనుగోలు చేస్తోంది. చైనా నుంచి టి-85 యుద్ధ శకటాలను (టాంకులు వంటివి) సంపాదించడానికి శ్రీలంక ప్రయత్నిస్తోంది. చిన్న దేశమయిన శ్రీలంక యింత సైనిక సాధన సంపత్తిని ఏ విధంగా సమకూర్చుకోగలుగుతుంది? ఊహకు అందని ప్రశ్న!

ఇరాన్‌కు అణుయింధనం!

రసాయనక (అణ్వాస్త్రాలు) అయుధాల తయారీకి ఉపయోగించే రసాయనక పదార్థాలను దక్షిణ అధికారులు వశపరచుకున్నారు. ఈ సరుకు ఇరాన్‌కు పంపడానికి ఉద్దేశించ బడిందట! 63,250 మీటర్ల మైల్- ఎత్నోలామయిన్ వున్న 275 డ్రమ్‌లు బ్లిస్వెంగెన్ రేవు పట్టణంలోని ఒక గోడౌన్‌లో వుండగా అధికారులు కనిపెట్టి పట్టివేశారు. సంఘర్షణ ప్రాంతానికి "కీలకమయిన వస్తువులను ఎగుమతి చేయడాన్ని దక్షిణ ప్రభుత్వం నిషేధించింది. 1980లో ఇరాన్- ఇరాక్ యుద్ధం ప్రారంభమయి నప్పటినుంచీ గల్ఫ్ ప్రాంతాల్ని సంఘర్షణ ప్రాంతాల జాబితాలో చేర్చారు.

పెళ్ళికిముందే కాపురం!

ఒక అమ్మాయి, ఒక అబ్బాయి పెళ్ళికి ముందే కలిసి వుండాలా? పెళ్ళి అయిన తర్వాతనే కలిసి వుండాలా (అంటే కాపురం చేయడం!) మన దేశంలో అయితే రెండో అంశమే సరి అయినదని అంటారు. బ్రిటన్‌లో కూడా ఒకప్పుడు యిదే అభిప్రాయం వుండేది. యిప్పుడు ఆ భావం మారిపోయింది. పెళ్ళికిముందు యువతీ, యువకులు సంభోగం జరపరాదన్నవారే యిప్పుడు పెళ్ళికి ముందు యువజంటలు కలిసివుండి 'సంసారం' చేయాలని అంటున్నారు.

"బ్రిటన్‌లో సాంఘిక ధోరణులు" అనే అంశంపై జరిగిన సర్వేలో ఈ సంగతి వెల్లడయింది! దాదాపు 60 శాతం మంది అభిప్రాయం ప్రకారం పెళ్ళికిముందు అబ్బాయి, అమ్మాయి కలిసి కొంతకాలంపాటు కాపురం చేయడం మంచిదట! 37 శాతం మంది మాత్రం పెళ్ళయిన తర్వాతనే 'కాపురం' చేయాలంటున్నారు.

మూడింట రెండువంతుల మంది ప్రయోగాత్మక వివాహాలను వ్యతిరేకిస్తున్నారు.

అయితే ఎక్కువమంది చెబుతున్నదేమిటంటే- "పెళ్ళి అనేది ముఖ్యం" అని- పెళ్ళి లేకుండా సంసారం చేయాలని నాలుగు శాతంమంది మాత్రమే అంటున్నారు. పిల్లలు కావాలనుకునేవారు తప్పనిసరిగా వివాహం చేసుకోవాలని 70 శాతం మంది అభిప్రాయ పడుతున్నారు. అక్రమ సంబంధాలను 84 శాతంమంది వ్యతిరేకిస్తున్నారు. స్త్రీ వంటయింటి కుందేలు, పిల్లలకోడి అనే మాటను యిప్పుడు 69 శాతం మంది బ్రిటిష్ మహిళలు వ్యతిరేకిస్తున్నారు. అయితే పాఠశాలల వయస్సుకన్నా తక్కువ వయస్సు పిల్లల్ని కలిగిన తల్లి, ఆ పిల్లలు స్కూలుకు వెళ్ళే వయస్సుకు వచ్చేవరకు యింటిదగ్గరే పని, పాట చూసుకోవాలని ఎక్కువమంది భావిస్తున్నారు. సలింగ సంపర్కం తగనిపని అని మూడింట రెండువంతుల మంది అభిప్రాయపడుతున్నారు. ఏది ఏమయినా బ్రిటన్‌లో కూడా సనాతన భావాలు సడలిపోతున్నాయన్న సంగతిమాత్రం స్పష్టమవుతోంది!

అటవీశాఖాధికారిపై సర్పంచ్‌ల ధ్వజం

గిద్దలూరు, నవంబరు 24: (నవవార్త): రావర్ల మండలాధ్యక్షుడు శ్రీ పి. రాంగోపాలరెడ్డి అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో అటవీశాఖ అధికారిపై పలువురు సర్పంచ్‌లు ధ్వజమెత్తారు. నెమిలిగుంట్ల రంగస్వామి దేవాలయానికి వెళ్లేదారిలో యాత్రికుల సౌకర్యార్థం ప్రభుత్వం వేసిన మంచినీటి బోరును ఫారెస్టు అధికారి ఎస్.ఎం. సెల్వరాజ్ తన అనుమతిలేకుండా వేశారన్న కారణంగా పీకివేసారని, అలాగే గ్రామస్తులు నిర్మించిన పాకను కూడా పీకివేయించారని పలువురు సర్పంచ్‌లు ఆరోపించారు. ఈ విషయంపై ఎం.ఎల్.ఎ. శ్రీ యాల్టూరి వెంకటరెడ్డి మాట్లాడుతూ అటవీశాఖాధికారి ప్రవర్తన మత తత్వాలు రెచ్చగొట్టే విధంగా వున్నాయి. బోరు పీకివేసినందుకు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేసారని, తాను సర్ది చెప్పడంతో ప్రజలు శాంతించారని లేకపోతే డి.ఎఫ్.ఒ. కార్యాలయంపై దాడి చేయటానికి సంసిద్ధమైనారని ఆయన తెలిపారు.

కేవలం తన అనుమతి లేకుండా వేశారన్న కారణంగా డి.యఫ్.ఒ. బోరును పీకించటం విచారకరమని, వారు బోరు పీకించకుండా కనీసం ఈ విషయం గురించి జిల్లా కలెక్టరుతో సంప్రదించి ఉండాల్సిందని శ్రీ భూపాల్‌రెడ్డి అన్నారు. డి. ఎఫ్.ఒ. బోరును పీకించిన విషయంలో జిల్లా కలెక్టరు వెంటనే చర్య తీసుకోగలమని హామీ ఇచ్చి ఇంతవరకు దానిని గురించి పట్టించుకోకపోవటం విచారకరమని ఈ విషయంపై స్థానిక శాసనసభ్యులు, మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు తక్షణం చేసుకొని చర్యలు తీసుకొని షక్షంలో ప్రజలు తిరుగుబాటు చేయగలరన్న విషయాన్ని గుర్తించుకోవాలని మండల ప్రజాపరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ పులి వెంకటరత్నం, జె.పి. చెర్యు సర్పంచ్ శ్రీ గాలెయ్య, కాల్వపల్లె సర్పంచ్ శ్రీ యం. రంగస్వామి రెడ్డి, అనుములపల్లె సర్పంచ్ శ్రీ పి. సాయన్న హెచ్చరించారు.

రావర్ల మండలంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతున్నప్పటికి సంబంధిత సిబ్బంది పట్టించుకోవటం లేదని, పలువురు సర్పంచ్‌లు ఆరోపించారు. చినగానిపల్లె గ్రామంలో గత 20 రోజులుగా విద్యుత్ సరఫరాలేదని సర్పంచ్ శ్రీ ఎన్. చెన్నారెడ్డి తెలిపారు. రావర్ల మండలంలో విద్యుత్ సిబ్బంది హెడ్‌క్వార్టర్సులో ఉండటం లేదన్న విషయాన్ని ప్రజలు తన దృష్టికి తెచ్చారని షక్షమంగా విధులను నిర్వహించని సిబ్బందిని గ్రామస్థులు నిలదీయాలని శాసనసభ్యులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

గిద్దలూరు ప్రాంతంలో పట్టు పరిశ్రమపట్ల రైతులు ఆసక్తి చూపుతున్న దృష్ట్యా ఎక్కువయూనిట్లు మంజూరు చేయాలని మండలాధ్యక్షులు కోరారు. ఇటీవల కర్నాటకప్రాంతం నుంచి కొనుగోలు చేసిన పట్టుగుడ్లు నాసిరకం కావటంతో ఉత్పత్తి లోపించి దాదాపు రు. 70 లక్షలపైగా నష్టం వాటిల్లిందని ఆయన తెలిపారు.

సమావేశంలో నీటిపారుదల శాఖాధికారి, విద్యుత్ శాఖాధికారి, రెవిన్యూ అధికారి, పశుశాఖాధికారి, వ్యవసాయ శాఖాధికారి, వైద్య ఆరోగ్యశాఖాధికారి, సాంఘిక సంక్షేమాధికారి, మండల అభివృద్ధి అధికారి, శ్రీ వేణుగోపాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శిక్ష అనుభవిస్తున్న ముద్దాయిలకు విముక్తి

1985లో జరిగిన శాసన సభ ఎన్నికల సందర్భంగా నరవ గ్రామంలో ఇరువర్గాల మధ్య జరిగిన నాటు బాంబుల ఘర్షణకు సంబంధించిన కేసులో స్థానిక సబ్‌కోర్టు న్యాయమూర్తి ముద్దాయిలకు ఒక్కొక్కరికి రెండు సంవత్సరాల జైలు, రు. 1000 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. అయితే ముద్దాయిలు శ్రీ సూరా రంగారెడ్డి, శ్రీ ముడియం వెంకట క్రిష్ణారెడ్డి, శ్రీ ముడియం శ్రీనివాసులురెడ్డి, శ్రీ చేరెడ్డి రమణారెడ్డి, శ్రీ నెమిలిరెడ్డి, శ్రీ గొంటు రోశిరెడ్డి, శ్రీ పి. కృష్ణయ్యలు జిల్లా కోర్టులో పిటిషన్ దాఖలు చేసుకోగా జిల్లా అదనపు జడ్జి శ్రీ వెంకటేశ్వర రెడ్డి విచారించి మార్కాపురం సబ్‌కోర్టు న్యాయమూర్తి యిచ్చిన తీర్పును రద్దు చేస్తూ, ఈనెల 19వ తేదీన తీర్పు ఇచ్చినట్టు తెలిసింది.

త్రాగినమైకం తలకెక్కి భార్యచెవినే కొరికేసె

పాల్వంచ, నవంబర్ 24 (నవవార్త) : త్రాగిన మైకంలో తనను తానే మర్చిపోయి భార్య చెవినే కొరికిన ఘనుడి ఉదంతమిది.

పోలీసుల కథనం ప్రకారం పాల్వంచకు సమీపంలోని బిక్కుతండాకు చెందిన మూలోయబిచ్చు స్థానిక కె.టి.పి.యస్.లో కాంట్రాక్టర్ కార్మికునిగా పని చేస్తున్నాడు. అయితే బిచ్చు ఈ నెల 20వ తేదీన తన పని ముగించుకొని ఇంటికి పోతూ దారిలోనే తప్పతాగి పడిపోయాడు. ఆ విషయం తెలిసిన అతని భార్య తన పుట్టింటికి వెళ్లటానికి సిద్ధమై బయలు దేరబోతుండగా బిచ్చు ఆమె జుట్టుపట్టుకొని తీసుకొచ్చి చెవిని గట్టిగా కొరకటంతో ఆమెకు బలమైన గాయం ఏర్పడిందని, ఈ కేసును నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు పాల్వంచ ఎస్.ఐ. శ్రీ రాఘవరెడ్డి తెలిపారు.

వివాహిత ఆత్మహత్య

స్థానిక వైస్‌క్లబ్ సమీపంలో సత్యవతి (22) అను వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన ఉదంతం వెలుగులోకి వచ్చింది.

చిన్నపిల్లల తగాదా ఈ మృతికి కారణమని భావిస్తున్నారు. ఎంతో ఆప్యాయంగా మసలుకునే ఆ సంసారంలో ఇది చాలా దురదృష్టకర సంఘటనగా ఇక్కడివారు చెప్పుకుంటున్నారు.

శవ పరీక్ష జరిపిన డాక్టరు ఇది ఆత్మహత్యగా నిర్ధారించారు. కేసును సి.ఐ. శ్రీ నరసింహారావు పర్యవేక్షిస్తున్నారు. శవ పరీక్ష అనంతరం మృతురాలి దేహాన్ని ఆమె తల్లిదండ్రులకు అప్పగించినట్లు సి.ఐ. తెలిపారు.

బుణాల పంపిణీకి తిరిగి సర్వే

రాజమండ్రి, నవంబర్ 24 : బలహీనవర్గాలవారికి రోజ్‌గార్ నిధుల క్రింద 14 లక్షల 60 వేల రూపాయలు వచ్చిన నిధుల ద్వారా బుణ సహాయం అందించే కార్యక్రమం క్రింద లోగడ పట్టణంలో నిర్వహించిన సర్వేలో అనేక అవకతవకలు జరిగిన కారణంగా ఆ సర్వేను రద్దు చేసి కొత్త జాబితా తయారు చేయాలని శుక్రవారం ఇక్కడ జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం పేర్కొన్నది.

ఈసారి జరిగే సర్వేలో ఒక మున్సిపల్ ఉద్యోగితోపాటు ఆవార్డు కౌన్సిలర్ కూడా వుండాలని సమావేశం తీర్మానించింది.

లబ్ధిదారులలో 30 శాతం మహిళలు, 19 శాతం ఎస్.సి.లు, మిగిలినవి వెనుకబడిన వర్గాలవారికి, ఇతర కులాలవారికి ఇవ్వాలని, డిశంబరు 15వ తేదీలోగా ఈ కార్యక్రమం అమలు కావాలని చైర్మన్ శ్రీ చల్లా అప్పారావు ఆదేశించారు.

కౌన్సిల్ సమావేశం జరుగుతూ వుండగా 42వ వార్డు కౌన్సిలర్ కమీషనర్ డౌన్ డౌన్ అంటూ కేకలు వేశారు. (వి)

గుంటూరుఆటోనగర్ అభివృద్ధి చెందేనా?

దేశంలోనే అత్యంత ప్రాముఖ్యత సంతరించుకున్న గుంటూరు ఆటోనగర్ కొన్నేళ్లుగా ఎలాంటి అభివృద్ధికి నోచుకోక ఎక్కడవేసిన గొంగళి అక్కడే ఉన్నట్లయినది. జాతీయ రహదారి, రింగ్ రోడ్, రైల్వేగూడ్స్‌స్టేషన్‌ల కూడలిలో పట్టణానికి అతిసమీపంలో విశాల ప్రదేశంలోవున్న ఆటోనగర్ అధికారుల నిర్లక్ష్యానికి నలిగిపోతున్నది. కొద్ది రోజులుగా కురిసిన కొద్ది పాటివర్షానికే జలమయమై చిన్న బావానాలు కూడా లోనికి వెళ్లలేక జి.టి. రోడ్‌పైనే బారులుదీశాయి. ఈ లాంటి పరిస్థితులలో మెకానిక్‌లు వాహనం క్రిందకి వెళ్లి రిపేర్లు చేయాలంటే అసాధ్యమయి లోపలగానున్న షెడ్, షాపులు నిరాదరణకు గురవుతున్నాయి.

శ్రీ జన్నత్‌హుస్సేన్ కలెక్టర్‌గా వున్న సమయంలో అనేక విమర్శలు ఒత్తిడులను ఎదుర్కొని పట్టణంలో రోడ్లప్రక్కనవున్న షెడ్లను, షాపులను బలవంతంగా పోలీస్ ఫోర్స్‌తో ఆటోనగర్‌కి తరలించారు. అక్కడ కనీస వసతులు కల్పించటానికి నడుంకట్టిన స్థితిలోనే బదిలీ అయ్యారు. ఆనాటి నుండి ఏ ఒక్క అధికారి కూడా పట్టించుకున్న పాపాన పోలేదు. మంత్రి అయిన శ్రీ మహ్మద్ జానీ తన నియోజకవర్గంలోని ఈ ఆటోనగర్ అభివృద్ధికి అన్ని రకాల చర్యలు తీసుకొంటానని పలుమార్లు సందర్శించి హామీ ఇచ్చారు.

అటంకాలు

ఆటోనగర్‌లో పక్కారోడ్లు లేకపోవటం, త్రాగునీటి సరఫరా లేకపోవటం, వీధి దీపాలు లేకపోవటం, సిటీబస్సు ఆర్.టి.సి. బస్టాండ్ వద్దగల సిటీబస్టాండ్‌ను ఎత్తివేసి ఆటోనగర్‌కు మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. మురుగు నీటిపారుదల, పారిశుద్ధ్యం అధ్వాన్నంగా యున్నది.

రాత్రిళ్లు పనిచేసే కార్మికులు తేళ్లు, పాములు మొదలగు విషజీవుల బారిన పడకుండా ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని సంచరిస్తున్నారు. ఇక్కడ పనిచేసే వారి ఆరోగ్యపరిస్థితి ఆందోళనకరంగానే యుంటున్నది. ఆటోనగర్ అధికారుల యొక్క అత్యాశ, బంధుప్రీతి ఆశ్రితపక్షపాతం ఇతర రాజకీయ కారణాలవలన ఆటోనగర్ పరిస్థితి మిక్కిలి దారుణంగా వున్నదని కార్మికులు చెబుతున్నారు.

నాల్గవ దశలో మెకానిక్‌లకు ప్లాట్లు మంజూరు చేస్తామన్నారు కాని అతిగతీలేదు. గతంలో ప్లాట్లు కొన్నవారికి కూడా వడ్డీలు అసలుకన్నా పెరిగపోయాయి. ఆటోనగర్‌లోని అన్ని లకు రక్షణ లేకుండాపోయింది. పోలీసుల గస్తీ అవసరం. ఒక పోలీస్ స్టేషన్ ఏర్పాటు అత్యవసరం. పట్టణంలోని షెడ్లులన్నింటిని తరలించి, ఆటోనగర్‌ను అభివృద్ధి చేసినప్పుడే అందరికీ న్యాయం జరుగుతుంది.

-నిమ్మరాజు చలపతిరావు, గుంటూరు.



విషజీవుల సంచారానికి మంచిచోటు.



చిక్కుపడిపోయిన లారి.

నీటితో నిండిన గోతులు.

సినిమా

డిశెంబర్‌లో "టైగర్ గంగు"

శ్రీ నాగరత్నమ్మ ఫిలింస్ అందిస్తున్న విశిష్ట చిత్రం "టైగర్ గంగు". కర్నాటక రాష్ట్రంలో సంచలనం సృష్టించిన చిత్రం ఇది. టైగర్ గంగుగా కన్నడ ప్రభాకర్ నటించారు. ఈ చిత్రంలో ఉన్న మూడు పాటలు బెంగుళూరు, ఊటీ ప్రాంతాల్లో రసరమ్యంగా చిత్రీకరించారు. వాటితోపాటు కన్నడ ప్రభాకర్ ఫైట్స్ ఈ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణ. చిత్ర నిర్మాణ కార్యక్రమాలు ఇప్పటికే పూర్తి అయ్యాయి.

ఏవిత్ర, డిస్కోశాంతి, జైజగదీష్, సంగీత, సుదర్శన్, వజ్రముని, లీలావతి, ఈ చిత్ర ఇతర తారాగణం.

భరత్‌కుమార్, రాజశ్రీ, శంకర్ గణేష్, జి. భాస్కర్, రాధాకృష్ణ ఈ చిత్ర సాంకేతిక వర్గం.

కూర్పు, నిర్వహణ: చంద్రశేఖర రెడ్డి, నిర్మాత: బి. కృష్ణ, కెమెరా, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: సుందర్‌నాథ్, సమర్పణ, సమర్పణ: పట్నాలి సన్యాసి రావు.

బి.ఎ. రాజు

విశాల భారతం

క్షీణిస్తున్న విషవాయువు బాధితుల ఆరోగ్యస్థితి

భోపాల్ విషవాయువు బాధితుల ఆరోగ్యస్థితి రోజు రోజుకు క్షీణిస్తోందని భోపాల్ గ్యాస్ దుర్ఘటన పరిశోధనా కేంద్రం (బి.జి.డి.ఆర్.సి.) అధ్యయనంలో తేలింది. బాధితులకు ఇదివరకు లేని వ్యాధులు బైటపడుతున్నాయని, గతంలో విషవాయువు ప్రభావం కనిపించని వ్యక్తుల్లో కూడా ఇప్పుడు కొన్ని వ్యాధులు కనిపిస్తున్నాయని, ఇందువల్ల బాధితులసంఖ్య పెరిగిందని పరిశోధన కేంద్రం తెలిపింది.

1984 లో విషవాయువు ప్రభావిత ప్రాంతంలో *5,21,262* మంది వున్నారని అంచనా వేయగా, ఆ సంఖ్య ఇప్పుడు *7,72,423* కి పెరిగింది. ఈ బాధితులు రకరకాల వ్యాధులకు గురయ్యారు. వారిలో *2,35,743* మంది తీవ్రమైన అనారోగ్యానికి గురయ్యారు. యూనియన్ కార్బైడ్, భారత ప్రభుత్వం కోర్టు వెలుపల కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం కార్బైడ్ చెల్లించే *470* మిలియన్ డాలర్ల పరిహారం ఈ బాధితులకు ఏమాత్రం సరిపోదనే విషయం వారి సంఖ్యే తెలుపుతోంది. బాధితుల సంఖ్య దృష్ట్యా ప్రభుత్వం ఈ ఒప్పందం గురించి ఇప్పటికైనా పునరాలోచించాలి.

విషవాయువు బాధితులు ప్రధానంగా ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడుతున్నారు. మొదటి మూడు సంవత్సరాల్లో ఊపిరితిత్తుల వ్యాధులు పెరుగుదల రేటు *6.5* శాతం కాగా అది ఇప్పుడు *16.1* శాతానికి పెరిగింది.

బాధితులకు *35* నుంచి *40* వయస్సులోనే శుక్లాలు వస్తున్నాయి. ఇదేకాక వారు అనేక రకాల కంటి వ్యాధులతో బాధపడుతున్నారు. ఎమ్.ఐ.సి. విషవాయువు వ్యాపించినప్పుడు దాని ప్రభావం పడిన స్త్రీలకు గర్భస్రావాల సంఖ్య *7.5* శాతానికి పెరిగింది. ఇంతేకాకుండా బాధితుల క్రోమోజోమ్ వ్యవస్థలో అనేక మార్పులు వచ్చాయని, జన్యువరమైన మార్పులు వచ్చాయని బి.జి.డి.ఆర్.సి. తెలిపింది. బాధితుల వ్యాధి నిరోధక వ్యవస్థ దెబ్బతిన్నదని వారు తెలిపారు.

గ్యాస్ బాధితులు అనేక మానసిక వ్యాధులకు కూడా గురవుతున్నారు.

ప్రధాని మురకతో బేరసారాలకు దిగిన 'కరుణ'

తమిళనాడులో శాంతి భద్రతల పరిస్థితి మెరుగుపరచేందుకు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి తగిన చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దుచేయగలమని ప్రధాని శ్రీ చంద్రశేఖర్ ప్రకటించటం ఆ ప్రభుత్వానికి పనుకు పుట్టించింది.

లోక్‌సభ సభ్యుల సంఖ్యలో 1/10 వ వంతు సభ్యులు కల్గిన పాలక పక్షం ప్రజల మద్దతుతో ఎన్నికైన, పూర్తి మెజారిటీ కల్గిన రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దు పరచాలని ప్రయత్నించటం పాలనాధికారం రాజ్యాంగ సూత్రాలకు ఏ విధంగా విఘాతం కల్గిస్తుందో విశదీకరిస్తోంది.

శ్రీ కరుణానిధి రాష్ట్ర గవర్నర్ శ్రీ బర్నాలతో సమావేశం జరపడం, మాజీ అన్నాడి.ఎమ్.కె. సభ్యుడు, ప్రస్తుత రెవిన్యూ మంత్రి శ్రీ నంజిల్ మనోహర్‌ను ప్రధానితో చర్చలు జరిపేందుకు ఢిల్లీ పంపటం లోక్‌సభలో శ్రీ చంద్రశేఖర్ ప్రసంగానికి తమిళ ప్రభుత్వం ఏ మేరకు కంపించిందో విశదీకరిస్తాయి.

శ్రీ చంద్రశేఖర్ ఈ ప్రకటన చేయటం వెనుక ముఖ్యమంత్రి పదవిని అలంకరించటమే జీవితధ్యేయంగా గల అఖిలభారత అన్నా డి.ఎమ్.కె. వర్గం నాయకురాలు కుమారి జయలలిత ప్రోద్బలం కలదని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. జయలలితకు శ్రీ రాజీవ్ మద్దతు కూడా వుంది. ఒకవేళ లోక్‌సభకు మధ్యంతర ఎన్నికలు సంభవిస్తే శ్రీ కరుణానిధికి కష్టకాలం ఎదురుకావచ్చు. గతంలో తమిళ శాసనసభకు ఎన్నికలు జరిగినప్పుడు అన్నా డి.ఎమ్.కె. కాంగ్రెస్ (ఐ) పార్టీలు వేర్వేరుగా పోటీ చేయటంతో శ్రీ కరుణానిధి అవలీలగా ముఖ్యమంత్రి కాగలిగారు. అయితే ఈ పర్యాయం ఆ రెండు పార్టీలు కలసికట్టుగా రంగంలోకి దిగుతాయని స్పష్టం కావటంతో శ్రీ కరుణానిధికి గడ్డుపరిస్థితి ఎదురుకావచ్చు. అదీగాక శ్రీ కరుణానిధి అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించినప్పటికీ లోక్‌సభ ఎన్నికల్లో కనీసం ఒక్కసీటు కూడా గెల్చుకోలేకపోయారు. జయలలిత, రాష్ట్ర కాంగ్రెస్ (ఐ)లు ఇది నెపంగా తీసుకొని శ్రీ కరుణానిధి రాజీనామా చేయాలని గతంలోనే కోరాయి. ప్రస్తుతం కేంద్రంలో కాంగ్రెస్ (ఐ) మద్దతుతో జనతాదళ్ (ఎస్) ప్రభుత్వం ఏర్పడటంతో ఈ డిమాండ్‌కు మరింత బలం చేకూరింది.

కాంగ్రెస్ (ఐ) పాలనలో వున్న ఆంధ్రప్రదేశ్, కర్నాటకల కంటే తమిళనాడులోనే శాంతిభద్రతల పరిస్థితి మెరుగుగా వున్నదని పలువురు భావిస్తున్నారు.

సినీనటుడు కమల్‌హాసన్, పత్రికా రంగానికి చెందిన శ్రీ ఎన్. రామ్, అర్కాట్ మాజీ నవాబు తదితరులు సోమవారం తమిళనాడులో శాంతిభద్రతల పరిస్థితి ఇతర రాష్ట్రాల కంటే మెరుగుగానే వున్నదని పేర్కొనటం విశేషం.

కవిటి ప్రాంతానికివర్షం చేసినకీడు!

టెక్కలి, నవంబరు 24: (నవవార్త): ఈ నెల 3, 4, 5 తేదీలలో వర్షాలకు కవిటి మండల ప్రజాపరిషత్ పరిధిలో చిన్న నీటి వనరులు, రోడ్లు, పాఠశాలలు, ప్రభుత్వ భవనములకు సంబంధించి సుమారు 10 లక్షల రూపాయల మేరకు నష్టం జరిగిందని మండల అభివృద్ధి అధికారి శ్రీ పి. రామమూర్తి ఇటీవల చెప్పారు. రాజపురం, బైటిపురం, విద్యగిరి, కమలాయి పుట్టుగ, నెలవంక, బొరివంక, మాణిక్యపురం, కుసుంపురం, వరక, చిల్లిపుట్టుగ, బెలగాం, బెజ్జిపుట్టుగ, శిలగాం, కొజ్జీరియా గ్రామాలలో 30 చిన్న నీటి వనరులకు లక్ష 87 వేల అంచనా విలువగల నష్టం జరిగిందని ఆయన అన్నారు.

రాజపురం నుండి దండిపుట్టుగ, కవిటి నుండి కర్రివానిపాలేం, కె.ఆర్.కె. రోడ్డు నుండి డి.గొణపపుట్టుగ, ఎస్.జె. రోడ్డు నుండి నవసానపుటుగ, ఎస్. హెచ్. 5 నుండి కొజ్జీరియా రోడ్డుకు, బెలగాం నుండి బి. గొనపపుట్టుగ, తుంగనాపుట్టుగ, బోరివంక నుండి బొగిడియా పుట్టుగ, కవిటి ఈదుపురం రోడ్డు నుండి ముత్యాలపేట, సన్యాసిపుట్టుగ, కవిటి నెలవంక రోడ్డు నుండి మద్ది పుట్టుగ, పడ్డిపుట్టుగ, కొమ్ముపుట్టుగ, చిన్న మెలియాపుట్టుగ రోడ్డు నుండి పెద్దమెళియా పుట్టుగ, బి. గొనపపుట్టుగ రోడ్డునుండి లోల్లపుట్టుగకు రోడ్డుకు సుమారు 3 లక్షల 47 వేల అంచనా విలువగల నష్టం జరిగిందని శ్రీ రామమూర్తి చెప్పారు.

బొరివంక, బొగిడియా పుట్టుగ, బార్లపుట్టుగ, చిన్నమెలియా పుట్టుగ, పెద్దమెలియా పుట్టుగ, కొత్తపుట్టుగ, కవిటి, ఇప్పివానిపాలేం, జగతి పాఠశాల భవనాలకు 2 లక్షల 50 వేల రూపాయలు అంచనా విలువగల నష్టం జరిగిందని ఆయన చెప్పారు. కాకుండా ప్రభుత్వ భవనాలకు 2 లక్షల రూపాయలు నష్టం వాటిల్లిందని ఆయన చెప్పారు.

మాణిక్యపురంలో 150, చిల్లిపుట్టుగ 50, కుసుంపురం 75, వరక 50, బొరివంక 50, మొత్తం 375 ఎకరాల లోతట్టు భూములలో వరిపంట నీటి ముంపుకు గురి అయిందని కూడా ఆయన చెప్పారు.

వరిపంటకు అపారనష్టం

ఇటీవల నందిగాం మండలంలో దోమపోటు తదితర వ్యాధులు సోకి వరిపంటకు తీవ్రమైన నష్టం కలిగిందని రైతులకు చాలా ఇబ్బంది. కరమైన పరిస్థితులు ఏర్పడినాయని ఇందుకు సంబంధించి సభ్యులు వారి అభిప్రాయాలను తెలియపరిస్తే తదుపరి చర్య నిమిత్తం ప్రభుత్వ సహాయం కొరకు నివేదిక పంపించడం జరుగుతుందని మండల ప్రజాపరిషత్ సర్వసభ్య అత్యవసర సమావేశమునకు అధ్యక్షత వహించిన శ్రీ కె. బాలకృష్ణారావు అన్నారు.

ప్రభుత్వం సరఫరా చేసిన కేళీ విత్తనాలవలన, చీడపీడలను తట్టుకొనే శక్తిగల విత్తనాలు లేకపోవడం వలన మండలంలో రైతులకు కనీ వినీ ఎరుగని నష్టం వాటిల్లిందని మండల ప్రజాపరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ కృష్ణస్వామి అన్నారు. మారుమూల మండలాలలో కూడా ప్రభుత్వం అధికారులు పర్యటించి నష్టాన్ని అంచనా వేయాలని, గత సంవత్సరము అనుభవాన్ని తీసుకొని రాబోవు కాలంలో మంచి రకాలైన విత్తనాలను సరఫరా చేసి రైతులను ఆదుకోవలసిందిగా ఆయన కోరారు. చీడపీడలను తట్టుకోగల "సనర" "హీర" లాంటి రకాలను ఈ ప్రాంతంలో ప్రవేశపెడితే బాగుంటుందని సూచించారు. చీడపీడల గురించి రైతులకు సకాలంలో తెలియపర్చి వాటి మీద నివారణకు తగు సూచనలు ఇవ్వాలని కూడా వ్యవసాయ అధికారులను కోరారు.

వ్యవసాయ సహాయ సంచాలకులు మాట్లాడుతూ రబీ కాలానికి సనర, మినప విత్తనాలు సబ్సిడీపై పంపిణీ చేస్తామని చెప్పారు. అయితే పేరుకనగ విత్తనాలు ఎవరికి వారే ప్రయత్నం చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రస్తుత వరిపంట నష్టానికి వాతావరణ పరిస్థితులు కొంతవరకు కారణమని కూడా ఆయన అన్నారు.

ఈ సందర్భంగా సభ్యులు శ్రీ అప్పలస్వామి, ధర్మారావు, తదితరులు తమ అభిప్రాయాలను తెలిపారు. సమావేశానికి మండల అభివృద్ధి అధికారి సంబంధిత ఇతర అధికారులు హాజరైనారు.

గ్రంథాలయసప్తాహం!

(గ్రంథాలయాభివృద్ధి కమిటీ కార్యదర్శి)

అధ్యక్షతన గ్రంథాలయ వారోత్సవం ముగింపు సమావేశం ఈనెల 20న జరిగినది.

జెడ్. పి. పి. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. సోమేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గురజాడ పౌండేషన్ అధ్యక్షులు కర్రి వెంకటరావు, ఎస్. రాయవరం ఎం. పి. పి. ప్రాథమికోన్నత పాఠశాల ప్రధ

ముగ్గురు మరాఠీలు

(శేష)

ఆరె మరాఠీల అసలు కథ

...లో 'సోమోజి, ఫిరోజి, సుబందిరావు' అన ముగ్గురు అన్నదమ్ములుండడంవల్ల దీనికి 'ముగ్గురు మరాఠీల కథ' అనే పేరు జానపదులలో వ్యాప్తికి వచ్చింది. వీళ్ళు 'ఆరె' కులానికి చెందిన వాళ్లు. 'ఆరెర్' అనేది మహారాష్ట్రులలో ఒక తెగ. ఈ 'ఆరె' శబ్దమే జానపద నిరుక్తి (Forketymology)గా భ్రష్టమై 'అరు'గా మారింది. అందు చేత దీనిని "అరు మరాఠీల కథ" అనడం కూడా ఉంది. కాని దీనికి 'అరుగురు మరాఠీల కథ' అనే అర్థం చెప్పుకోకూడదు. 'ఆరె జాతికి చెందిన మరాఠీల కథ' అని దీని అర్థం. ఈ కథలో రెండు తరాల ప్రసక్తి ఉంది. మొదటి తరంలో ముగ్గురన్నదమ్ములు, రెండవ తరంలో ముగ్గురన్నదమ్ములు ఉంటారు. అయినా దీనిని 'అరుగురు మరాఠీల కథ' అనే అర్థంలో ప్రయోగించకూడదు. ఆరె జాతికి చెందిన ముగ్గురు మరాఠీల కథ అనే దీని అర్థం.

కర్నూలుజిల్లా (?) పత్తికొండ తాలుకా (?) కరిణెకల్లులో ఏన్నెండు కోటలు కట్టుకొని ఆరె వాళ్ళు పాలిస్తున్నారు. వాళ్ళ రాజు పేరు భజేరావు. ఈ భజేరావుకు ముగ్గురు కొడుకులు.. నారాయణరావు, సిద్దోజీరావు, ఖండేరావు. అంతఃకలహాలవల్ల ఈ ముగ్గురన్నదమ్ములూ విడిపోయారు. సిద్దోజీరావు, ఖండేరావులు 'బడేగావు'ను పాలిస్తున్నారు. నారాయణరావుకి సంతానం కలిగింది, సోమోజీరావు, చెవ్వు లపోరు ఫిరోజీ, చేతుల కడియాల సుబందిరావు- అనే ముగ్గురు కొడుకులు పుట్టారు. సిద్దోజీరావు, ఖండేరావులకు సంతానం లేదు.

పడమటిదేశపు ఒంగి సింగిరావు కూతురు అంతుబాయితో సోమోజీరావుకి పెండ్లి అయింది. ఈ దంపతులకు తులేరావు అనే కొడుకు పుట్టాడు. ఇతడు పుట్టిన ఆరునెలలకే పెద్దకరువు వచ్చింది. భజేరావు, నారాయణరావులు చనిపోయారు. సోమోజీరావు తమ్ముళ్లతో ఆలోచించాడు. కరువులో తమ్ము ఆదుకోవలసిందిగా పినతండ్రులైన సిద్దోజీరావుకీ, ఖండేరావుకీ కబురు పంపాడు. వార్తాహరుడు మోదుగాండ్లకనుమ, కండెరాయుడు కొండ, ఉప్పునీరు వాగులు దాటి బడేగావ్ చేరుకొని, సిద్దోజీరావుకి విషయం చెప్పాడు. పాతపగలు తీర్చుకుందుకు ఇదే మంచి సమయమని సిద్దోజీరావు ఆరువేల సైన్యంతో కరిణెకల్లుమీదికి దండెత్తి వచ్చాడు. కాటకంతో బాధపడుతున్నవారిని కొల్లగొట్టాడు. మూడు బండ్ల బరువుకు సరిపడా ముంగరలు ముక్కుపోగులు దోచుకొని బడేగావ్ తిరిగి వెళ్లిపోయాడు.

సోమోజీరావు, ఫిరోజీ, సుబందిరావులు దిక్కులేని వాళ్లయిపోయారు. 'కరిణెకల్లు' వదలి 'గిల్లపల్లె' తోవపట్టారు, అక్కడి గొల్లవారు వారిని కొంతకాలం పోషించారు. ఫిరోజీరావు ఒకనాడు తన ఐదుకుక్కలతో వేటకు వెళ్లాడు. 'కలబాయి' అనే ఒకపాడు బావి దగ్గర ఒక కుందేలు ఆ కుక్కల్ని ఎదిరించింది. ఆ కుక్కలు సామాన్యమైనవి కావు. 'పగవాడి గాలిమల్లితే, వడవేసి గొంతులు కొరికే' కుక్కలు. అటువంటి ఐదు కుక్కల్ని ఒక్క కుందేలు ఎదిరించి పోట్లాడింది.

"అయిదు కుక్కలు వక తట్టురా-సై
అప్పుడు కుందేలూక తట్టురా-సై
విడబడి యుద్ధము చేసెనూ-సై
కలబడి కార్యంబు చేసెనూ-సై"

విజయం కుందేలుకు లభించింది. ఇది స్థల మహాత్మ్యమని ముగ్గురు అన్నదమ్ములు నిశ్చయించారు. అక్కడ తమ కొత్త కోటను నిర్మించాలనుకున్నారు. కరిణెకల్లు కోటలో వున్న ఓరుగంటి ఎల్లమ్మకు మొక్కుకున్నారు. ఆ యెల్లమ్మ దేవాలయంలో ఏడు కోట్ల ధనముంది. ఆమె ఆ ధనాన్నంతా ముగ్గురు మరాఠీలకూ ఇచ్చింది. ఆ ధనంతో వారు ఒక నూతన పట్టణాన్ని నిర్మించుకున్నారు. ప్రజలకు ఉచితంగా అన్ని సౌకర్యాలూ కలిగించారు. బందరు నుండి ఆరువేల దండుతో భోగము సుందరి వచ్చిందట. ఆ కొత్త పట్టణం పగలు చూస్తే మల్లె పూచినట్లూ, రేయి చూస్తే రేలపూచినట్లూ ఉందట. అన్నదమ్ములు ముగ్గురూ బలవంతులయ్యారు. తమ పినతండ్రుల్ని ఓడించి తమ భూములు తీసుకోవాలని నిర్ణయించుకున్నారు.

ముగ్గురు మరాఠీల ఆలోచనలు, బడేగావ్‌లో ఉన్న సిద్దోజీ ఎక్కే గుర్రానికి తెలిశాయి. అశ్వహృదయం తెలిసినవారు యాదారి యెల్లుగాడు. సిద్దోజి మొదలైనవాళ్ళు "మా అన్న కొడుకులు పగలున్నారా? మా దాదా బిడ్డలు పగలున్నారా?" అని గుర్రాన్ని ప్రశ్నించారు. అప్పుడు గుర్రం పటపట పండ్లుకొరికింది. వెంటనే సిద్దోజీరావు, ఖండోజీరావు కొందరు దొంగల్ని పిలిచారు. వాళ్ల పేర్లు, 'చెంబిగాడు, మంచెగాడు, గిరదాల గిరమోజిగాడు, మంత్రాల మహిమగాడు, వాడి అన్న యసరాబు'. తమ అన్న కొడుకుల తలలు తెమ్మని ఆ దొంగల్ని పంపించారు. ఆ దొంగలు రైతుల వేషాలతో వచ్చి సోమోజీరావు నగరంలో ప్రవేశించారు.

ఆ రోజు రాత్రి సోమోజీరావుకు పీడకల వచ్చింది. అతడు కోట బయటకు వచ్చి దుశ్శకునాలు చూచాడు. అంతలో దొంగలయిదుగురూ అతడి మీద పడ్డారు. వాళ్లతోపోట్లాడి సోమోజీ కోటలోకి దూకాడు. కాని తలపాగా బయటపడిపోయింది. "నాకు ప్రాణం పోయినా మేలు- నాకు పాగపోయినది పోని" అని భావించి మళ్లీ కోట బయటకు వచ్చాడు. మంత్ర మహిమతో దొంగలు అతన్ని పట్టుకున్నారు. తలనరికి, మొండెం అక్కడ విడిచి, తల తీసికొని పారిపోయారు. పన్నెండామడలు నడిచి ఉప్పునీటివాగు దగ్గర పొదరింటిలో నిద్రపోయారు.

చనిపోయిన సోమోజీ చిలుకగా మారి, భార్య కలలో వచ్చి జరిగిన సంగతులు చెప్పాడు. కోటలో వాళ్లంతా లేచి జరిగిన అన్యాయాన్ని గుర్తించి, దొంగల్ని పట్టుకోవడం కోసం కుక్కల్ని విడిచిపెట్టారు. ఇక్కడ కుక్కలు తెలివితేటలు, పనికట్టడంలో వాటి చాకచక్యం చక్కగ వర్ణింపబడింది!

"అప్పుడు దొంగల జాడ పట్టుకా-సై
కుక్కలు పరుగున వస్తవీ-సై
ఒకటీ రెండు మూడాడుదా-సై
ఉప్పు నీళ్లవాగు కాడానూ-సై
కుక్కాలో ఎగిరీ దూకెనూ-సై
ఆ-నీళ్లలో జాడలు దీసెనూ-సై
నీళ్లలో జాడలు దీయగా-సై
దొంగల జాడలు దీయగా-సై
నీళ్లలో కుక్కలు పోతాంవీ-సై
భళానంటీ-సై
గోరింట పాదలూ చూచెనూ-సై
కుక్కలు-అవ్వులవ్వుచూ మొరిగెనూ-సై
దొంగలైన కండ్ల జాతిరీ-సై
లెయ్యరా లెయ్యరా తమ్ముడా-సై
మరాటీల కుక్క లొచ్చెరా-సై
మన-ప్రాణం పోయినదాక విడవవూ-సై
మన-వూపిరి వున్నదాక విడవవూ-సై
భళానంటీ-సై ...."

కుక్కలు దొంగల జాడలు పట్టుకొనివెళ్లి వాళ్లని చంపివేశాయి. ఫిరోజీ వచ్చి అన్నగారి తల తీసికొని పోయి దహనకాండ జరిపాడు. తరవాత తమ కరిణెకల్లు కోటను స్వాధీనం చేసికొని పరిపాలించాడు.

ఈ వీరగాథ ఒక ప్రత్యేకమైన ఛందస్సులో ఉంది. దీనిని "సై సై వరుస" అంటారు. తెలుగు వీరగాథలలో సర్వాయి పాపడు కథ, చిన్నపరెడ్డి కథ, ముగ్గురు మరాఠీల కథ- ఇవి మూడూ మూడు ప్రత్యేకమైన వరుసలు. వీటికివే లక్ష్యాలు. 'సైసైవరుస' లో ఒక్కొక్క పాదానికి 12 మొదలు 15 మాత్రల వరకూ ఉండవచ్చు. నాలుగుపాదాల చరణాంతకంలో సై మూడు పాదాలలోని మాత్రల కన్నా ఒక్క మాత్ర లేదా రెండు మాత్రలు ఎక్కువగా ఉంటాయి. (సాధారణంగా 15 లేదా 16 మాత్రలుంటాయి). వంతలు 'సై' అంటూ ప్రతిపాదానికీ రెండు మాత్రలు ఊతగా కలుపుతూ ఉంటారు. 'భళానంటి భాయి తమ్ముడు-సై మేలు భళానోయి దాదానా' అనేది ఈ సైసై వరుసలో వచ్చే పునరావృత్తి. మొదటి మూడు పాదాలూ (3+3+3)+5=14 మాత్రలుగాగాని, (4+4)+5=13 మాత్రలుగాగాని, (5+5)+5=15 మాత్రలుగాగాని సాగుతాయి. నాలుగోపాదం (5+5)+6=16 మాత్రలుగా సాగుతుంది.

[పన్నెం, దేండ్లవాడు, సోమదీ-సై
తొమ్మి,దేండ్లవాడు, సూవదీ-సై
ఇద్దరికీ, చిన్న వాడునా-సై
5+5+6
బంగారి, కడియాల, బాలుడూ-!!భళానంటీ!]
4+4+5
మనిషిలో, సేవా, తెలుసునూ,-సై
4+4+5
మానిలో, సేవా, తెలుసునూ-సై
4+4+5
గలగల, లోతే, తెలుసునూ-సై
5+5+6
చచ్చేది, బతికేది, తెలుసూనూ.....!!భళానంటీ!!

3+3+3+5

చరణం నాలుగుపాదాలే ఉండాలనే నియమం కూడా లేదు. మొదటి మూడుపాదాలలోని ఛందస్సును (13, లేదా 14 మాత్రల ఛందస్సును) ఇంకా ముందుకు సాగించి, దానను బట్టి ముక్తాయింపుగా నాల్గవ పాదంలోని ఛందస్సుతో (15, లేదా 15 మాత్రాలతో) అపుతాడు నాయకుడు. అలాగే నాలుగోపాదాన్ని కూడా అచికుండా సాగదీయడం కనబడుతుంది.

ఇది వీరరసం పరవళ్ళు త్రొక్కే వీరగాథ.

ఈ కథలో నిరాయుధుడైన సోమోజీమీద దొంగలు పడినప్పుడు చేతిలో ఒక చెంబు మాత్రమే ఉంది. ఈ వీరుడు చెంబునే డాలుగా చేసికొని, చేతులనే కత్తులుగా చేసికొని యుద్ధం చేశాడట.

"చెంబెడాలు అన్నాదురా-సై
చేతులె కత్తులన్నాదురా-సై
అయిదుగురు దొంగ వాండ్లనూ-సై
ఒకరిమీదొకర్ని వేసెనూ-సై
పడవేసి దిగువా కొట్టెనూ-సై
బొట్లా బాకు తీసుకున్నాదూ-సై
గిరిధాలగిరి మోజీవిరా-సై
కొంకీరాలు కోసినాదురా-సై
కోటలోకి దూకినాదూరా-!!భళానంటీ!!"

ఏదో ఒక ప్రాంతంలోనే కాకుండా ఆంధ్రదేశం అంతటా వ్యాపించిన వీరగాథలలో ఈ ముగ్గురు మరాఠీల కథ ఒకటి. బొబ్బిలి కథ, దేసింగురాజు కథ, ముగ్గురు మరాఠీల కథ, బంగారు తిమ్మరాజు కథ, లక్ష్మమ్మ కథ, కామమ్మ కథ, చిన్నమ్మకథ, బాలనాగమ్మ కథ, కాంభోజరాజు కథ- ఇవి పాడబడని పల్లె ఆంధ్రదేశంలో లేదనవచ్చు. 1914లో కో.గోవిందస్వామి మొదలారి (చెన్నపట్టణం) ప్రకటించిన 'అరు మరాఠీల కథ' గుజిలీ ప్రతులలో ప్రాచీనమైనదిగా కనబడుతోంది. ఈనాడు లభిస్తున్న గుజిలీ ప్రతులన్నీ తప్పల తడకలుగా ఉన్నాయి. వీటికన్నా, సమర్థుడైన గాథాకారుడు పాడిన వీరగాథలే రసవంతంగా ఉన్నాయి. రాయలసీమలో నేను సేకరించిన 'ముగ్గురు మరాఠీల కథ'లో దొంగలను తరుముతున్న బాంపీరుల వర్ణన ఎంత రసవంతంగా ఉందో చూడండి. (ఇక్కడ ముక్తాయింపుగా ఉండే నాల్గవపాదం సాగదీయబడింది)

"బాలలు పాయ్యే రద్దూకూ
భూలోకం తల్లటిచ్చేనూ
భూతాలో గడగడవణికేనూ
భూమికి తిమిరే వట్టేనూ
చుక్కలు జలజలరాలేనూ
సూర్యుడు దారీ తప్పేనూ
రేయే పగలూ నైనాదీ
పగలే రేయీ నైనాదీ"

- ఆచార్య తంగిరాల వెంకటసుబ్బారావు

సంచార వ్యాపారస్తులు

రండి! సందుల్లో తిరిగే సంచార
వ్యాపారస్తులారా!
గొంతెత్తిపిలిచే నా యింటి కోకిలల్లారా!
రండి! కాంతి నిండిన ఈ ఉద్యానవనంలోకి
ద్రాక్షలు, బేరిపళ్లు, దానిమ్మలు మాకు అమ్మండి.
నగరద్వారంలో కనిపించే పర్వతాలగుంపులాంటి
పళ్లబుట్టను
మీ పక్షిరెక్కల్లాంటి వీపులనించే దించండి
ఇవ్వండి! ఈ తాజా ఆపిల్‌పండు కొత్త
రుతువును మా ఇంట్లోకి తీసుకురానీ!

చామలా శ్రమించేవాడా! పేవర్‌లాయ్!
సాహసంతో ఉప్పొంగే కనుబొమల్తో,
ఉల్లాసం నిండిన చూపుల్తో
దయ్యంలా పరుగెత్తే /సైకిల్తో....
నీ వెల్వెట్‌టోపీ, చిరిగిన బూట్లూ
నాకివ్వవూ?
నాగత పరిచితబాల్యానందాన్ని నాకందివ్వవూ?
సాయంత్రాకాశాల్తోబాటు విమ్మీల పాగలు
నీలిగా మారే సమయంలో సమాప్తి చెందిన
పాటలా
నా ఇంటి ముంగిట నుండి సాగిపోండి
మెల్లగా మెల్లగా
పగటినించీ రాత్రి గర్భంలోకి జారిపోండి!
'ఇస్తాంబుల్' వుచ్చారణతో పిలిచే
పల్లీలమ్మె అన్నా!
పిల్లల్ని నీ గాడిద మీద సవారీ చేయనివ్వే
పాలమ్మే సోదరా!
'అబ్రహాం' దాతృత్వం
మీ జేబుల్ని నింపనీ!

ఓక్టాయ్ రిఫాత్ (టర్కిష్ కవిత)
అనువాదం: సౌభాగ్య

కాలమూ కాసులూ

పడగొట్టేవి కూడా ఆ రెండే- కనిపించని కాలం
కనిపించే కాసులు! పైకి ఉజ్వలంగా
విన్నెత్తి అందరి ముందూ మెరిపించేవి అవే!
కాలం, కాసులు! జాగ్రత్తగా మసులు మరి!

కనిపించని కాలం నీ కళ్లముందే ఉంటుంది!
పది పేజీలు చదవడానికిపట్టే కాలం
నువ్వు కబుర్లు పెట్టుకుంటే కనిపించకుండానే
వెళ్లిపోతుంది ఆకాశంలోకెగిరిన పక్షిలా

కనిపించే కాసులు నీ సంచీలోనే ఉంటాయి
కానీ లాటరీ కాసేవా, కాజేస్తారెవరో
నీకు తెలియకుండానే, రెట్టింపు
అవుతాయంటూ

ఆ కాగితాలు పాడుకుంటూ ఉండగానే
ఎగిరిపోతాయి కాసులు నిన్ను క్రింద పడగొట్టి
పరుగెత్తే గుర్రాలై గాలిపటాలై

ఆశయం సిద్ధించేదాకా ఆచరిస్తూ ఉన్నప్పుడు
కాలం నిన్ను పైకెత్తుతుంది రంగుల రాట్నంలా
అప్పుడు నిన్నందరూ చూసి చక్రవర్తి వంటూ
శ్లేషించి, ఆశ్లేషించి అభినందిస్తారు!

సొమ్ములు ఖర్చు చేయడానికి ముందు బాగా
కూడుకుని, కూడబెట్టుకుని వెళ్లాలా
అప్పుడు నిన్నందరూ చూసి
శ్రీనివాసుడవంటూ
నీ వ్యక్తిత్వాన్ని విశ్లేషించి పైకెత్తుతారు
ఏడుకొండల మీదికి ఏడు లోకాలకు కనిపించేలా
ఆ రెండే పడగొట్టేవి పైకెత్తేవి కూడాను
గుర్తుంచుకో కాలమూ కాసులూను!

-డా. మిరియాల రామకృష్ణ

తెలుగు నాటక వీధిన సామాజిక స్పృహ

తెలుగు నాటకరంగానికి ఎన్నో వత్సరాల చరిత్ర వుంది. మొదట పద్యనాటక శకం ఆ పై గద్య నాటక వర్యం. ప్రతిభావంతులైన నటులు రచయితల సమ్మేళనంలో రూపుదిద్దుకున్న అనేక నాటకాలు జనాకర్షణను పొందగలిగాయి.

ఆకర్షణ అంటే ఇక్కడ అనేక విధాలుగా చెప్పుకోవచ్చు. పౌరాణిక నాటకయుగంలో కపిలవాయి రామనాథశాస్త్రి, జొన్నవిత్తుల శేషగిరిరావు, అద్దంకి శ్రీరామమూర్తి, పారుపల్లి సుబ్బారావు, పారుపల్లి సత్యనారాయణ, సూరిబాబు, ఇత్యాది మేటిగాయకులుగా వెలుగొందారు. ఈ నటుల పద్యాలు పాటలతో కొందరు ఆకర్షింపబడితే సురభికం వేసే లాటి సంచార రంగస్థలాల నిర్వహణలో నడిచే నాటకాలలో రంగస్థలంపైన నిర్మించే కళాత్మకమైన సెట్టింగులు, ట్రిక్‌సీన్స్, ఇత్యాదులు కొందరికి ఆకర్షణ కలిగించేవి. స్వాభావికంగా జనానికి పురాణాగాథలపై వున్న మక్కువకూడా పౌరాణిక నాటకాన్ని చాలాకాలం బతికించింది.

నాటకం పౌరాణికమైనా సాంఘికమైనా పద్యనాటకమైనా గద్యయతమైనా దానిలో కూడా సామాజిక స్పృహ కాస్తో, కూస్తో ఇమిడి ఉంటుంది. ఉండాలి. అలా కానినాడు ఆ నాటకం అట్టే కాలం బ్రతికి బట్టకట్టదు. కాకపోతే సాంప్రదాయ నాటకంలోని సంగీతాది ఇతర అంశాలలో బలీయంగా ఆకర్షణను పొందే ప్రేక్షకుడికి ఆ నాటకంలోని కథావస్తువు మీద మనస్సు నిలిపే అవకాశం తక్కువ. నాటకంలోని నటుడి పాట గురించో, నటన గురించో లేక మరొక అంశాన్ని గురించో పరిస్తాడు తప్ప కథాంశంలోని విశిష్టతను గూర్చి అంతగా ఆలోచించడు. ఉదాహరణకు బలిజేపల్లి వారి సత్యహరిశ్చంద్ర నాటకం కాటిసీనులో-

చతురంబోధి పరీత భూవలయ దక్షాధక్ష
బామీకరాయుత దండంబు ధరించ
ఈ కరమే -

అంటూ నటుని సంగీత సమ్మేళనంలో సాగే పద్యంలోని శబ్దతరంగ విన్యాసానికి ప్రేక్షకుడి పార్శ్వధ్యానాలు లభిస్తాయేగాని, సత్యపాలనకోరకై యావత్తు సామ్రాజ్యాన్ని ధారపోసి అనేక కష్టాలు భరించి భార్యా బిడ్డలకు దూరమై, చివరికి కాటి కాపరిగా నిలిచి సమాజంలోని ప్రతి మానవునికి సత్యాచరణ స్పృహనూ సత్యపాలనలోని విశిష్టతను ఆచరించి చూపి పారిశ్రంద్ర చక్రవర్తి తాను నాయకుడై చెప్పిన ఆ పద్యం వెనుక స్పృహ వెంటనే మేధస్సులోకి చేరదు. కానింత అవలోకిస్తే మగతవీడి నిజమైన స్పృహ కలుగుతుంది.

ఇలాగే తండ్రి కొడుకులమధ్య, అన్నదమ్ముల మధ్య ఎలాంటి సత్సంబంధబాంధవ్యాలు పోటుచేసుకోవాలో వివరించే పాడుకావట్టాభిషేకం, అనాటి నుంచీ ఈనాటి దాకా మనం అవలోకిస్తున్న రాజకీయవేదికలపై కదలాడే ప్రతిపాత్రను మన కళ్ళముందు నిలిచే సజీవ భారత ఇతివృత్తమైన పాండవ ఉద్యోగ విజయాలు, ఎదిగిన కొడుకుకు కట్టవలసిన కన్యను తండ్రి తానే వివాహమాడి దేశానికి తనకు కూడా అర్హుణ్ణి కొనితెచ్చుకొన్న ఉదంతాన్ని చెప్పే సారంగధర ఈ నాటకాలన్నీ ఏదో కొందరు వ్యక్తులకూ పాత్రలకు సంబంధించినట్లు కనబడినా, సూక్ష్మంగా పరిశీలిస్తే సమాజంలో ప్రతికే వ్యక్తి ఎలా చరించాలన్న స్పృహను కలిగించే ఇతివృత్తాలే.

స్వాతంత్ర్యోద్యమం ముమ్మరంగా సాగే రోజులలో ఆ ఉద్యమ ఉద్దేశ్యం స్వాతంత్ర్య స్పృహ ప్రజలలో వ్యాప్తి చెందడానికై, దేశభక్తిని పరోక్షంగా ప్రేరేపించే చారిత్రక నాటకాలు మొదలయ్యాయి. "మాతృదేశ విమోచనం" వంటి నాటకాలు ప్రజలలో స్వతంత్ర్య స్పృహను ద్విగుణీకృతం చేసే అవకాశాన్ని పెంచాయి.

స్వాతంత్ర్యం వచ్చింది!!

నాటక రచయితలకు దేశభక్తిని ప్రబోధించే నాటకాలు అంటరానివైపోయినాయి. ప్రజలకు ఇక స్వాతంత్ర్య స్పృహ అక్కరలేదనుకొనేటట్లుగా ఆ ఇతివృత్తాలు మూలపడ్డాయి. రచయితల దృష్టి సంఘంలోని సమస్యలపైపు మళ్లింది. సమాజంలో బలంగా వేళ్ళూనిన, దురాచారాలను కథావస్తువుగా స్వీకరించి, వాటివలన కలిగే కష్టనష్టాలను వివరిస్తూ అనేక నాటకాలు వెలువడ్డాయి. అలాటి ఇతివృత్తాలలో చింతామణి, రంగూన్ రౌడి, కాళకూరివారి వరవిక్రయం, గురజాడవారి కన్యాశుల్కం లాటి నాటకాలు సమాజంలోని వ్యక్తుల సాంఘిక జీవన శైలిని రావలసిన పరివర్తనమ, విశదపరుస్తూ, వ్యభిచారం, త్రాగుడు, వరకట్న దురాచారం, బాల్యవివాహాలు, మొదలైన సమస్యలను కూలంకషంగా సమాజానికి తెలియచేయడానికి తోడ్పడితే, స్త్రీలపట్ల జరుగుతున్న అన్యాయాలను వర్గబేధాలవల్ల కలిగే నష్టాలనూ, జమీందార్లకూ, పాలేర్లకూ మధ్య జరిగే సంఘర్షణలను-బోయి భీమన్నగారి 'పాలేరు', సుంకర వాసిరెడ్డిగారి 'ముందడుగు', 'మా భూమి' మొదలైన నాటకాలు చిత్రీకరించిచూపాయి.

ఆ కోవలోనే అధికారానికి అణగద్రొక్కబడే శ్రామిక రైతు వర్గాలకు మధ్య జరిగే పోరాటాలలోని కష్టనష్టాలను వెలికితెస్తూ పీడిత ప్రజల ప్రతినిధిని నాయకుడిగా చేసి రచించిననాటకాలు వెలువడ్డాయి. వర్ణాంతర వివాహాల గురించి గోపాలరాయశర్మ వ్రాసిన ఎదురీత, ఈనాటివరకూ సమాజంలో కొనసాగుతున్న సమస్యలను ప్రతిబింబంపచేసే అత్రేయగారి 'యన్.జి.ఓ', యువజనులలోని నిరాశా నిస్పృహలకు దర్పణంగా వచ్చిన అనిశెట్టి సుబ్బారావు గాలిమేడలు, స్త్రీ జీవిత సమస్యలను భ్రష్ట స్త్రీ జీవితాలలోని దుర్నీతిని దుర్గతిని తెలియచేస్తూ పినిశెట్టి శ్రీరామమూర్తి 'కుంతీలేని పిల్ల,' 'పల్లె పడుచు' 'అన్నా-చెల్లెలు' మొదలైన నాటకాలూ సమస్యలను సాదృశ్యంగా ప్రజల ముందర నిలబెట్టాయి.

అంతేగాక సమాజంలోని వ్యక్తులను కుదించే బాహ్యావిషయాలతోపాటు, వ్యక్తి మానసిక వంచనకు దారితీయించే పరిస్థితిలో కూడిన బుచ్చిబాబు 'ఆత్మవంచన', ఆనాటి నుంచి ఈ నాటిదాకా రాజకీయ రంగంలో చోటుచేసుకుంటున్న అన్యాయాన్ని అవినీతిని బహిర్గతం చేసే రాచకొండ విశ్వనాథశాస్త్రి 'నిజం' మొదలైన నాటకాలు సమాజ పరిస్థితులకు నిలువుటద్దాలుగా నిలిచాయి.

ఇలా సంఘంలోని దురాచారాలను, నిశితంగా వెలికితీస్తూ, జాతి అభివృద్ధికి అవరోధం కలిగించే ఆ దుష్టాంగాలను ఖండిస్తూ సమాజాన్ని పునర్నిర్మాణం చేయడానికి, బాధితులకు ఇతోధికమైన ఉపశమనం కలిగించి విమోచనమార్గం చూపడానికి తన శక్తియుక్తులను వినియోగించింది నాటకరంగం.

పోనుపోను, అనేక కారణాలవల్ల రంగస్థలం కుంచించుకుపోయింది. చెలరేగే సమస్యలనుగాని, పరిష్కార విధానాలనుగాని ప్రజల ముందు ఉంచలేని పరిస్థితిలో చిత్రరంగంవైపు పరుగులిడుతూ వెళ్ళిపోయినారు, పోతున్నారు.

ఈ సంధికాలంలో సమాజ స్పృహను సక్రమమైన రీతిలో కలిగిస్తూ పెంచగలిగే మరో మంచి నాటకం రావాలన్న తపన అందరిలోనూ కనబడుతున్నది. అలాంటి నాటకమేదైనా సమర్థుడైన నటునికి నిజంగా పనిచెప్పగలుగుతుంది. కుల, మత, వర్గ, వివేదాలను, రూపుమాపే విధంగా నిరక్షరాస్యులు, అక్షరాస్యులు కూడా సదవగాహనకు తోడ్పడే విధంగా రూపకల్పనచేసే అక్షరరూపం ఇవ్వగలిగితే వివేదాల సంకుచిత నేలమాళిగల్లో మునిగిన జాతి కొంగొత్త స్పృహతో జాగృతమవుతుంది.

- సుంకర కనకారావు

కవిత్వపు బిగిపిడికిళ్లు

"మార్గం ఒక అగ్నిశిఖ"

పిడికెడు మట్టి కడవెడు దుఃఖం పేరుకున్న మార్గం అది నిప్పులు రువ్వుతూ నిలబడ్డ సూర్యుడు చిరునామా అది అని విప్లవోద్యమం గురించి ప్రకటిస్తున్నప్పుడూ, 'పిరికివానికి జీవితం భయపెట్టే మృత్యువే రంగం పరిక్రమిస్తే వచ్చుదనపు పరిమళాలు విశ్వసించే మానవాత మధుతేజం' అని మనిషితనాన్ని ఆవిష్కరిస్తున్నప్పుడూ 'పువ్వుల చూపులు ఒంటిమీద సింగారించుకున్న పెరట్లో సీతాకోక చిలుకల నృత్య ప్రదర్శనలు జరిపిస్తాను బ్రతుకు రంగు భూమి నిండా కమ్ముకోవాలి' అని శాంతిని అవ్వానిస్తున్నప్పుడూ ముత్యాల ప్రసాద్ నిజమైన కవిగా దర్శనమిస్తాడు.

గత కొద్ది కాలంగా పత్రికల్లో అప్పుడప్పుడూ కనబడుతూ వచ్చిన కవితలను పుస్తకరూపం తీసుకొచ్చిన ముత్యాల 'అమ్మ జ్ఞాపకాల వ్యధశిలపై' కవిగా అందరికీ గుర్తుంటాడు. ఈనాటి ఉద్యమాల తీవ్ర స్వరూపానికి, విప్లవ భావాల తీవ్రతకు ప్రతీకగా నిలుస్తాడు. నిజమైన విప్లవ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న కవికాబట్టే మార్గం ఒక అగ్నిశిఖగా తన కవిత్వానికి సంకేతంగా తీసుకొన్నాడు.

ఈ మార్గం కేవలం అగ్నిశిఖలు మాత్రమే కాదు, శాంతి సుధ కూడా.

ఇటీవల కాలంలో వస్తున్న వచన కవిత్వంలో అస్పష్టత, సంక్లిష్ట ప్రతీక, ఉపన్యాస ధోరణి లోపంగా కనిపిస్తున్నది. అంతే కాదు కవి తన కవిత్వంలోంచి 'యూనిటీ' గురించి సమగ్రత గురించి తగిన శ్రద్ధ వహించడంలేదు. అయితే ముత్యాల తన కవిత్వంలో ఈ 'యూనిటీ'ని సాధించాడు. శిల్పరహస్యం తెలిసినప్పుడు మాత్రమే కవి అది సాధించగలడు. ఉపన్యాసధోరణి లోపం మాత్రం 'తెలుగు బ్రతుకు' ఖండికలో కనిపిస్తున్నది.

ప్రతి అంతాన్ని తూటాలు లీక్ చేస్తున్నాయ్
ప్రతి సమస్యనీ లాకప్‌లు భక్షిస్తున్నాయ్

ప్రతి శాసనమూ కోర్టుల తీర్పుల్లో సమాధవుతుంది.
రేప్ చేసిన అతివలా
తెలుగు ఆత్మగౌరవం రంగువెలసి
గుండె వగిలి గిలగిలాకొట్టుకుంటుంది.

ఈ వాదాలు పూర్తిగా ఉపన్యాస వచనంలా ఉండి కవిత్వ బిగువును పాడుచేస్తాయి. కవిత్వం మీద కంటే వస్తువుల మీద మక్కువ ఎక్కువైనప్పుడు ఆవేశంపాలు అధికమై కవిత్వపు ధోరణిని అణిచివేసి ఉపన్యాస వచనానికి దారితీస్తుంది. ఇది దోషం. ఇటీవల వస్తున్న కవులలో అధిక శాతం కనిపిస్తుంది. ఈ చిన్న లోపం నుంచి తప్పుకోవడానికి ఆవేశం శాతం తగ్గించుకుంటే శక్తివంతమైన కవిత్వాన్ని చెప్పొచ్చు.

శిల్పం విషయానికొస్తే ఈ కవిత్వ కృషివి ఎక్కువగా వస్తువు మీద కంటే శిల్పం మీదనే పెడుతున్నాడు. బలమైన వక్రీకరణతో భాష మీద ఎనలేని ఆధిపత్యంతో కొత్త నుడికారంతో గాత్రంలో కవిత్వాన్ని తిన్నగా పాఠకుల హృదయాల్లోకి దుసుకుపోయేలా చేయడానికి శిల్పం ప్రధాన పాత్ర వహిస్తుంది. పదానే కవితలుగా మలచి మన హృదయాల్ని స్పర్శిస్తూ చేస్తుంది. అదే నిజమైన శక్తివంతమైన కవిత్వం ముత్యాల కవిత్వమూ అంతే.

'మార్గం ఒక అగ్నిశిఖ' అనే మొదటి ఖండికలో విప్లవ వీరుని జీవితాన్ని కవిత్వీకరించిన తీరు ముత్యాల కలానికి కవిత్వం, విప్లవం రెండింటి రుచ్యతం తెలిసినట్టు రూపిస్తుంది.

'అది నలిగిన బాట కాదు
ఆ దారి నిండా బాంబులు కుప్పలు అలాగన
తాటినంత బాంబుల్లా గ్రనేడ్ నుయ్యగాలాలు'

అంటూ కళ్లకు కట్టినట్టు, భావనయానికి పాత్రుడు కవిత్వీకరిస్తాడు. అంతేగాకు అనయం కోసమే కవి, అక్షరానికి పదునుపెట్టి పగాసి అయుధంగా మార్చుకొన్నదని సగర్వంగా ప్రకటిస్తాడు.

వేకువ కోసం వేచి ఉన్నాను
చీకటి మరణ శాసనం మీద
నెత్తురు చేత్రాలు చేస్తున్నాను
జయహోషేల వల్లదిగా
ఇక్కడ...
ప్రతి బర్కాడు సమ్యక్ స్వేచ్ఛావిడ్డుడే

అంటూ తన ఆశయం విజయ సంకేతాన్ని ఎగురేస్తున్నాడు ఈ గేయంలోని ప్రతి అక్షరంలోనూ ప్రతి ఎదలోనూ వాడిపోని ఉత్సాహం, పరుగెత్తే చైతన్యం జయించే ఆశయం ధ్వనిస్తున్నాయి. విజయం వెనుక దాగిన పోరాట పటిమ, త్యాగం, రక్తాల వరద కూడా ఈగేయంతో కనబడుతూనే ఉన్నాయి.

ముత్యాల కవిత్వంలో సర్కస్‌పిట్లు, డొంక తిరుగుళ్లు లేకుండా సూటిగా పాఠకుల గుండెల్లోకి చొచ్చుకుని పోతాయి. ఆలోచింప చేస్తాయి. చైతన్యపరుస్తాయి. ఉద్యమింప చేస్తాయి. ప్రతి పదం ఒక కొత్త అర్థాన్ని స్ఫురింప చేస్తుంది. ఉద్రేకాన్ని రేపి గుండెల్ని పిండేస్తుంది. కన్నీళ్లను తెప్పిస్తుంది. నిప్పులను రువ్వుతుంది.

'అమ్మ జ్ఞాపకాల వధ్యశిలపై' అనే ఖండిక తరహాలో సాగిన మంచి కవిత్వానికి చక్కని ఉదాహరణ. మాతృమూర్తి అమృతప్రేమ స్పర్శకోసం పడినవ్యథ. కవి జీవితంలోని భాగమే అనట్లుంది. 'ఒక అగ్నిశిఖలో అన్నీ లీనమైనట్టు' అనే ఖండికలో చేసిన ప్రయోగం విజయం సా

రజకులకుమంత్రిహామీ

హైదరాబాద్, నవంబర్ 25:
గ్రామాలలో వున్న చెరువులు, కుంటలలో వున్న చేపల పాక్కు 1400 ఫసలీ సంవత్సరానకు లీజుకుగాను వేలం చేయవద్దని ప్రభుత్వం కలెక్టర్‌కు టెలిగ్రాం ఇచ్చింది. దీనివల్ల 40 సంవత్సరాల క్రితం రజకులకు లీజుపై కేటాయించిన వృత్తి చెరువులు, కుంటలు, కోల్పోయే ప్రమాదం ఏర్పడింది. ఈ తీవ్ర సమస్యను ప్రభుత్వం దృష్టికి తెచ్చేందుకు రాష్ట్ర రజక జనసేవాసంఘం 20న హైదరాబాద్ నాంపల్లి మున్సిపల్ గెస్ట్ హౌస్‌నందు ఆంధ్రప్రదేశ్ రజక జన సేవా సంఘం ప్రెసిడెంట్ శ్రీ వల్లూరు రంగారావు అధ్యక్షతన అత్యవసర సమావేశం జరిగినది. రజకుల ఆర్థిక పురోగాభివృద్ధికి వృత్తి సౌకర్యానికి కేటాయించిన చెరువులను, స్వాధీనపర్చుకునే ఎట్టి చర్యనైననూ ఎదుర్కోవటానికి రజక యువత సిద్ధంగా వుండవలసినదిగా రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ కొల్లూరు నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.

వివిధ జిల్లాలనుండి వచ్చిన 200 మంది ప్రతినిధులతో 21వ తేదీన సంప్రదాయతి రాత్ శాఖామాత్యులు శ్రీ ఆర్.వెంగా రెడ్డిని, కలిసి మెమొరాండం సమర్పించారు. రజకుల హక్కులు పరిరక్షణకు వృత్తి చెరువులను రజకులకే ఉండేందుకు కేబినెట్ సబ్ కమిటీలో నేడు చర్చించినట్లుగా ఆమేరకు రజక వృత్తికి, రజకులకు ఆటంకపరిచే ఏ చర్యను ప్రభుత్వం తీసుకొనదని ఆయన రజకులకు హామీనిచ్చారు.

భూటాన్ రాజుతో చంద్ర భేటీ

న్యూఢిల్లీ, నవంబరు 25:
ప్రధాని శ్రీ చంద్రశేఖర్ శనివారం భూటాన్ రాజు జిగ్మే సింగ్యేరాంగ్‌చుక్‌ను కలుసుకొని ప్రాంతీయ పరిస్థితుల గురించి, భూటాన్ భారత్‌ల పరస్పర సంబంధం గురించి ముచ్చటించారు.

ప్రధానికి, భూటాన్ రాజుకి మధ్య జరిగిన 35 నిమిషాల చర్చలలో ఆర్థిక తదితర రంగాలలో పరస్పర సహకారం గురించి ప్రస్తావనలు జరిగాయి.

భూటాన్ రాజు సార్క్ సమావేశాలకు హాజరైన తరువాత మాలె నుండి శుక్రవారంరాత్రి ఇక్కడకు వచ్చారు.

కేంద్రంలో కొత్తప్రభుత్వం ఏర్పడిన తరువాత మొదటి విదేశీ అతిథిగా వాంగ్‌చుక్ వచ్చారు. భారత విదేశీవ్యవహారాల మంత్రి శ్రీ వి.సి. శుక్లా కూడా భూటాన్ రాజు వాంచ్‌చుక్‌ని కలసి ముచ్చటించారు.

తరుణంలోనే నేపాల్ ప్రధాన మంత్రి శ్రీ కె.పి.భట్టారాయ్ ఆదివారం ఇక్కడకు చేరుకుని ప్రధాని శ్రీ చంద్రశేఖర్‌తో చర్చలు జరపనున్నారు.

ASTROLOGY
KERALITEUPASANAKRAMA THANTRIK REMEDIES! BUSINESS, PROMOTION, DISEASES, ENEMITY, EVIL, FEAR, STUDIES, LOVE, CHILDBIRTH, FOREIGN TRIP etc., WRITE ENGLISH: GURUVAYURAPPADHASAN, SUNDARA RAMAN, THANTRIK, PALAMARNeRY, TIRUKKATTUPALLI-613104.

EDUCATIONAL

కరస్పాండెన్సు ద్వారా డాక్టర్లు కండి. వివిధ మెడికల్ డిగ్రీలు/డిప్లమోలు మరియు ఆర్‌ఎంపి/ ఫార్మాసిస్ట్. వివరములకు Principal, U.E.H. Medical college, Laljitola, Patna-1 (Bihar)కి వ్రాయండి.

వేలము ప్రకటన

దక్షిణరైల్వే-పనికిరాని రెయిల్స్, స్లీపర్లు, రోలింగు స్టాక్స్, నాన్-ఫెర్రస్ స్క్రాప్స్, యుధ్రతములు, బారెల్సు తేది.5-12-90 జిఓసి/తిరుచ్చి, 12-12-90 జిఎస్‌డి/పెరంబూరు, 19-12-90 సిఓఎస్/అయనవరం,27-12-90 ఎపి/మైసూరు నందు ఉ.10-30గంటలకు వేలము వేయబడును Galley&Co., Madras-600 002

పాత్రికేయులకుపాంథిక్ కమిటీహెచ్చరిక

చండీగఢ్, నవంబరు 25:
దేశంలోని వార్తాపత్రికలు, ఇతర పత్రికల సంపాదకులు, విలేఖరులు, కాలమిస్టులు అనుసరించదగు ప్రవర్తనా నిబంధనావళిని ఖలిస్తాన్ పోరాటానికి నాయకత్వం వహిస్తున్న పాంథిక్ కమిటీ రూపొందించింది. ఈ నిబంధనావళి డిసెంబర్ 1 నుంచి అమలులోకి రానలదని, దీనిని ఉల్లంఘించిన పాత్రికేయులు ప్రాణాలు పోగొట్టుకొనవచ్చని డా.సోహన్‌సింగ్ నాయకత్వానగల పాంథిక్ కమిటీ హెచ్చరించింది.

డా.సోహన్‌సింగ్‌తోసహా అయిదుగురు పాంథిక్ కమిటీ సభ్యుల సంతకాలతో కూడిన ఈ నిబంధనావళి చండీగఢ్‌లోని వివిధ పత్రికల కార్యాలయాలకు చేరింది. ఖలిస్తాన్‌గడ్డపై నుంచి వార్తలు పంపేవారు ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే తీవ్రశిక్షను అనుభవించవలసి వుంటుందని పాంథిక్ కమిటీ పేర్కొంది. ఖలిస్తాన్ కోసం జరుగుతున్న పోరాటంపై గత 10 సంవత్సరాలలో చెలువడిన దాదాపు 5 వందల వార్తలు, వ్యాఖ్యానాలు అధ్యయనం చేసిన తరువాత ఈ నిబంధనావళిని రూపొందించినట్టు పాంథిక్ కమిటీ పేర్కొంది.

ఈ నిబంధనావళిని అనుసరించి ఖలిస్తాన్ కోసం పోరాడుతున్నవారిని టెర్రరిస్టులు అనిగానీ, తీవ్రవాదులు అనిగానీ, టెర్రరిస్టులుగా పరిగణింపబడుతున్నవారనిగానీ పేర్కొనరాదు. వారిని యోధులనిగానీ, ఖలిస్తాన్ స్వాతంత్ర్య వీరులనిగానీ, ఖలిస్తాన్ ముజాహిదీన్‌లు అనిగానీ పిలవాలి.

స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొంటున్న యోధులను అపప్రచారాలు చేయవలానికి టెర్రరిస్టులు అన్న పదాన్ని మొదట ప్రయోగించింది ట్రిబ్యూన్ పత్రిక మాజీ సంపాదకుడు శ్రీ వేదోవాలియా అని, అతడు అప్పట్లో ట్రిబ్యూన్ పత్రిక ప్రచురించిన మొదటి పేజీ సంపాదకీయంలో ఆపరేషన్ బ్లూస్టార్‌ను సమర్థించిన విషయాన్ని పరగణనలోకి తీసుకోవటం జరిగిందనీ, అతడికిప్పుడు హెచ్చరిక చేయటం జరిగిందనీ, పాంథిక్ కమిటీ తన ప్రకటనలో పేర్కొంది.

ఖలిస్తానీ స్వాతంత్ర్యయోధుల పేర్లు పత్రికల్లో వ్రాసేటప్పుడు వారిని పేర్లముందు 'మిస్టర్' అనిగానీ, లేదా అతడి హోదానుగానీ వ్రాయవచ్చని, అంతేకాని ఫలానాదళం కమాండర్‌గా పరిగణింపబడుతున్న, లేక చెప్పుకుంటున్న వంటి టొంక తిరుగుడు వ్రాతలు వ్రాయకూడదని ఈనిబంధనావళి హెచ్చరించింది.

హిందూస్తాన్ టైమ్స్, టైమ్స్ ఆఫ్ ఇండియా, హింద్ సమాచార్, నవజీవన్, లోక్ బిహార్ వంటి పత్రికలు జార్నైల్‌సింగ్ భిండ్రన్‌వాలే పేరు ముందు సంత్ అనే పదం చేర్చటం లేదనీ, ఆ పద్ధతి మానుకోకపోతే ఫలితం అనుభవించాల్సి వుంటుందనీ పాంథిక్ కమిటీ హెచ్చరించింది. ఈ పత్రికల కిప్పుడే ప్రమాదం సంభవించకపోయినా ఆయా పత్రికావిలేఖరులు ప్రమాదానికి గురికావచ్చని పేర్కొన్నది.

పాంథిక్ కమిటీని పాంథిక్ కమిటీ అని పేర్కొనాలేగాని పాకిస్తాన్‌లో స్థావరంగల పాంథిక్ కమిటీ అని పేర్కొనరాదు. పి.టి.ఐ, యు.ఎన్.ఐ. వంటి వార్తాసంస్థలు మిలిటెంట్ (యోధుడు) అన్న పదాన్ని మాత్రమే వాడాలి. ఏ పత్రిక అయినా ఈ పదానికి బదులు టెర్రరిస్ట్ అనే పదాన్ని వాడితే ఈ ఏజెన్సీలు ఆ పత్రికలకు తమ సర్వీసులను బంద్ చేయాలి. ఈ ఏజెన్సీలు ఖలిస్తాన్ గడ్డ నుంచి మరిన్ని వార్తలు పంపాలి.

సంచలనాత్మకమైన కథలను, ఉంకడంపుడు కథలను పంపే పద్ధతిని విలేఖరులు మానుకోవాలి. కొన్ని పత్రికలు, కొందరు విలేఖరులు రహస్య సమాచార శాఖల పేర్లు, లేక రాజకీయనాయకుల పేర్లు చెప్పి తమ పథకాలకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించటానికి కొన్ని వార్తలు ప్రచారం చేస్తున్నారు. ఉడిగిపోయిన నాయకుల పేరు ప్రతిష్ఠలు పెంచే ప్రయత్నాలు కూడా జరుగటంకద్దు. విలేఖరులు ఇలాంటి ప్రయత్నాలు విడిచిపెట్టి నిష్పాక్షికంగా నిజాయితీతో వ్యవహరించాలి.

"రహస్య సమాచార వర్గాల సమాచారాన్ని అనుసరించి" అని వ్రాసే విలేఖరులు ఆ సమాచారం చెప్పింది ఎవరో స్పష్టంగా వ్రాయాలి.

ఖలిస్తానీ సంస్థల యోధుల బలహీనతలకు సంబంధించిన వార్తల ప్రచురణలో జర్నలిస్టులకు పూర్తి స్వతంత్రం ఉంటుంది. వారు వారి విధులనుంచి పారిపోనవసరంలేదు. వారి నుంచి సంజాయిషీ కోరగలిగింది 5 ఖలిస్తానీ సంస్థల అధినేతలు మాత్రమే.

జర్నలిస్టులు తమ ఫిర్యాదులను పాంథిక్ కమిటీకి అందజేయవచ్చు. తమకు విధించబడిన మరణశిక్షపైకూడ కమిటీకి అప్పీలు చేసుకోవచ్చు. అంతిమ తీర్పు పాంథిక్ కమిటీదే.

ఈ ప్రవర్తనా నిబంధనావళిని గురించి జర్నలిస్టులు తమ సంఘాలతో చర్చించేటప్పుడు ఆగ్రహావేశాలు చెందవలసిన అవసరంలేదు. గత పది సంవత్సరాల అనుభవం దృష్ట్యా వాళ్లామంది జర్నలిస్టులకు ఖలిస్తాన్ గడ్డ అంటే అభిమానం లేదు. ప్రభుత్వానికి భజనగీతాలు పాడుతూ వారు యిక్కడ వుంటున్నారు. ఇక్కడేదో నాటకం జరుగుతున్నదనీ, తాము డబ్బు చేసుకునే కాలం వచ్చిందనీ వారి అభిప్రాయం. ఇక్కడి సంక్లిష్ట రాజకీయ వాతావరణాన్ని వారు సరిగా అవగాహన చేసుకోవాలి. ఇక్కడ జరుగుతున్నది పూర్తిస్థాయి యుద్ధం. విలేఖరులు అగ్రశ్రేణిలో వుండి వార్తలు పంపుతున్నారు. ఈ విలేఖరులను శ్రీనగర్ నుండి ఢిల్లీ పంపిన పద్ధతిలోనే ఇక్కడి నుంచి ఢిల్లీకి పంపవచ్చు. నిజాయితీతో, ధైర్యంగా వార్తలు పంపండి. ఖలిస్తాన్ ఆవిర్భావాన్ని అంగీకరించండి అని పాంథిక్ కమిటీ తన ప్రకటనలో జర్నలిస్టులను కోరింది.

తమ తమ సంస్థలో స్వేచ్ఛగా పనిచేయటానికి నోచుకోని సిక్కు జర్నలిస్టులు వారి సమస్యలను గురించి ఫిర్యాదు చేసి ఫలితాలకు ఎదురుచూడవచ్చనీ, అయితే తప్పుడు ఫిర్యాదులు ఎంతమాత్రం చేయరాదనీ, పాంథిక్ కమిటీ స్పష్టం చేసింది.

స్వచ్ఛందంగాఆంధ్రాబ్యాంకుసిబ్బందిరక్తదాన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, నవంబర్ 25:
ప్రముఖ స్వాతంత్ర్యయోధుడు, ఆంధ్రా బ్యాంకు వ్యవస్థాపకుడు స్వర్గీయ భోగరాజు పట్టాభిరామయ్య జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని ఆంధ్రా బ్యాంకు జోనల్ ఆఫీసులో ఈనెల 24వ తేదీన రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.

ఈ జోనల్ బ్యాంకు కార్యాలయ సిబ్బంది స్వచ్ఛందంగా రక్తాన్ని దానం చేశారు.

ఈబ్యాంకు డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ జి.మాలకొండారెడ్డి, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీ పి.ప్రభద్రరావు వ్యక్తిగతంగా ఈ శిబిరం వర్తమానేశించారు.

మెదక్ డిస్టిలరీ కర్మాగారం నవంబర్‌లో పూర్తి

మెదక్, నవంబర్ 25:(నవవార్త)
మెదక్ పట్టణానికి సుమారు 4 కిలోమీటర్ల దూరంలో నిర్మాణంలో వున్న డిస్టిలరీ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తవుతున్నట్లు ఎన్.ఎస్.ఎఫ్ జనరల్ మేనేజర్ శ్రీ వెంకటేశ్వరరావు తెలిపారు. గత సంవత్సరం డిసెంబర్‌లో 30న రాష్ట్ర ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి నిర్మాణానికి పునాదిరాయి వేశారు. కాగా జనవరి నెల నుండి ప్రారంభమైన డిస్టిలరీ నిర్మాణం ఇప్పటికీ దాదాపు 90 శాతం పూర్తయింది. సమృద్ధి నిధులకు తోడు అధికారులు అమిత శ్రద్ధ వహించడంతో యూనిట్ నిర్మాణం త్వరితగతిన జరుగుతుంది. మిషనరీ ఏర్పాటుతోపాటు కూలింగ్ బాయిలర్లు, స్టోరేజి, ట్యాంకర్లను అమర్చారు. కార్యాలయ భవన నిర్మాణం పూర్తయింది. పైప్‌లైన్ నిర్మాణం పూర్తి కావలసివుంది. డిస్టిలరీ ఫ్యాక్టరీకి విద్యుత్ సరఫరా నిమిత్తం 400 కిలోవాట్ల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు కావలసివుంది. విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ కార్యాలయాన్ని ఇటీవలే మెదక్‌లో ప్రారంభించినందున త్వరలోనే పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసే అవకాశముందని ఆయన అన్నారు. అయితే డిస్టిలరీ యూనిట్‌కు అవసరమయ్యే కాలుష్యనివారణ యంత్రం ఏర్పాటులోనే ఆలస్యం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ యంత్రం ఫిలిప్పీన్స్‌నుంచి దిగుమతి చేసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. డిస్టిలరీ నుంచి వెలువడే కాలుష్యం అతి ప్రమాదకరమైనందున ఇ.టి.పి తప్పనిసరి అని ఆయన చెప్పారు. అన్ని ఏర్పాట్లతో డిసెంబర్ నెలాఖరుకల్లా డిస్టిలరీ యూనిట్‌ను ప్రారంభిస్తామని ఆయన చెప్పారు. ప్రస్తుతం మెదక్‌లో ఏర్పాటు చేస్తున్న డిస్టిలరీ యూనిట్ 120 టన్నుల మొలాసిస్‌ను ఒక రోజులో వినియోగించగలదని చెప్పారు. అయితే స్థానిక ఎన్.ఎస్.ఎఫ్. యూనిట్‌లో ప్రతి ఏడూ క్రషింగ్ సీజన్‌లో 8 వేల టన్నుల మొలాసిస్ మాత్రమే ఉత్పత్తి పెంపుదలకు తోడు రాష్ట్రవ్యాప్తంగా మొలాసిస్ ఉత్పత్తిపై డిస్టిలరీ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని ఆయన అన్నారు. మొలాసిస్ పరిమాణంలో నాలుగోవంతు ఆల్కాహాల్‌ను డిస్టిలేషన్ ద్వారా పొందవచ్చునని ఎన్.ఎస్.ఎఫ్ జనరల్ మేనేజర్ తెలిపారు.



ఆలేరు తాలూకాచౌకదుకాణాల డీలర్ల సంఘం అధ్యక్షుడు శ్రీ సంగిమల్లయ్య

ఆలేరుతాలూకా చౌకదుకాణాల డీలర్ల సంఘం

ఆలేరు,నవంబరు 25:
ఆలేరు తాలూకా ప్రభుత్వ చౌక దుకాణాల డీలర్ల సంఘానికి అధ్యక్షులుగా శ్రీ సంగిమల్లయ్య, (కొలనుపాక) ఉపాధ్యక్షులుగా శ్రీ దుంబాల ప్రతాపరెడ్డి, (దుది వెంకటాపురం). శ్రీ వేముల రవీందర్, (యాదగిరిపల్లె) కార్యదర్శిగా శ్రీ తిపిరిశెట్టి వెంకటయ్య, (సోమవారం) సహాయ కార్యదర్శిగా శ్రీ ఎస్. బిక్షపతి, (మందనపల్లి) కోశాధికారి శ్రీ నముద్రాల బిక్షపతి, (ఆలేరు) కార్యనిర్వాహక సభ్యులుగా శ్రీ కె. రాధాకృష్ణ, శ్రీ బి. నర్సయ్య, శ్రీ పి. శ్రీనివాసగౌడ్, శ్రీ ఎన్. వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు.

సమస్యలుపరిష్కరించకపోతే ఆందోళన తప్పదు

నిర్మల్, నవంబర్ 25:
రాష్ట్రంలో ఉన్న చెరువులను, కుంటలను, రిజర్వాయర్లను ఇతర నీటి వనరులను తిరిగి మత్స్యశాఖ పరిధిలోనికి తీసుకువచ్చి మత్స్యసహకార సంఘాలకు దీర్ఘకాలిక లీజుకు ఇవ్వాలని ప్రభుత్వానికి రాష్ట్ర సమితి తరఫున వినతిపత్రం ఇచ్చినట్లు ఆదిలాబాద్ జిల్లా మత్స్యపారిశ్రామికుల కార్యాచరణ సమితి తెలిపింది. ప్రస్తుతమున్న లీజు విధానంపై పంచాయతి అధికారులు 'స్టే ఆర్డర్' ఇచ్చారు. ఈ స్టే ఆర్డర్‌తో మత్స్య కార్మికుల వృత్తి పూర్తిగా స్తంభించిపోయింది. రాష్ట్రంలో వున్న మత్స్యకార్మికులు ఈనెల 2న సమావేశమై వివిధ సమస్యల గురించి చర్చించి తీర్మానం చేశారు. తీర్మానాలపై ముఖ్యమంత్రి స్పందించి మత్స్య పారిశ్రామికుల కార్యాచరణ సమితి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులతో, మత్స్యశాఖ డైరెక్టర్ చర్చలు జరుపుటకు అనుమతి ఇచ్చి, చర్చలద్వారా జరిగిన తీర్మానాలను మంత్రివర్గ సబ్ కమిటీకి అప్పగించారు. నవంబర్ 6న మంత్రివర్గ సబ్‌కమిటీ సభ్యులు మహ్మద్ షబ్బీర్ సుభాష్‌చందర్‌బోస్, బాపిరాజు చర్చలు, సమస్యలు విని 15 లోపల సమస్యలు పరిష్కరిస్తామని మంత్రివర్యులు హామీ ఇచ్చారు. నవంబర్ 17న మంత్రివర్గ సమావేశం ఏర్పడినప్పటికీ మా సమస్యపట్ల సమావేశంలో ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవటంవలన మా రాష్ట్ర సమితి సమావేశమై నిరసన తెలుపుతూ, వెంటనే నిర్ణయం గైకొనాలని ముఖ్యమంత్రిని సభకోరింది. లేనియెడల దశలవారీగా ఆందోళన కార్యక్రమం చేపట్టగలమని సభ ప్రభుత్వానికి హెచ్చరించినది. రాష్ట్ర సమితి నిర్ణయాలమేరకు నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఈనెల 18న జిల్లా సదస్సులు జరుపుకున్నట్లు తెలిపారు.

ఆదిలాబాద్ జిల్లా సదస్సు నిర్మల్‌లోని 'విష్ణుప్రియ' హోటల్లో జిల్లా సమితి అధ్యక్షులు మసూర్ పటేల్పావ్ అధ్యక్షతన జరిగినది. ఈ సదస్సుకు ముఖ్యఅతిథులుగా రాష్ట్ర మత్స్యకార్మిక కార్యాచరణ సమితి అధ్యక్షులు కాపర్తి కృష్ణా, ఉపాధ్యక్షులు చోడ ఎల్లయ్య, కార్యదర్శి మల్లయ్య హాజరైనారు.

జిల్లాలో వున్న చెరువులు, కుంటలు, వివిధ శాఖల పరిధిక్రింద ఉన్న చెరువులు అన్ని మత్స్యశాఖ అధీనికి తీసుకొచ్చి మత్స్యశాఖద్వారా దీర్ఘకాలిక లీజుపై సహకార సంఘాలకు ఇవ్వాలని అని ప్రభుత్వాన్ని కోరుతూ ఏకగ్రీవ తీర్మానం ఆమోదించడమైనది.

శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో మత్స్యకారులు చేపలు పట్టుటకు లైసెన్స్ విధానం ప్రవేశపెట్టాలని కోరింది.

లీజు కాలపరిమితి 30-6-90లో పూర్తయినప్పటికీ ప్రభుత్వం నేటి వరకు నిర్ణయం తీసుకోకపోవడంతో మత్స్యకారులు అనేక ఇబ్బందులు ఎదురుకుంటున్నారని, దీనిపై ముఖ్యమంత్రి తక్షణమే నిర్ణయం గైకొనాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తూ ఆలస్యం చేస్తే ఆందోళన కార్యక్రమం చేపట్టగలమని రాష్ట్ర మత్స్యపారిశ్రామికుల కార్యాచరణ సమితి హెచ్చరించింది.

రక్తంచిమ్మినా, ప్రాణాలుపోయినా ఉద్యమం ఆగదు

రామగుండం, నవంబరు 25:
ఎన్ని ఆటంకాలు ఎదురైనా ఎంత రక్తం చిమ్మినా, ఎన్ని ప్రాణాలుపోయినా జనరక్షణ సంస్థ దోపిడి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడుతూనే వుంటుందని జనరక్షణ సంస్థ గోదావరిఖని పట్టణ అర్గనైజర్ శ్రీ విజయ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఇటీవల పోలీసు ఎన్‌కౌంటర్‌లో తమ కార్యకర్త శ్రీ చందర్ ఎలియాస్ మోహన్ మరణించడంతో సింగరేణి కార్మిక సంస్థ జనరక్షణను పెచ్చరించడంతో జనరక్షణ కార్యకలాపాలు తగ్గాయనుకొని లంపెన్ మురాలు మళ్ళీ విజృంభించాయని పాఠశాలవద్ద, ట్యూషన్ల వద్ద అడ్డాలు వేసి అటువెళ్ళే విద్యార్థినుల వేధించడాలు పెరిగాయని, లంపెన్ గుండాలు తమ వైఖరి మార్చుకోవాలని ఆ ప్రకటనలో హెచ్చరించారు.

రామగుండం మండల విద్యాధికారి సక్రమంగా ఆఫీసుకు రాకుండా, పాఠశాలల ఇన్‌స్పెక్షన్ పేరుతో ఇంట్లోనే ఉంటున్నాడని, విద్యార్థులు సంతకాలకోసం దూర ప్రాంతాలనుండి వచ్చి తిరిగిపోవాల్సివస్తుందని, ప్రైవేట్ పాఠశాలలవద్ద లంచాలు గుంజుతున్నాడని, ఇకనైనా తమ వైఖరి మార్చుకొని తమ పదవిని సద్వినియోగపరచుకోవాలని మండల విద్యాధికారికి తెలిపారు.

స్థానిక గోదావరిఖని డి.ఎస్.పి జనరక్షణను పాతమారుస్తానని శపథం చేశాడని, మాది దోపిడీ సంస్థ అని ప్రకటనలు చేస్తున్నాడని, పాడికానిస్టేబుల్ మొదలు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వరకు లంచాలు ఇవ్వనిదే కేసులు రాయని పోలీసులది దోపిడికదా! పైగా జనరక్షణయే దోపిడీ సంస్థ అని ప్రకటించడం శోచనీయమని పోలీసు డిపార్టుమెంటులో దోపిడీని నిర్మూలిస్తే ప్రజలకెంతో మేలు చేసిన వారు అవుతారని ఆయన డి.ఎస్.పికి సూచించారు.

గత రెండు నెలల క్రితం విజయవాడ నుండి వచ్చిన ఒక అమ్మాయిని పేడ్ కానిస్టేబుల్ శ్రీ యాకూబ్ మాయ చేశాడని ప్రకటన చేస్తే అది తప్పని ప్రకటించిన పోలీసులు ఇందిరానగర్‌లో ఒక మహిళపై అత్యాచారానికి పాల్పడ్డాడని ఇప్పుడేమంటారని ప్రజలకు పోలీసు సమాధానం చెప్పకుంటారని శ్రీ విజయ్ ప్రశ్నించారు.

ఎన్ని అడ్డంకులు వచ్చినప్పటికీ, ఎన్ని ప్రాణాలు పోయినా తమ సంస్థ కార్యకలాపాలు ఆగవని శ్రీ విజయ్ ఆ ప్రకటనలో గుండాలను, పోలీసులను హెచ్చరించారు.

జనరక్షణసంస్థ

అస్సామ్‌ఎన్నికలకు కేంద్రం అనుమతి?

గౌహతి, నవంబరు 25:
అస్సామ్ అసెంబ్లీ ఎన్నికల గురించి కేంద్రం, ఆదివారంనాడు ఒక నిర్ణయం తీసుకుంటుందని, అస్సామ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రఫుల్లకుమార్ మహంతా తెలిపారు.

ప్రధాని శ్రీ చంద్రశేఖర్ మార్జివుల నుండి రాగానే తుది నిర్ణయం తీసుకుంటామని, ఉపప్రధాని శ్రీ దేవీలాల్, హోమ్‌శాఖ సహాయమంత్రి శ్రీ సుబోధ్‌కాంత్ సహాయ్ తనకు చెప్పినట్లు శ్రీ మహంతా పత్రికలవారి సమావేశంలో వెల్లడించారు. ఎన్నికలను నిర్వహించేందుకు సన్నాహాలు పూర్తి అయ్యాయని, ఇక కేంద్రం అనుమతికై వేచివున్నామని ఆయన అన్నారు.

పాలకపార్టీ అస్సామ్ గణ పరిషత్ తప్పించి, అన్ని రాజకీయపార్టీలు ఎన్నికలను తిరస్కరిస్తున్నాయి. రాష్ట్రంలో నెలకొనివున్న సంక్షోభ పరిస్థితుల దృష్ట్యా ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికలకు విముఖత చూపుతున్నాయి. కేవలం, కాంగ్రెస్(ఐ) మాత్రమే రాష్ట్రంలో రాష్ట్రపతిపాలన విధించాలని కోరుతోంది.

రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడడంలో పాలకపార్టీ విఫలమైందని అస్సామ్ పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ హితేశ్వర్ సైకియా ఆరోపించారు.

స్కూటర్‌తో బస్సు ఢీ: ఒకనికి గాయాలు

విజయవాడ, నవంబరు 25:
స్థానిక గాంధీనగర్‌లో శనివారం ఉదయం ఒక బస్సు స్కూటర్‌ను ఢీకొన్న సంఘటనలో శ్రీ వై. కృష్ణమూర్తి (50) అనే వ్యక్తి తీవ్రంగా గాయపడి స్పృహకోల్పోయారు.

నత్యనారాయణపురం రైల్వే కాలనీ నుండి హౌసింగ్‌బోర్డు కాలనీకి వెళ్తున్న 14-ఏ సిటీబస్సు ఉదయం 11-15 గంటలకు రామారావు వీధి, జ్ఞానవల్లి వారి వీధి కూడలిలో ఒక స్కూటర్‌ను ఢీకొంది. ఈ సంఘటనలో గాయపడిన శ్రీ కృష్ణమూర్తి స్కూటర్ వెనుక కూర్చున్నారనీ, ఆయన కుమారుడు నడుపుతున్నారని తెలుస్తోంది. ఆ స్కూటర్‌కు ఇంకా నెంబరు కూడా రాలేదు. స్పృహకోల్పోయిన శ్రీ కృష్ణమూర్తిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

నక్సల్స్‌చెరనుంచివిడుదలైన అధికారులుపోలీసుచెరకితరలింపు

మెదక్, నవంబర్ 25:(నవవార్త)
కిడ్నాప్‌కు గురై నాలుగు రాత్రులు గడిపిన అధికారులను 14 గంటల పాటు పోలీసులు రామాయంపేట రహదారి బంగ్లాలో విచారణకోసం గురువారంనాడు నిర్బంధించారు. స్థానిక విలేకరులదౌత్యంతో కిడ్నాప్‌కు గురైన అధికారులు నక్సల్స్ చెరనుంచి విడుదలయ్యారు. అయితే ఏ విలేకరి ఎక్కువగా మాట్లాడారో తెల్పమనీ, ఎవరికి వారితో ఎక్కువ పరిచయాలు ఉన్నాయో చెప్పాలని పోలీసులు అధికారులను ప్రశ్నించినట్లు తెలిసింది. విలేకరులు కిడ్నాప్‌కు గురైన అధికారులను విడిపించి మురళీధర్, హరికిషన్‌లను గురువారం ఐదుగంటలకు పోలీసులకు అప్పగించారు. దాంతో వారు నిర్బంధించారు. ఈ నిర్బంధంలో మెదక్ డి.ఎస్.పి వాసుదేవరెడ్డి సి.ఐ సందీప్‌వాడ్ వారిని పలురకాల ప్రశ్నలతో ఒక్కొక్కరిని విడివిడిగా ఇంటరాగేషన్ చేశారని తెలిసింది. విడుదలై వచ్చిన ఉద్యోగులను వారి ఇండ్లకు చేర్చి వారి భార్యా పిల్లలు బంధువులతో కలిసి రామాయంపేట పోలీసులు నిరాకరించారు. దీనితో వారి బంధువులు, స్నేహితులు, అధికారులు అందరూ ఉదయంనుండి ఐ.బి చుట్టు ముట్టు కూర్చున్నారు. వీరేగాక జిల్లా లనుండి వచ్చిన పలు ఉద్యోగులుకూడా వారితో కలువటానికి ఐ.బి చుట్టు వుండిపోయారు. కాగా ఉదయంపూట ఎం.డి.ఓ మురళీధర్‌ను స్థానిక ఎస్.ఐ శ్రీ సత్యయ్య పోలీసు జీపులో వారి ఇంటికి తీసుకొనిపోయి ఒక పదిహేను నిమిషాల తరువాత ఐ.బికి చేర్చారు. మంజీరా గ్రామీణ బ్యాంకు అధికారి హరికిషన్ మాత్రం నిజాంపేటలో నక్సలైట్లు విడుదల అనంతరం విలేకరుల సమక్షంలో ఐదు నిమిషాలు తన కుటుంబసభ్యులతో మాట్లాడిన అనంతరం ఐ.బికి వచ్చారు. ఈ ఇంటరాగేషన్ నెపంతో 14 గంటల పాటు పోలీసులు అధికారులను కదలనివ్వకపోవటంతో కిడ్నాప్‌కు గురైన వారితో పాటే వారి బంధువులు తీవ్ర మానసిక క్షోభకు గురైనారు. నక్సల్స్ చెరలో నమయాయిన బోజనం అందిన అధికారులకు, పోలీసుల విచారణలో మాత్రం పస్తుతప్పలేదు.

ఇమ్యునైజేషన్ కార్యక్రమంఅమలు

హైదరాబాద్, నవంబర్ 25:
భారత ప్రభుత్వం, యునిసెఫ్ నిర్దేశించిన ప్రకారం గర్భిణులకు, పిల్లలకు ప్రమాదకర వ్యాధులనుంచి కాపాడడానికి ముందు జాగ్రత్తగా ఇమ్యునైజేషన్ కార్యక్రమం డిసెంబర్ ఆఖరులోగా అమలుపరచాలని నిర్ణయించినట్లు కుటుంబ సంక్షేమ డైరెక్టర్ ప్రకటించారు. రోటరీక్లబ్, లయన్స్‌క్లబ్‌వంటి స్వచ్ఛందసంస్థలు కూడా సహకరిస్తున్నాయి. అడిషనల్ డైరెక్టర్ శ్రీ వినయ్‌బాబు వివిధ సంస్థల కృషిని సమన్వయపరుస్తున్నారు. డి.ఎం.ఒ.లకు అవసరమయిన సాధనసామగ్రి, మందులు సప్లై చేశారు.

5వేలఓపెన్‌పోర్ట్‌సర్జరీలు చేసిన డా.గిరినాథ్ నగరానికిరాక

హైదరాబాద్, నవంబర్ 25:
మద్రాసులోని అపోలో ఆసుపత్రి కార్డియోవాస్కులర్ సర్జన్ శ్రీ ఎం.ఆర్. గిరినాథ్ ఆయన బృందం హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రిలో యీనెల 23 నుంచి 27 వరకు, డిసెంబర్ 24 నుంచి జనవరి 5 వరకు, ఫిబ్రవరి 21 నుంచి 25 వరకు రోగులను పరీక్షించి సలహాలిస్తారు. శస్త్రచికిత్సలు నిర్వహిస్తారు. శ్రీ గిరినాథ్ 5 వేల ఓపెన్ హార్ట్ సర్జరీలు నిర్వహించారు. 98.7 శాతం కేసులలో విజయం సాధించారు.

రోడ్లప్రక్కనభవననిర్మాణ సామగ్రి:ఎం.సి.హెచ్ హెచ్చరిక

హైదరాబాద్,

...పవిత్రత్వీయం ...ఉచారివ్యవస్థరద్దు

బ్రస్సెల్స్, నవంబరు 25: ...రంలో ప్రచ్ఛన్నయుద్ధం ప్రమాదం ...దున కమ్యూనిస్టుదేశాలకు వ్యతి ...నిర్వాలుచేసిన సూత్రదారా ఏలా ...రద్దుచేయాలని స్పీల్జ్లాండ్, బెల్జి ...లు నిర్ణయించాయి. ...అనే చేరుగల రహస్యబృందాన్ని ...న్నట్లు స్పీస్ ప్రభుత్వం ప్రక ...ని. "యూరప్‌దేశాలతో కలసి కమ్యూ ...శాలకు వ్యతిరేకంగా రూపొందిం ...సెక్రెట్ సెల్"ను ఎత్తివేస్తున్నట్లు ...ంత్రధాని విల్‌ఫ్రెడ్ మార్టెన్స్ తెలి ...

...మంత్రివర్గం సమావేశానంతరం ...తో మాట్లాడుతూ 1982నుంచి ...లోవున్న నిబంధనలను ఉపసంహరి ...న్నట్లు మార్టెన్స్ చెప్పారు.

గెరిల్లాల ...డవపై దాడి

...దాన

...రిటుట్, నవంబర్ 25: ...సాన్ తీరంలో ఇజ్రాయిలీ గస్ ...గెరిల్లాలు ప్రయోగిస్తున్న ఒక ...టీ జనరల్ ...ముంచివేసింది. ఇజ్రాయిల్ ...గాండారెడ్డి ...ప్రాంతంపై దాడి జరిపేందుకు ...జర్ శ్రీ ...గెరిల్లాలలో అయిదుగురు మర ...ం ఈ శ్రీ ...పడులో ఎంతమంది గెరిల్లాలు ...తీలేదు. ఈ సంఘటనపై ...లేకంగా ఎటువంటి సమాచారం ...లేదు. అయితే మిలిటరీ అధికారులు ...కార్యదర్శి ...పరిశోధన జరుపుతున్నట్లు ...ఇజ్రాయిల్‌లో దాడి జరిపే ...వులు, కుట్ ...ల్లాలు పడవలో వస్తున్నట్లు ...ధ ఉన్న ...సంస్థలు పేర్కొన్నాయి.

...ట్టపర్తిలో ...న్నదానం

...శాఖ అధి ...ద్వారా ...నవంబరు 25:(నవార్త) ...మైనది. ...ని భగవాన్ శ్రీ సత్యసా ...జన్మదినోత్సవ వేడుకలు ...ట్టులో మత ...నుండి వైభవోపేతంగా ...లైసెన్స్ విధా ...తు.

...ంగా ఈ నెల 18న పుట్ట ...6-90లో ...రు 10 వేల మందికి ...నేటి ...20 వేల మందికిపైగా ...తో మత్తు ...క్రమాలు జరిగాయి. ఈ ...ఎదురుకుం ...శ్రీ బాలా స్వయంగా ...ఖ్యమంత్రి ...ని ప్రభుత్వాన్ని ...శ్రీ బాలాగారి అధ్య ...పేస్తే ఆందోళన ...త్సవం జరిగింది. శ్రీ ...రాత్రి మత్తు ...మి రథోత్సవం పుట్టపర్తి ...నమితి ...నుండి ప్రశాంత నిలయం ...గా జరిగింది. ఈ ఉత్సవ

గవర్నర్తేరులకు ...ణ కల్పించాలి

...గుంటూరు, నవంబరు 25: (నవ ...) : మూతపడుబిన స్థానిక ఇండ ...లో కళాశాలను వెంటనే తెరిపించా ...అగ్రవర్ణేతర విద్యార్థులకు రక్షణ ...వాలని, కులంపేరుతో దూషిం ...దూరాల్ సి.ఎ. శ్రీ చక్రపాణికై ...తీసుకోవాలని నమస్యకు బాధ్యులైన ...సమాన్యం లెక్చరర్లను సస్పెండు ...వాలని, కత్తులు, చైన్‌లతో వీరవి ...చేసినవారిని అరెస్టుచేయాలని అ ...గవర్నర్ ...శాల విద్యార్థుల కార్యాచరణ కమిటీ ...పాల్గొన్నవర్ ...శ్రీ దానవీరప్రసాద్, దళిత ...లకు ...వ్యక్తి నమాన్య జిల్లా కన్వీనర్ శ్రీ ...శ్యాంప్రసాద్, పి.డి.ఎస్.యు. ...విజయ ...కార్యదర్శి శ్రీ కె. కృష్ణ, ...ఎస్ విద్యార్థి నంమ జిల్లా అధ్య ...శ్రీ మన్నవ హరిప్రసాద్, కన్వీనర్ ...మద్దిశెట్టి మోహనరావు, దళితనబ ...కులు శ్రీ ఏ.వై. ప్రభుదాస్, ...జిక విప్లవ నమాన్య నాయకులు ...కె. వివయ్‌కుమార్, లీలాకుమార్ ...ండ్ చేశారు.

...అగ్రకులంలో కూడా ఒక కులం ...ర్థులు మిగిలిన వారిపై దాడి చేస్తు ...న్నారు. క్యాంటీన్‌లో ఇతర ఏ ...లను కూర్చోనీయడంలేదన్నారు. ...రు 25 లెక్చరర్లు కొందరు ఆ కుల విద్యా ...పించుకుం ...మర్షణ జరుగుతుందని ముందుగా ...వెనకు ...వెలుగులో ...నా ప్రిన్సిపాల్ ఎలాంటి చర్య ...వ్యక్తి ...లేదని అన్నారు.

...యూజమాన్యాలచేతిలో ...పాత్రికేయుల దోపిడీ

...ను తిసు ...న్యూఢిల్లీ, నవంబరు 25: ...మోసం ...యాజమాన్యాలు పాత్రికే ...యత్నించగా ...స్ట్రేట్ ...దోపిడీ చేయడంతోపాటు వారి ...స్వాతంత్ర్యాన్ని కూడా హరిం ...న్నాయని నేషనల్ యూనియన్ ...ఏతో ...జర్నలిస్ట్స్ (ఎన్.యు.జె.) విమ ...ది.

...లు ...లిజం వృత్తికాదు వ్యావృత్తి అని, ...ంబర్ 25 ...కర్మాండెంట్లుగా పనిచే ...యూనియన్ ...ర్నలిస్టులచేత బలవం ...ంబర్ 3 ...రాయించుకుంటూ యాజమా ...షన్ అధి ...దోపిడీ ...స్తున్నాయని సీనియర్ ...కమిషనర్ ...శ్రీ జిందర్ ప్రభు విమ ...సిబ్బందిగా. 'కర్మాన్స్ ఆఫ్ వర్కింగ్ ...9న చర్చలు ...స్ట్రీ' అనే ...అంశంమీద అంతర్జా ...సేశారు. కార్మికసంస్థ ...జనీవాలో ఏర్పాటుచే ...సమితి 3న ...సమావేశానికి హాజరైన ...మువుతుంది. ప్రభు అక్ ...ఈ విషయాన్ని

గోర్బీ ఒప్పందానికి చుక్కెదురు

మాస్కో, నవంబర్ 25: 15 సోవియట్ రిపబ్లిక్‌లకు దేశ రక్షణ తప్ప తక్కిన అన్ని వ్యవహారాలపై అజ్మా యిషీనిస్తూ అధ్యక్షుడు శ్రీ మిహాయిల్ గోర్బచేవ్ ఒక ముసాయిదా ఒప్పందాన్ని రూపొందించారు. అయితే సోవియట్ యూనియన్‌లోని సగం రిపబ్లిక్‌లు దానిని తిరస్కరించాయి.

28.5 కోట్ల జనాభావున్న సోవియట్ యూనియన్ శీఘ్రగతిని విరిపోకుండా మారేందుకు శ్రీ గోర్బచేవ్ రూ "ముసాయిదా యూనియన్ ఒప్పందాన్ని" రూపొందించారు. జాతి కలహాల నివారణకు, ఆర్థిక సంస్కరణలకు అవరోధం కలిగించే అధికార విచ్ఛిత్తి నివారణకు, ఆహార వినిమయ నరుకుల కొరత నివారణకు కూడా రూ ముసాయిదా ఒప్పందం ఉద్దేశించబడింది.

శ్రీ గోర్బచేవ్, ఫెడరేషన్ కౌన్సిల్‌లోని ఇతర సభ్యులు ఈ ఒప్పందాన్ని రూపొందించారు. "యూనియన్ ఆఫ్ సోవియట్ సోషలిస్టు రిపబ్లిక్స్" అనే సోవియట్ పేరును "యూనియన్ ఆఫ్ సావరిన్ సోవియట్ రిపబ్లిక్స్"గా ఈ ముసాయిదా ఒప్పందంలో మార్చారు. రిపబ్లిక్‌ల యూనియన్ స్వయంప్రతిపత్తిగల దని పేర్కొంది. అయితే యూనియన్‌లో చేరడాన్ని నిర్ణయించేది పోల్స్ లేక లెజిస్లేటర్లా అన్నది ఇందులో స్పష్టంగా గుర్తించలేదు. ప్రతి రిపబ్లిక్ ఒక సార్వభౌమాధికారంగల రాష్ట్రంగా వుంటుంది. తన భూభాగంపై పూర్తి అధికారాలు కలిగివుంటుంది. సోవియట్ యూనియన్‌ను నర్వం సమాధికారం గల ఫెడరల్ రాజ్యంగా ఉంటుందని ఒప్పందం పేర్కొంది.

రూ ఒప్పందం ముసాయిదా సోవియట్ యూనియన్ శాసనసభలకు, 15 రిపబ్లిక్‌ల చట్టసభలకు ఆమోదార్హం సంపారు. అయితే 15 రిపబ్లిక్‌లు దీనిని ఆమోదించేట్లుగాలేవు. రూ రిపబ్లిక్‌లపై శ్రీ గోర్బచేవ్ అధికారం నానాటికి క్షీణిస్తోంది. బాల్టిక్ రాష్ట్రాలేగాకుండా చాలా రిపబ్లిక్‌లు రూ ఒప్పందంపై సంతకాలు చేయవని లిథువేనియా అధ్యక్షులు శ్రీ విటాూతాస్‌లాండ్స్‌బెర్గిస్ అన్నారు. మాస్కోనుండి విడిపోవాలనే రిపబ్లిక్‌లలో లిథువేనియా అగ్రస్థానంలో వుంది.

అర్మేనియా, యూక్రెయిన్ జార్జియా, ఎస్తోనియా, లాటివియా, లిథువేనియా రిపబ్లిక్‌లు యూనియన్ ఒప్పందంపై సంతకాలు చేయబోమని స్పష్టం చేశాయి. కిర్గిజియా తప్ప తక్కిన రిపబ్లిక్‌లు కూడా రూ ఒప్పందానికి ఒప్పుకుంటాయనేది అనుమానాస్పదమే.

పోతే చాలా రిపబ్లిక్‌లు క్రెమ్లిన్‌ను నిర్లక్ష్యం చేసి పరిపూర్ణం వాణిజ్య, సాంస్కృతిక, రాజకీయ ఒప్పందాలు చేసుకుంటున్నాయి.

గోర్బి రూపొందించిన "యూనియన్ ఒప్పందం" క్రెమ్లిన్‌కు రక్షణ, సరిహద్దుల విషయంలో పూర్తి అధికారాలు ఇస్తుంది. ఆర్థికాభివృద్ధి, అంతరిక్ష పరిశోధన, రవాణా, ఇంధన విషయాలలో రిపబ్లిక్‌లతో కలిసి సమిష్టి ఆధ్వర్యం నెరపాలంటుంది. సోవియట్ రుబుల్‌స్థానే స్వంత కరెన్సీలను ప్రవేశపెట్టాలనే రిపబ్లిక్‌ల కోర్కెలను ఖండిస్తుంది. ఒకే కరెన్సీ ఆధారంగా ద్రవ్య విధానాన్ని రూపొందించడంలో రిపబ్లిక్‌లతో కలిసి పనిచేస్తుందని తెలియజేసింది. భూమి, సహజవనరుల రిపబ్లిక్‌లకే ఉంటాయని స్పష్టం చేసింది.

వివరాలు చెబితే చిక్కులుండవు

న్యూఢిల్లీ, నవంబర్ 25: జనాభా లెక్కలు సేకరించే విధానం గురించి ప్రజలు క్షుణ్ణంగా అర్థం చేసుకునేట్లు దేశవ్యాప్తంగా ప్రకటనలు ఇచ్చేందుకు జనాభా లెక్కల సేకరణ సంస్థ ముందుకు రాబోతోంది. కుటుంబానుండి సేకరించిన జనాభా సంఖ్యాపోపాలు వారి ఆర్థిక పరిస్థితులు, (ఆదాయు, వ్యయాలు)ను తెలుసుకున్న సేకరణదారులు (ఎన్యుమరేటర్లు) ఆ కుటుంబాలకు వ్యతిరేకంగా ఎలాంటి చట్టాలకు ఆధారంగా వుండేందుకు ప్రయత్నించరనేది ముఖ్యంగా తెలియజేస్తారు.

ఇంతవరకు పూర్తయిన జనాభా లెక్కలసేకరణనుబట్టి ఆ సేకరణలోని సాధక బాధకాలను పునఃపరిశీలిస్తూ సమగ్ర ప్రకటనలు చేయనున్నారు. ఈ ప్రకటనల కార్యక్రమం వచ్చే ఫిబ్రవరి 9 నుండి 28వ తేదీ వరకు జరుగుతుందనీ జనాభాలెక్కల సేకరణ సంస్థ డైరెక్టర్ శ్రీ ఆర్.కె.గోస్వామి తెలియజేశారు.

ప్రజలు వారి ఆర్థిక పరిస్థితులగురించి సమాచారం ఇవ్వడానికి వెనుకాడుతున్నారని, సేకరణదారులపై, ఆ పద్ధతులపై అపనమ్మకం కలిగివుంటున్నారని తమ ఆదాయాలు వెల్లడిస్తే ఎలాంటి చిక్కులువస్తాయోనని భయపడుతున్నారని శ్రీ గోస్వామి అన్నారు.

జనాభా లెక్కలు, ఆర్థికస్థితిగతులు సేకరించడమనేది మున్నితమైనచర్య అని, కుటుంబాలవారి ఆదాయ సమాచారాన్ని వారికి వ్యతిరేకంగా చట్టానికి అప్పగించడం జరగదని, జనాభా సేకరణ చట్టానికి అలాంటి చర్య వ్యతిరేకమని ఆయన అన్నారు.

తమ సంస్థ ఇప్పటికే ప్రకటనలు జారీ చేసిందని సేకరణదారులకు, వ్యక్తులు, కుటుంబాలవారు సహకరించి, తమ వివరాలను అందజేయాలని, సేకరణదారులపై ఎలాంటి అనుమానాలు పెట్టుకోవద్దని తెలియజేస్తున్నారు. ఎన్యూమరేటర్లకు ప్రజలు తమ వివరాలు అందించడంలో చాలా అనుమానాలు వ్యక్తం చేసినట్లు ఇంతకుముందు జరిపిన సర్వేలో వెల్లడయింది.

విద్యాసంస్థలలో విద్యార్థివిద్యార్థులను ఆ సంస్థల నిర్వాహకులు జనాభా లెక్కల సేకరణ గురించి క్షుణ్ణంగా తెలియజేస్తుందాలి. పత్రికలలో జనాభా లెక్కల సేకరణ గురించి ప్రకటనలు ఇవ్వడం, స్లైడులు, డాక్యుమెంటరీలు చూపించడం, రేడియో, టి.వి.లలో ప్రకటనలు ఇవ్వడం సంస్థ భారీ ఎత్తున చేపడుతుంది. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు అర్థమయ్యే విధంగా డాక్యుమెంటరీ చిత్రాలను పంచాయితీ సంస్థలు చూపిస్తాయి.

ఎన్యుమరేటర్లు, ఒకసారి ఒక ఇంటికి వెళ్లి సేకరించిన వివరాలు వది సంవత్సరాలవరకూ ఎంతో ప్రాముఖ్యత కలిగివుంటాయి. పదేపదే సేకరించడం కష్టమైనదని, అందుకే ప్రజలు ఎన్యుమరేటర్లకు పూర్తిగా సహకరించాలని శ్రీ గోస్వామి కోరారు.

ఫిబ్రవరిలో చేపట్టే సేకరణ కార్యక్రమంలో 20 లక్షల మంది ఎన్యుమరేటర్లు పాల్గొంటారని, ఈసారి మహిళా ఎన్యుమరేటర్లు వుండరని ఆయన తెలియచేశారు.

వ్యభిచారంకోసం నేపాల్ బాలికలు

హైదరాబాదు, నవంబరు 25: నేపాల్ పశ్చిమ ప్రాంతాలనుంచి ప్రతి ఏటా పదులసంఖ్యలో ముక్కుపచ్చలారని మైనర్ బాలికల్ని వ్యభిచారంకోసం కొనుగోలుచేసి భారతదేశం తీసుకువస్తున్నారని శ్రీ ...గటియా పేర్కొన్నారు.

ఎవరో ఒకరు 'వివాహం' చేసుకుని వీరిని తీసుకువచ్చి బొంబాయి, ఢిల్లీలోని వ్యభిచార గృహాలకు విక్రయిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కార్మికశాఖాలోని బాలల విభాగానికి చెందిన శ్రీ గటియా పత్రికా విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ ఈ విషయం వెల్లడించారు.

60 వేల మంది మైనర్ బాలికల్ని వ్యభిచారంకోసం భారతదేశంలోని వ్యభిచార గృహాలకు విక్రయించారని ఆయన తెలిపారు.

బంగ్లాదేశ్ నుంచి మైనర్ బాలికల్ని ఢిల్లీమీదుగా పాకిస్తాన్ తీసుకుపోయి బలవంతంగా వ్యభిచార వృత్తిలోనికి దించుతున్నారని శ్రీ గటియా వెల్లడించారు. ప్రతిఏటా 2వేల మంది మైనర్ బాలికల్ని బంగ్లాదేశ్ నుంచి పాకిస్తాన్‌కు తీసుకుపోతున్నారని ఆయన తెలిపారు.

1961లో 1 కోటి మంది బాలకార్మికులు వుండగా, ఈ ఏడాది వారిసంఖ్య 4కోట్లా 40 లక్షల మందికి పెరిగిపోయిందని ఆయన తెలిపారు. వీరిలో 30శాతం మంది బాలికలని ఆయన వెల్లడించారు.

బాలకార్మికులకు అనియత విద్య బోధించడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని శ్రీ గటియా పేర్కొన్నారు.

బాలకార్మికులను పనినుండి తప్పించిన పక్షంలో తల్లిదండ్రులకు నెలకు 100 రూ.లు ప్రభుత్వం ఇస్తున్నదని ఆయన తెలిపారు. తల్లిదండ్రుల పేదరికం కారణంగానే పిల్లల్ని నిర్బంధంగా పనిలోనికి పంపుతున్నారని ఆయన వెల్లడించారు.

విషాహారంతిన్న విద్యార్థులు ఆసుపత్రిపాలు

తిరువనంతపురం, నవంబరు 25: : కరుకొట్టం సమీపాన గల మలవరికోణంలో నందమంది పాఠశాల విద్యార్థులు విషాహారాన్ని భుజించటం వల్ల అనుపత్రి పాలైన సంఘటన వెలుగులోకి వచ్చింది.

శిశు సంరక్షణా కేంద్రంలోని విద్యార్థులు ఆహారం తీసుకున్న అనంతరం, వారిలో కొందరు వాంతులు చేసుకోవటం, మరి కొందరు స్పృహతప్పకుండా పడిపోవటం జరిగిందని పోలీసులు తెలిపారు. ఈ విద్యార్థులను తిరువనంతపురం వైద్యకళాశాల ఆసుపత్రిలో చేర్పించారు.

ఆసుపత్రిలో చేర్పించిన విద్యార్థులలో, ఒకరిని తప్ప అందరినీ పంపించేసినట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి.

పెరూలో ప్రతిపక్ష నాయకునికాల్చివేత

లిమా, నవంబర్ 25. పెరూ ప్రతిపక్షమైన క్రిస్టియన్ డెమోక్రాటిక్ పార్టీ నాయకుడు జేవియర్ పిగ్రోస్ ప్లానాస్‌ను మావోయిస్ట్ తిరుగుబాటుదారులు హవారా నగరంవద్ద శుక్రవారం కాల్చివంపారు. ప్రముఖ వ్యవసాయిక నివుణులలో ఒకరుగా పిగ్రోస్ ప్రసిద్ధి చెందారు.

మరో సంఘటనలో గెరిల్లాలు వ్యవసాయిక ఇంజనీర్‌ను హత్యచేసి అతని వ్యాపార సంస్థలోని యంత్ర పరికరాలను ధ్వంసం చేశారు. అనంతరం పోలీసులు జరిపిన కాల్పులలో ముగ్గురు తిరుగుబాటుదారులు మరణించినట్లు పోలీసులు తెలిపారు.

మొదట్ల తిరుగుబాటుదారులు పిగ్రోస్‌ను పనివారిని దోపిడీచేస్తున్నారని ఆరోపించారు. అనంతరం వారు పిగ్రోస్ ఛాతి, పొట్ట, తల భాగాలపై కాల్పులు జరిపి అతనిని చంపివేశారని పోలీసులు తెలిపారు.

ఆ తరువాత వర్కర్లను కూడా వారు చంపివేశారు. పిగ్రోస్‌ను హత్య చేశాక తిరుగుబాటుదారులు ఫ్యాక్టరీలను, భవనాలను ధ్వంసం చేశారు.

శ్రీలంకలో 6వ సార్క్ సభ

మాలె, నవంబరు 25: ఆరవ సార్క్ శిఖరాగ్ర సమావేశం కొలంబోలో జరుగుతుంది. 1991లో ఆరవ సార్క్ శిఖరాగ్ర సమావేశానికి ఆతిథ్యం ఇవ్వజూపిన శ్రీలంక విజ్ఞప్తిపై సార్క్ దేశాధినేతలు అమోదించారని శుక్రవారం నాడిక్కడ విడుదల చేసిన మాలె ప్రకటన తెలిపింది.

ఎస్.సి.లకు చోటులేని 'చంద్ర'మండలి

న్యూఢిల్లీ, నవంబరు 25: శ్రీ చంద్రశేఖర్ మంత్రివర్గంలో బలహీనవర్గాల ప్రతినిధులుగా షెడ్యూల్డు కులాలు, తరగతులకు చెందిన ఒక్క పార్లమెంటు సభ్యుడికి కూడా కాబినెట్ హోదా కల్పించలేదని మాజీ మంత్రి శ్రీ చాందిరామ్ శుక్రవారం విచారం వ్యక్తం చేశారు.

జనతాదళ్ (ఎస్) లో 17 మంది ఎస్.సి., ఎస్.టి. లకు చెందిన పార్లమెంటు సభ్యులు ఉన్నారని, వారు ఇప్పుడు కాబినెట్ హోదా కల్పించిన వారికంటే అర్హతలు కలవారేనని ఆయన అన్నారు. వెనుకబడిన వర్గాలకు చెందిన కనీసం ఇద్దరు మంత్రులు ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు.

చంద్రుడు భూగోళంపై పు విసరివేయబడ్డాడా?

మాస్కో, నవంబరు 25: భూ ఉపగ్రహంగా చంద్రగోళం అవతరణ సాపేక్షకంగా యిటీవలి పరిణామమని చంద్రునిపై జరుగుతున్న పరిశోధనలు తెలుపుతున్నాయి. చంద్రశిలలపై జరిపిన రేడియో-ఐసోటోపిక్ అధ్యయనాలవల్ల యీ గోళం రోదసి కుహరం నుండి ఉద్భవించిందని, సౌర మండల వ్యవస్థకన్నా యిది రెండు-మూడు రెట్లు పురాతనమైనదని తెలుస్తున్నది. రోదసిలోని తుపానుల మహానుముద్ర సమీపాన బలమైన దెబ్బతగలడంతో చంద్ర పరిభ్రమణపథం భూగోళం దిశగా నెట్టివేయబడిందని భావిస్తున్నారు. ఒక బిలియర్డ్ బంతిపలె భూమిపైపు విసరివేయబడిన చంద్రగోళాన్ని రోదసిలోని యితరేతర శక్తులు ప్రస్తుత పరిభ్రమణపథంలో అమర్చి ఉంటాయని యీ అధ్యయనాలు జరిపినవారు అంచనావేస్తున్నారు.

కో-కో క్రీడాకారులిద్దరి మృతి

నాసిక్, నవంబర్ 25: జాతీయ కో-కో క్రీడాకారులు దినేష్‌షిండే(22) సమీర్‌భేవండే (19) మోటార్ సైకిల్ ప్రమాదంలో మృతి చెందారు. ఈదుర్ఘటన బొంబాయి-ఆగ్రా హైవేమీద శనివారంనాడు జరిగింది. మోటారు సైకిల్‌పై వెళుతున్న క్రీడాకారులిద్దరిని, ఒక ట్రక్కు ఢీకొనడంతో వారు అక్కడికక్కడే మృతి చెందారు. క్రీడాకారులిద్దరూ, షిర్డీ వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది.

ఫించనుదారులకు మరో శుభవార్త

బందరు, నవంబరు 25: '86 జూలై 1 నాటికి నెలకు రు. 301, ఆ మొత్తానికి మించి వున్న వారిలో చనిపోయిన ఫించనుదారుల బకాయిలు వారి వారసులకు 1991 సెప్టెంబరు వరకు వేచి వుండకుండా ముందుగానే యిచ్చి వేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

ఫించను నెలకు రు. 300 లోపువున్న వారికి 1-7-86 నుండి 30-11-89 వరకు పెంచిన 7 ఇన్‌స్టాల్‌మెంట్‌ల కరువు భత్యం 1990 సెప్టెంబరులోపు చెల్లించాలని, రు. 301 ఆపై మొత్తం పొందుతున్న పించనుదారులకు 1991 సెప్టెంబరులోగా యివ్వవలసినదిగా తెలిపారు. 1990 సెప్టెంబరు లోపు యివ్వాల్సిన వారికి 25-8-1990న ఉత్తర్వులు జారీ చేసారు.

ఇంటర్వ్యూలు వాయిదా

పరిపాలనా సంబంధిత కారణాల వలన విలేజ్ ఎడ్మినిస్ట్రేటివ్ అధికారుల యింటర్వ్యూలు వాయిదా వేసినట్లు కృష్ణా కలెక్టర్ తెలియజేశారు.

'మతితప్పినశీనయ్యను తొలగించండి'

హైదరాబాద్, నవంబర్ 25: వసుంధరక్షకశాఖ మంత్రి శ్రీ ఎన్.శ్రీనివాసులురెడ్డి ప్రకటనవల్ల ఆయనకు మతిస్థిమితం తప్పిందని స్పష్టమవుతోందని రంగారెడ్డిజిల్లా కాంగ్రెస్ కమిటీ సంయుక్త కార్యదర్శి శ్రీ కొండా రాఘవరెడ్డి విమర్శించారు.

శ్రీ శ్రీనివాసులురెడ్డి తగిన వైద్య చికిత్స చేయించుకోవడానికి వీలుగా ఆయనను మంత్రివర్గం నుండి తొలగించాలని శ్రీ రాఘవరెడ్డి ముఖ్య మంత్రికి విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి కుమారుడు శ్రీ శశిధరరెడ్డి ప్రోత్సాహంతోనే తనపై శాసనసభ్యులు ఆరోపణలు చేస్తున్నారని శ్రీ శ్రీనివాసులురెడ్డి చేసిన విమర్శలో వాస్తవంలేదని శ్రీ రాఘవరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీ శ్రీనివాసులురెడ్డి ఒకసారి తన గత చరిత్రను సమీక్షించుకొని ప్రజలకు చేసినమేలు ఏమిటో చెప్పాలని శ్రీ రాఘవరెడ్డి కోరారు. ఒకప్పుడు తన హృదయంలోనే "రాముడు" వున్నాడని చెప్పిన శ్రీ రెడ్డి మరునిముషంలో తనను మంత్రివర్గం నుండి తొలగించగానే ఆ రాముడినే 'రావణుడి'గ అభివర్ణించారని శ్రీ రాఘవరెడ్డి గుర్తు చేశారు. తన స్వార్థప్రయోజనాలకోసం కాంగ్రెస్‌లోకి వచ్చిన శ్రీ శ్రీనివాసులురెడ్డి, తను శ్రీ రాజీవ్‌కు విశ్వాసపాత్రుడినని ప్రకటించుకోవడం పార్టీకోసం జీవితాలను బలిపెట్టిన వారికి అవమానకరమని శ్రీ రాఘవరెడ్డి వ్యాఖ్యానించారు.

ముఖ్యమంత్రి కుమారుడు శ్రీ శశిధరరెడ్డి పార్టీ కార్యకర్త అని, ఆయనకు పార్టీలో బాధ్యతవుందని, దానిని ఆయన సక్రమంగా నిర్వర్తిస్తూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, శాసనసభ్యులు, మంత్రులతో స్నేహపూర్వకంగా వుండడం శ్రీ శ్రీనివాసులురెడ్డికి కంటగింపుగా వుందని శ్రీ రాఘవరెడ్డి విమర్శించారు.

తెలుగుదేశం పార్టీ ఏజెంటుగా వ్యవహరిస్తూ పార్టీ నాయకుని పట్ల ఎంత మాత్రమూ గౌరవంలేని శ్రీ శ్రీనివాసులురెడ్డిని వెంటనే మంత్రివర్గం నుండి తొలగించాలని శ్రీ రాఘవరెడ్డి ముఖ్యమంత్రిని కోరారు.

ముఖ్యమంత్రికి ముత్యాలహారాలు !

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, నవంబర్ 25: అంతర్జాతీయ పర్యాటక సంవత్సరాన్ని పురస్కరించుకుని విదేశీ పర్యాటకులను ఆకర్షించడానికి అఖిలభారత పర్యాటక శాఖ, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ, జంటనగరాల ముత్యాల ఆభరణాల వర్తకులసంఘం ఆదివారం నగరంలో హాస్కర్‌ప్యాలస్‌లో నిర్వాటుచేసిన ముత్యాల ఆభరణాల ప్రదర్శనను ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఈ ప్రదర్శనలో దాదాపు 20 స్టాళ్ళను ముఖ్యమంత్రి ఎంతో ఆసక్తిగా తిలకించారు. ఈ ప్రదర్శనను ముఖ్యమంత్రి ప్రారంభించిన అనంతరం ఈ ప్రదర్శన నిర్వాహకులు, జంటనగరాల ముత్యాల వర్తకులసంఘం ముఖ్యమంత్రి మెడలో ముత్యాల ధండను వేసారు. ఈ ప్రదర్శన స్టాళ్ళను సందర్శిస్తున్న సమయంలో ముఖ్యమంత్రికి మరో నాలుగుస్టాళ్ళ నిర్వాహకులు ముత్యాల హారాలను ఆయన మెడలో వేసారు.

ముఖ్యమంత్రి ఎంతో ఆసక్తితోను ఉత్సాహంతోను ఈస్టాళ్ళను తిలకించారు. వివిధ దేశాలనుంచి ఈ ప్రదర్శనను తిలకించడానికి మహిళలతో పాటు పలువురు పర్యాటకులు వచ్చారు.

సాగునీరు, డ్రైనేజీ పనులకు ప్రాధాన్యం!

దుగ్గిరాల, నవంబరు 25: (నవవార్త): రాష్ట్ర ప్రభుత్వం సాగునీరు, డ్రైనేజీ మరమ్మత్తులకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చి యుద్ధ ప్రాతిపదికన పనులు చేపడుతున్నట్లు శాసనసభ ఉపసభాపతి శ్రీ ఆలపాటి ధర్మారావు పేర్కొన్నారు.

కొలకలూరు గ్రామంలోని హరిజన వాడలో రక్షితనీటి పథకం శంకుస్థాపన అనంతరం జరిగిన సభలో శ్రీ ఆలపాటి సభకు అధ్యక్షత వహించి ప్రసంగించారు. గ్రామీణ ప్రాంతాలు సర్వతోముఖంగా అభివృద్ధి చెందాలని ఆయన అన్నారు.

మంచినీటి పథకం సంవత్సరంలోపు పూర్తిచేస్తామని, కొలకలూరు ప్రభుత్వ హాస్పటల్ నిర్వాటుకు శ్రీ ధర్మారావు హామీ ఇచ్చారు.

గ్రామీణ ప్రాంతాలలో పంచాయితీ రాజకీయాలు వదలి ప్రజా సమస్య పరిష్కారానికై సమిష్టి కృషిచేస్తే గ్రామాభ్యుదయ సాధ్యంకాగలదని జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. జిల్లాలో మంచినీటి ఎద్దడి నివారణకు తాను కృషి చేస్తున్నానని, ప్రభుత్వంతోపాటు, స్వచ్ఛంద సేవా సంస్థలు గ్రామీణ ప్రాంతాలలోని ప్రజాహిత కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

కాథలిక్ మిషన్‌వారు ఇలాంటి కార్యక్రమాలలో అగ్రగాములుగా ఉన్నారని, కొలకలూరు మంచినీటి పథకానికి కృషిచేసిన ఫాదర్ శ్రీ పి. ఇన్నయ్య, పి. సుందరరాజులను ఆయన అభినందించారు.

తెనాలి మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు శ్రీ అడుసుమిల్లి చలపతిరావు, ప్రభుత్వం - ప్రజల సహకారంతో మండలంలోని గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.

మంచినీటి పథకానికి రు. 4 లక్షల వ్యయమవుతుండగా, రు. 2 లక్షలు కేథలిక్ మిషన్‌వారు సహాయం చేస్తుండగా జిల్లా ప్రజాపరిషత్ నుండి రు. 2 లక్షలు మంజూరు చేయగలమని డా. రాయపాటి హామీ ఇచ్చారు.

పథలో గ్రామ సర్పంచ్ శ్రీ పల్లూరు వరప్రసాదరావు, శ్రీ సుద్దపల్లి వీరాస్వామి, శ్రీ ఇన్నయ్యలు ప్రసంగించారు.

పలువురు శ్రీ ఆలపాటిని, శ్రీ రాయపాటిని, శ్రీ అడుసుమిల్లిని పువ్వు మాలలతో సత్కరించారు.

బొంబాయిలో కరెంట్ కట్: సబర్బన్ రైళ్లస్తంభన

బొంబాయి, నవంబర్ 25: బొంబాయినగరంలో ఫ్రాన్సా, థానే జిల్లాలో శనివారం ఉదయం మూడుగంటలపాటు విద్యుత్ సరఫరా లేకపోవడం సబర్బన్ రైళ్ళు కాపోరాలు నిలిచిపోయాయి.

మూడుగంటల అనంతరం విద్యుత్‌ను తిరిగి పునరుద్ధరించారు. ఘాట్‌లోని ఎయిరోలి పవర్‌హౌస్‌లో అకస్మాత్తుగా యంత్రాలను అమరుస్తున్నందున రెండు గంటలపాటు పవర్‌హౌస్ పనిచేయడం ఆపివేశారు. దీనివల్ల విద్యుత్‌లో అంతరాయం ఏర్పడిందని పోలీసు అధికారులు చెప్పారు.

ఎ.పి.క్రైస్తవనాయకుల ఖండన

బొంబాయి సమీపాన ఇద్దరు క్రైస్తవ సన్యాసినులను హత్య చేయడాన్ని ఎ.పి. ఐక్య క్రైస్తవ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ జోసెఫ్ ఖండించారు. డిసెంబరు 2న ముఖ్యరాష్ట్ర గవర్నరుకు, ముఖ్యమంత్రికి ఐదుగురు ప్రముఖ క్రైస్తవ నాయకులు వినతిపత్రాలు సమర్పిస్తారని తెలిపారు.

తాలూకా వ్యవస్థ నిర్ణయానికిస్వామినాథం హర్షం

హైదరాబాద్, నవంబరు 25: వచ్చే ఉగాదినుంచి మండలవ్యవస్థను రద్దుచేసి, గ్రామాధికారులవ్యవస్థను ప్రవేశపెట్టడం సముచితమైన నిర్ణయమని తెలంగాణా ఎన్.జి.వో.ల సంఘం అధ్యక్షులు శ్రీ టి.స్వామినాథం పేర్కొన్నారు. దేశం మొత్తంమీదా, ప్రపంచంలోని ఇతర దేశాలలోతాలూకా వ్యవస్థే వుందికానీ మండల వ్యవస్థలేదని ఆయన తెలిపారు.

ప్రస్తుత మండలవిధానంవలన ఉద్యోగులు, ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆయన అన్నారు. పంచాయితీరాజ్ సంస్థల మీద ప్రభుత్వం నియమించిన నిపుణులకమిటి పంచాయితీరాజ్ సంస్థల పాత్రను గురించి సమగ్రంగా అధ్యయనంచేసి, నివ

గోయంకా స్మారకఅవార్డులు ప్రదానంనేడే

పూనే, నవంబర్ 25:

పర్యావరణ పరిరక్షణ గురించి ఇచ్చే కె.పి.గోయంకా స్మారక అవార్డులను సోమవారం జరిగే ఒక కార్యక్రమంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ శరద్ పవార్ అందజేస్తారు.

1987 సంవత్సరం అవార్డును కేరళలోని 'మిత్రానికేతన్' వారికి, 1988 అవార్డును రాజస్థాన్‌కి చెందిన 'జ్వాజా ప్రాజెక్టు గ్రూపు'వారికి కర్నాటకలోని గోకుల్ మిల్స్‌వారికి అదే సంవత్సరం ప్రత్యేక అవార్డును, 1989 అవార్డును ఒరిస్సాలోని, యువజన సాంఘికాభివృద్ధి సంస్థవారికి అందజేస్తారు.

ఒక జ్ఞాపికతోపాటు లక్ష రూపాయల నగదును అవార్డు రూపంలో అందజేస్తారు. ప్రత్యేక అవార్డుకు 50,000 రూపాయలు అందజేస్తారు. పర్యావరణ గురించి ఇతోధిక సేవలందించిన సంస్థలకుగాని, వ్యక్తులకుగాని గోయంకా అవార్డు అందజేస్తున్నారు.

న్యాయనిర్ణేతలుగా, మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ వై.వి.చంద్రచూడ్, డా. రాజారామన్న, శ్రీ ఐ.హెచ్.లతీఫ్, బేగమ్ ఆలియావర్‌జంగ్ పేనల్‌లో వున్నారు.

బీదు భూములను సస్యశ్యామలం చేయడంలో ఆధునిక పద్ధతులు చేపట్టి అభివృద్ధి చూపిన త్రివేంద్రం జిల్లాలోని మిత్రానికేతన్‌కి ఈ అవార్డు లభించింది.

అలాగే రాజస్థాన్‌లోని కరువు ప్రాంతంలో వున్న బీదు, రాతి భూముల్ని సాగులోకి తెచ్చేందుకు కృషి చేసిన 'జాజ్వాప్రాజెక్టు' గ్రూపుకు అవార్డు కేటాయించారు.

ప్రమాదభరితంనాచారం పారిశ్రామికవాడరోడ్డు

నాచారం, నవంబరు 25:

నాచారం పారిశ్రామికవాడ ప్రధాన రహదారిమీదున్న వార్మినార్ స్టీల్స్ కంపెనీ ముందు రోడ్డు పూర్తిగా ధ్వంసమైపోయిందనీ, మోకాళ్ళలోతు గుంటలుపడి, ప్రయాణయోగ్యం కాకుండా, ప్రమాదభరితంగా మారిందనీ దానికి తోడు, వార్మినార్ స్టీల్స్ కంపెనీ వారు రాళ్ళ గుట్టలు పోసి, రహదారిని పాడు చేస్తున్నారనీ, స్థానికవార్డు కౌన్సిలర్ శ్రీ బి.నుబ్బారావ్ తెలియజేశారు.

గుంటలుగా ఉంటినా కొంత ఉపాయంలేదనీ, దానిలో పెద్ద పెద్దగోతులను, కూలగొట్టిన గోడలముక్కలను తెచ్చి గుంటలలో గుట్టగాపోయటంవల్ల రాత్రివేళల్లో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన వివరించారు.

గతంలో తాము అనేక పర్యాయాలు హెచ్చరించినా, తిరిగి పాతపద్ధతిలోనే, వార్మినార్ స్టీల్స్ కంపెనీవారు, డ్రైనేజీనీటిని రోడ్డుమీదకు వదలటంతో, అత్యంత రద్దీ కలిగిన ప్రధాన రహదారి పూర్తిగా ధ్వంసమైపోయిందని ఆయన తెలిపారు.

త్వరలో రహదారి బాగుచేయటానికి మున్సిపాలిటీ చర్యలు తీసుకుంటుందనీ, అప్పటివరకూ, డ్రైనేజ నీరు వదలటం, గుట్టలుపోయటం మానకపోతే చట్టపరంగా మున్సిపాలిటీ కలిగిన చర్యలు తీసుకోగలదని శ్రీ నుబ్బారావు హెచ్చరించారు. (కం)

పాఠశాలవేళల్లో లారీల నిలిపివేత

తార్నాకా, నవంబర్ 25:

సికింద్రాబాద్, హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాలతోపాటు, తార్నాక, చుట్టుప్రక్కల నున్న పాఠశాలల్లోని విద్యార్థులు సరైన సమయానికి చేరుకునేందుకు, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే లారీలను ఉదయం వేళల్లో నిలిపివేస్తున్నట్లుగా ట్రాఫిక్ పోలీసు అధికారులు తెలియజేశారు.

వరంగల్, ఖమ్మం ఆవైపుప్రాంతాల నుండి వచ్చేవాటితోపాటు, లోకల్‌గా తిరిగేవందలాది లారీలను అబ్సిగూడా క్రాస్‌రోడ్స్ నుండి, తార్నాక చౌరాస్తావరకు ఉదయం 7 గంటల నుండి 8-30 గంటల వరకు నిలిపివేయటం జరుగుతున్నది.

వందల సంఖ్యలో లారీలు ఆపుచేయటంవల్ల, ఉదయంవేళల్లో పాఠశాలలకు వెళ్లే బస్సులు ఇతర ప్రైవేటు వాహనాలు సునాయాసంగా వెళ్ళటానికి మార్గం సుగమం కావటంతో, విద్యార్థులు సరైన సమయానికి చేరుకుంటున్నట్లుగా తెలియజేశారు. (కం)

ఇందిరా ప్రియదర్శిని కళాసమితి ఆధ్వర్యంలో నెహ్రూ జయంతి నవంబర్ 14 నుంచి ఇందిరాగాంధీ జయంతివరకు జరిగిన జాతీయస్థాయి లలితకళలపోటీలో చివరిరోజు సమావేశంలో పాల్గొన్న కళాశాల కార్యదర్శి శ్రీ, పి.ఎల్.ఎన్.రెడ్డి, సాయిబాబా జాతీయ ఉన్నతపాఠశాల అధ్యక్షులు శ్రీ వై. పుల్లారెడ్డి, స్థానిక పార్లమెంటు సభ్యుడు శ్రీ అనంత వెంకటరెడ్డి, సమావేశానికి ముఖ్య అతిథి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శ్రీమతి కోలా రాజ్యలక్ష్మి పట్టణ పురపాలక సంఘ అధ్యక్షులు శ్రీ అంబటి నారాయణరెడ్డి ఉన్నారు.

సీమథర్మల్ విద్యుత్ బోర్డుకు ఎ.డి.బి. ఋణం

న్యూఢిల్లీ, నవంబరు 25:

ఆంధ్రప్రదేశ్‌లోని, రాయలసీమ థర్మల్ విద్యుత్ ప్రాజెక్టుకు ఆసియా అభివృద్ధి బ్యాంకు ఋణసహాయం అందించడానికి అంగీకరించింది. దీనితోపాటు ఉత్తర మద్రాసులోని థర్మల్ ప్రాజెక్టు అభివృద్ధికిగాను తమిళనాడు రాష్ట్ర విద్యుత్ బోర్డుకు ఆర్థికసహాయం చేస్తుంది.

ఈ ఆర్థికసహాయం రెండు పాలుగా వుంటుంది. 6 కోట్ల డాలర్లు, రెండవదశలో 750 కోట్ల జపాన్ ఎన్‌లోనూ అందిస్తారు. ఈ మేరకు ఎ.డి.బి.కి పి.ఇ.సి.కి మధ్య ఒక అంగీకారం కుదిరింది.

ఈ రకమైన ఉదారమైన ఋణసహాయం లభించడం మనదేశానికి ఇదే ప్రథమం.

ఘర్షణల్లో నలుగురిమృతి

హైదరాబాద్, నవంబరు 25:

విజయనగరం జిల్లాలోని కరదవారిపల్లి గ్రామంలో గురువారం రాత్రి రెండువర్గాల మధ్య చెలరేగిన ఘర్షణలో నలుగురు గిరిజనులు మరణించారు. ఎనిమిది మంది మహిళలతోసహా 16 మంది గాయపడ్డారు. ఈ ఘర్షణ చెలరేగడానికి గల కారణం ఇంతవరకు తెలియరాలేదని అధికారవర్గాలు తెలిపాయి.

లాడ్ బజారులో25న ట్రాఫిక్ ఏర్పాట్లు

హైదరాబాద్, నవంబర్ 25:

అంతర్జాతీయ ముత్యములు-నాణాల ప్రదర్శన కారణంగా 25నుంచి 27వరకు లాడ్ బజారు ప్రాంతంలో వాహనాల రాకపోకల మార్గాలలో మార్పులు చేస్తున్నట్లు పోలీసు డిప్యూటీ కమిషనర్-ట్రాఫిక్-ప్రకటించారు. ఈ మార్పులు సాయంత్రం 6 గంటలనుండి 9 గంటలవరకు అమలులో ఉంటుంది.

వయోజన విద్యావ్యాప్తికి సైకిల్ యాత్ర

చిలుకానగర్, నవంబర్ 25:

ఉప్పల్ మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులోని చిలుకానగర్ యువకులు వయోజన విద్యావ్యాప్తికి సైకిల్‌యాత్రను నిర్వహించారు.

ఉప్పల్ మండల వయోజన విద్యా ప్రేరక శ్రీ క్రిస్టోఫర్ నేతృత్వంలో స్థానిక యువకులు దాదాపు 50 మందికి పైగా సైకిల్ యాత్రను నిర్వహిస్తూ, చుట్టుపక్కల ప్రాంతాలలోని, వయోజనులైన స్త్రీ పురుషులకు విద్యనేర్చుకొనవలసిందిగా ప్రబోధించటం జరిగిందని శ్రీ క్రిస్టోఫర్ తెలియజేశారు.

తమయాత్ర మంచిస్ఫూర్తినిచ్చిందనీ, వయోజనులు తమ ప్రచారాన్ని ఆదరించి మంచి చైతన్యాన్ని పొందారని ఆయన వివరించారు. (కం)

అతిసార వ్యాధికి ముగ్గురుబాలికలుబలి

నవనరావుపేట, నవంబరు 25:

(నవదాత): స్థానిక ఎస్.ఎస్.ఎన్. కళాశాల హాస్టల్ సమీపంలో శుక్రవారం అతిసారవ్యాధి సోకి ముగ్గురు బాలికలు మరణించారు.

శ్రీ టి. వెంకటేశ్వరస్వామి కుమార్తె వాసాంజి (3), శ్రీ టి. శ్రీను కుమార్తె పూలమ్మ, శ్రీ డి. మన్నేల కుమార్తె సారాబి (11) ఈ వ్యాధి సోకి మృతి చెందారు.

ఇంకా చాలా మంది అస్పత్రిలో చేరినట్లు తెలిసింది.

ఈ విషయం తెలియగానే డెప్యూటీ కమిషనర్ శ్రీ జి. నాగమల్లయ్య, మున్సిపల్ వైస్‌చైర్మన్ శ్రీ కె.ఎల్.ఎన్. మూర్తి, సానిటరీ సూపర్‌వైజర్ శ్రీ కె. వెంకటేశ్వరరావులు హుటాహుటిన ఆ హోటలుకు వెళ్లారు. ఆ ప్రాంతాన్ని పరిశుభ్రం చేయించి త్రిదోష సంహారక మందులు చల్లించారు.

ఉదరకోశ వ్యాధి నిరోధక వాక్సీన్‌లు సమయానికి నవనరావుపేటలో లేకపోయే సరికి ప్రత్యేక వాహనం ద్వారా గుంటూరు నుంచి తెప్పించారు. శుక్రవారం సాయంత్రం ఈ వాక్సీన్‌లు ఇవ్వడం ప్రారంభించారు.

ఆర్.డి.ఓ., మున్సిపల్ కమిషనర్, వైస్‌చైర్మన్ ఎవరు అందుబాటులో లేరు

స్థానిక శాసనసభ్యుడు శ్రీ కోడెల శివప్రసాదరావు గుంటూరు జిల్లా కలెక్టరుకు ఈ విషయం తెలియజేశారు.

ఈ వ్యాధివల్ల ముగ్గురు పిల్లలు చనిపోయిన తర్వాత కాని కళాశాల వారు అధికార్లకు తెలియజేయలేదు.

స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ లలితామహాలక్ష్మి ఆ స్థలాన్ని పరిశీలించారు.

హాస్టల్‌లో మిగిలిపోయిన వస్త్ర పదార్థాలను దైలువడేయడంతో ఆ ప్రాంతంలో పందులు స్వైరవిహారం చేస్తున్నాయని స్థానికులు దెప్పారు.

హాస్టల్ విద్యార్థినులకు ఈ మరణాల గురించి తెలియనివ్వకుండా వారు చదువు ప్రాంతాలకు గురయ్యారు.

హాస్టల్‌లో శుభ్రత లోపించడం వల్లనే ఇది సంభవించిందని స్థానికులు ఆరోపించారు.

అయోధ్యసమస్య బి.జె.పిది కాదు

కోయంబత్తూర్, నవంబర్ 25:

రామజన్మభూమి, బాబ్రీమసీదు సమస్య పరిష్కారంలో ప్రధాని శ్రీ చంద్రశేఖర్ విజ్ఞప్తికి విశ్వహిందూపరిషత్ ప్రతిస్పందించాల్సివుందని భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎల్.కె.అద్వానీ అన్నారు.

ఇక్కడ జరిగిన రిపోర్టర్స్‌గిల్డ్ ప్రత్యేక సమావేశంలో కొన్ని ప్రశ్నలకు ఆయన సమాధానం చెబుతూ రామజన్మభూమి అంశం ప్రధానంగా, వి.హెచ్.పిదని, అంతేగాని బి.జె.పిది కాదని శ్రీ అద్వానీ అన్నారు.

ప్రధాని చంద్రశేఖర్ శుక్రవారం పార్టు పార్లమెంటులో రామజన్మభూమి గురించి ప్రస్తావించినప్పుడు, అయోధ్య సమస్యతో సంబంధమున్న సంస్థలన్నింటికి మరోసారి విజ్ఞప్తి చేస్తానని అన్నారు.

సార్క్ సమావేశంలో ప్రధాని చంద్రశేఖర్, పాకిస్తాన్ ప్రధాని శ్రీ నవాజ్ షరీఫ్‌తో జరిపిన చర్చలగురించి, బి.జె.పి అధ్యక్షుడు శ్రీ అద్వానీ ఆశ్చర్యాన్ని ప్రకటించారు.

పాకిస్తాన్ ప్రధాని అన్నవాటిలో నమ్మశక్యమైన అంశాలేమన్నా వున్నాయా అని శ్రీ అద్వానీ ఆశ్చర్యాన్ని ప్రకటించారు. సిమ్లా ఎగ్రిమెంట్ పాకిస్తాన్‌తో ముడివడిలేదని కాశ్మీర్ ప్రజలకు రాజకీయంగా, నైతికంగా మద్దతు వుందని ఆయన అన్నారు. ఆవిషయంలో చర్చించిన ప్రధాని శ్రీ చంద్రశేఖర్ వ్యాఖ్యలు అర్థంలేనివని శ్రీ అద్వానీ అన్నారు. సిమ్లా అగ్రిమెంట్‌కి విఘాతం కలిగిస్తూ పాకిస్తాన్ కాశ్మీర్‌లో హింసావాదానికి పురికొల్పుతున్నదని ఆయన అన్నారు.

ప్రసారభారతి బిల్లు గురించి శ్రీ చంద్రశేఖర్ నూతన ప్రభుత్వం సమగ్ర ప్రకటన జారీ చేయాలని, బి.జె.పి నేత శ్రీ అద్వానీ విజ్ఞప్తి చేశారు.

జనతాదల్ పాలనలో గత రెండు నెలలలో ఆకాశవాణి, దూరదర్శన్‌ల నిర్వహణ దుర్వినియోగం అయిందని పార్లమెంట్‌లో ప్రసారభారతిబిల్లు ఎందుకు ఏకగ్రీవంగా ఆమోదమైందో కొత్త ప్రభుత్వం పరిశీలించి ఒక ప్రకటన చేయాలని అద్వానీ కోరారు.

ప్రసారభారతి బిల్లుకు సంబంధించి ప్రభుత్వం సంస్థాగత మార్పులు చేయడానికి ప్రయత్నించకపోవచ్చని కాంగ్రెస్ పార్టీకూడా ఈ బిల్లు ఆమోదించడంలో భాగం పంచుకున్నదని ఆయన అభిప్రాయపడ్డారు.

బీహార్ బి.జె.పి.సభ్యులపై క్రమశిక్షణచర్య

కోయంబత్తూర్, నవంబరు 25:

బీహార్ అసెంబ్లీలో గురువారంనాడు ముఖ్యమంత్రి శ్రీ లల్లూ ప్రసాద్‌యాదవ్ పట్ల విశ్వాసతీర్మానం ఓటింగ్ జరిగిన సమయంలో సమావేశాన్ని బాయ్‌కాట్ చేసి బయటకు వచ్చిన పదిమంది బి.జె.పి. శాసనసభ్యులపై క్రమశిక్షణా చర్య తీసుకోనున్నట్లు బి.జె.పి. అధిష్టానవర్గం తెలిపింది.

ఇక్కడ జరిగిన రిపోర్టర్స్ గిల్డ్ ప్రత్యేక కార్యక్రమంలో బి.జె.పి. అధ్యక్షుడు శ్రీ ఎల్.కె.అద్వానీని పై విషయం గురించి పాత్రికేయులు అడిగినపుడు ఆయన చెప్పారు. పదిమంది శాసనసభ్యులపై చర్య తీసుకునే విషయాన్ని ఆలోచిస్తున్నట్లు ఆయన చెప్పారు.

మండల్ గుదిబండ!

దేశంలో కులాలు వాటి జనాభా శాతాలు వగైరా లెక్కలు రాజాసాబ్ వి. పి. సింగ్‌ను ప్రోత్సహించి మండల్ కమిషన్ నివేదిక అమలుకు ముందుకునెట్టి ఉండవచ్చును కానీ పాపం ఇప్పుడు శరద్ యాదవ్, రామ్‌విలాస్ పశ్వాన్‌లకు వచ్చాయి తిప్పలు. మండల్ కమిషన్ నివేదిక అమలులో అప్పటి ప్రధాని, ఇప్పటి మాజీ అయిన వి. పి. సింగ్‌కు వెన్ను దన్నుగా నిల్చి, ఢిల్లీ సభలో బి. సి.లు వగైరాలైనారిటీ వర్గాలను మండల్ అమలుకు అడ్డొచ్చిన వారిపై తిరగవడండని ఎలుగెత్తి మరీ శరద్‌యాదవ్, పశ్వాన్ ప్రోత్సహించారు. అప్పటిది సరదాగా బానేఉంది కానీ మూడ్లెళ్లకో, అర్నెళ్లకో జరుగుతాయనుకుంటున్న ఎన్నికల్లో ఏ నియోజకవర్గం నుంచి తాము పోటీ చేయాలో తోచక గిలగిల్లాడుతున్నారట. రాజాసాబ్‌కు మండల్ కమిషన్ వచ్చే ఎన్నికల్లో ఓట్లు తెస్తుందేమో కానీ ఈ ఇద్దరికీ తమ ఇదివరకటి నియోజకవర్గాలు ఓట్లు తేవు సరికదా డిపాజిట్లు కూడా వచ్చేట్టు లేదు మరి. భూమిదార్, రాజ్‌పుట్‌లు, మెజారిటీ కల్గిన హాజిపూర్ నియోజకవర్గం నుంచి రామ్‌విలాస్ పశ్వాన్ ఘోరంగా ఓడిపోయారు. మండల్ కమిషన్ నివేదిక వల్ల ఈ వర్గాలవారికి లాభం ఏమీ లేకపోగా ఈ ఘనస్తులు దానిని వ్యతిరేకించారు. ఈ నియోజకవర్గాల నుంచి పోటీచేస్తే డిపాజిట్లు గల్లంతు మాట అటుంచి మరేం ప్రమాదం జరుగుతుందోనని యాదవ్, పశ్వాన్‌లు భయపడి చస్తున్నారట. అంచేత బీహార్ ముఖ్యమంత్రి శ్రీ లల్లూప్రసాద్‌యాదవ్ సహాయంతో సురక్షితమైన నియోజకవర్గాల కోసం వారు అన్వేషిస్తున్నారు. బీహార్‌లో మూడు లక్షల మంది యాదవ కులస్తులున్న సహర్సస్థానాన్ని శరద్ యాదవ్‌కు లల్లూప్రసాద్ చూపిచేట్టారట. రామ్‌విలాస్‌పశ్వాన్ గారికి ఇంకా నియోజకవర్గం దొరకలేదు మరి! ఏమయితేనేం ఎంతో పెళ్లి మళ్ళీ చావుకొచ్చింది!!

మార్జాల ప్రహసనం

ఎంత వారికైనా పాపాలు సహజమే కాని ఓ విదేశీ కుటుంబానికి పాపాలువల్ల కొత్తపాట్లు పడాల్సి వచ్చింది పాపం. నవంబరు 13న లిన్ టాబోర్‌సన్ అనే ఆమె నాలింజరంగు చారలుగల 'ఒడీ' అనే పిల్లి కారు వెనుకసీట్‌లో ఉన్నది కాస్తా ఎటో మాయమయ్యింది. అదేరోజు రాత్రి వీధిలో నారింజరంగు చారలుగల పిల్లి వచ్చి పడి ఉండగా కనుగొని ఆమె దాన్ని ఇంటికి తెచ్చి, ఆ కుటుంబం ఇంటివెనుక స్థలంలో అన్ని కర్మకాండలతో సమాధి చేశారు. అంతవరకూ బానే ఉంది. నాల్గు రోజులకి అనలు పిల్లి 'ఒడీ' ఇంటి కొచ్చిందట. తాము సమాధి చేసిన పిల్లి ఎవరినోనని ఇప్పుడు వాళ్లకి ఆలోచన పట్టుకున్నది. ఆ పిల్లిని సకల మర్యాదలతో పాతిపెట్టాం అని ఆ కుటుంబసభ్యులు ఇంటింటికీ వెళ్లి వాకబుచేస్తూ చెప్పుకుంటున్నారట!

కేంద్రమంత్రివర్గ సమావేశం

న్యూఢిల్లీ, నవంబర్ 25:

ప్రధాని చంద్రశేఖర్ తన మొదటి కేబినెట్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

ఇది ఎజెండా లేకుండా జరిగిన సాధారణ సమావేశమని ఒక ప్రతినిధి తెలియజేశారు. సమావేశంలో సాధారణ అంశాలను చర్చించడం జరిగిందని, ఈ సమావేశానికి ఏ అధికారప్రముఖుడు హాజరుకాలేదని ప్రతినిధి తెలిపారు.

కావలెను

ఆంధ్రపత్రిక ప్రచురణలు వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు యీ దిగువ కేంద్రములలో న్యూస్‌వెండర్లు కావలెను

దిల్‌సుఖ్‌నగర్, వనస్థలిపురం, మాసాబ్‌ట్యాంక్, మెహిదీపట్నం, గోల్కొండ, తార్నాక.

సర్క్యులేషన్ ప్రమోషన్ మేనేజరు, ఆంధ్రపత్రిక.

కావలెను

ఆంధ్రపత్రిక ప్రచురణలు వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు యీ దిగువ కేంద్రములలో న్యూస్ వెండర్లు కావలెను

అనంతపురం జిల్లా

గుంతకల్లు, కళ్యాణదుర్గ, కదిరి, ప్రశాంతినిలయం, కానేకల్, ఉరవకొండ

సర్క్యులేషను ప్రమోషను మేనేజరు, ఆంధ్రపత్రిక.

వివిధశాఖల నిర్వహణను కౌన్సిల్ చర్చించాలి

అల్వాల్, నవంబర్ 25:

నగర శివార్లలో 3 సంవత్సరాల క్రిందట ఏర్పాటైన 9 మున్సిపాలిటీలు, కేవలం, ఆయా మున్సిపాలిటీల పరిధిలోని సమస్యలనేకాక, మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు ఎదుర్కొంటున్న వివిధశాఖలకు చెందిన సమస్యలపై కూడా, మున్సిపల్ కౌన్సిల్ సర్వసభ్య సాధారణ సమావేశాలలో ఒక గంట చర్చిస్తే బాగుంటుందని అల్వాల్ తె.దే పార్టీ కన్వీనర్ శ్రీ సి.బి. అశోక్‌కుమార్ తెలిపారు.

ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించాలన్న ప్రధానోద్దేశ్యంతో గత తె.దే. ప్రభుత్వం జిల్లాలోని శివారు మున్సిపాలిటీలను ఏర్పాటు చేసిందని, అయితే, మున్సిపాలిటీలు ఆశించిన్నాన్ని నెరవేర్చటంలో విఫలమవుతున్నాయని శ్రీ అశోక్‌కుమార్ చెప్పారు.

కాంగ్రెస్ ఆధీనంలోనున్న మున్సిపాలిటీలు, అప్పుడు తెలుగుదేశం ప్రభుత్వమే మున్సిపాలిటీలు విఫలమౌటానికి కారణమని గొంతెత్తి ఆరోపించారుసీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత వారిస్థితి అంతకంటే అధోగతిలో ఉన్నానోరు మెదవటానికి సాహసించలేక, ప్రజల సమస్యలు తీర్చలేక, అభివృద్ధిసాధించలేక సతమతమౌతున్నాయని ఆయన విమర్శించారు.

మున్సిపాలిటీలు, ప్రతినెలా ఒకసారి జరిపే సర్వసభ్యసాధారణ సమావేశాలలో, స్థానిక సమస్యలనే కాక, వివిధ ప్రభుత్వశాఖలు, స్థానికంగా పనిచేస్తున్న తీరుతెన్నులను, ప్రజాభిప్రాయాలను ఎజెండాకు ముందుగా, ఒక గంట పాటు చర్చిస్తే, ప్రజల సమస్యలను అలక్షించినట్లు అవుతుందనీ, ఈ నేపథ్యంలో శివారు మున్సిపాలిటీలు, గుంటూరు జిల్లా నర్సరావుపేట మున్సిపాలిటీ తీసుకున్న నిర్ణయాన్ని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.

స్థానిక మున్సిపాలిటీలలోనున్న వివిధ ప్రభుత్వశాఖలు, స్థానిక ప్రజలకు అందుబాటులోనున్నా, సమస్యలతో వేదిస్తున్నాయనీ, వాటిని సదిక్షించనీ, అవసరమైతే చర్యలు తీసుకునేందుకు కౌన్సిల్ చర్చించి, తీర్మానాలు చేయవచ్చునని ఆయన కౌన్సిల్‌కి విజ్ఞప్తి చేశారు.

స్థానికంగా ఉన్న విద్యుత్, పోలీస్, వాటర్‌వర్క్, వాణిజ్యపన్నులు, ఇన్‌కంటాక్సు, సేల్స్‌టాక్స్, రవాణా, రోడ్లు భవనాల వంటి అనేకశాఖలతో స్థానిక ప్రజలకు నిత్యసంబంధాలున్నాయనీ, ఆయాశాఖలలో ప్రజలు తమ సమస్యలు తీర్చుకోవటానికి వెళితే తీవ్రమైన ఇబ్బందులు నెదుర్కొనటం జరుగుతున్నదని ఆయన తెలిపారు. (కం)

సంస్కృతప్రచారాభివృద్ధికి కృషి

హైదరాబాద్, నవంబరు 25:

సంస్కృత భాషా ప్రచార సమితి 12 సంవత్సరములుగా ఆంధ్రప్రదేశ్‌లో సంస్కృత భాషా వికాసానికి కృషి చేస్తున్నది. 300లకు పైగా కేంద్రాలలో సుమారు 400 మంది ప్రచారకులు నిష్ఠతో సంస్కృత తరగతులు నిర్వహించి, సమితి వారి పరీక్షలకు విద్యార్థులను హాజరుపరుస్తున్నారు. ఇప్పటికి సుమారు 1,30,000 విద్యార్థులు సమితి పరీక్షలకు హాజరైనారు.

జంటనగరాలలో సంస్కృత ప్రచారాన్ని విస్తృతపరచుటకై నగరశాఖను ఏర్పరచి కృషి జరపడానికి ప్రాతిపదికగా 21వతేదీన జంటనగరాలలోని సంస్కృత, తెలుగు పండితుల సమావేశం అబిడ్స్‌లోని సమితి కార్యాలయంలో జరిగినది. సమితి అధ్యక్షులు శ్రీ జి. పుల్లారెడ్డి, శ్రీ పుల్లెల శ్రీరామచంద్రుడు, కార్యదర్శి శ్రీ చి.వెం.సుబ్రహ్మణ్యం, హైదరాబాద్ ఉపవిద్యాశాఖాధికారి శ్రీ కృష్ణారావు 25 పాఠశాలలనుండి సుమారు 60 మంది భాషా పండితులు సమావేశంలో పాల్గొని నగరంలో సంస్కృత ప్రచారాభివృద్ధి జరుగవలసిన ఆవశ్యకతను గూర్చి చర్చించారు. ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల ప్రధానాచార్యులు శ్రీ డి.ఎస్.వి.ఎల్.నరసింహాచార్యులు, కేసరగుట్ట గురుకుల పాఠశాల సంస్కృత పండితులు శ్రీ కృష్ణప్రసాద్ ఈ సందర్భంలో ఒకప్రణాళికను రూపొందించి సమితి వారికి పంపవలెనని నిర్ణయించబడినది.

పోర్టులూయిస్ సదస్సుకు ముఖ్యమంత్రి

పోర్ట్‌లూయీస్, నవంబరు 25:

ఇక్కడి మహాత్మాగాంధీ ఇన్‌స్టిట్యూట్‌లో "ఆంధ్రులు వారి చారిత్రక, సాంస్కృతిక విజయాలు" అనే అంశంపై ఒక సదస్సును నిర్వహిస్తున్నారు. డిసెంబరు 7 నుంచి 13 వరకు జరిగే ఈ మూడవ అంతర్జాతీయ సదస్సుకు భారతదేశం, దక్షిణాఫ్రికా, మలేషియా, ఫిజి, అమెరికా, బ్రిటన్, దేశాలకు చెందిన 150 మంది విదేశీ ప్రతినిధులు హాజరౌతున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి కూడా ఈ సదస్సులో పాల్గొంటారు.

తెలుగువారి మధ్య స్నేహ సహకారాలు పెంపొందించడం ఈ సదస్సు ఉద్దేశ్యం. పూర్వీకుల భాష అభివృద్ధి గురించి ఈ సందర్భంగా చర్చిస్తారు. భారతదేశం నుంచి వెడుతున్న ప్రతినిధి బృందం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తుంది. సినీనటి జయప్రద ఈ సందర్భంగా ఫిలిం ఫెస్టివల్‌ను ప్రారంభిస్తారు. తెలుగు వారి జీవిత చరిత్రకు సంబంధించిన గ్రంథాలు మొదలయిన వాటితో ఒక ప్రదర్శనను కూడా నిర్వహిస్తారు. మారిషస్‌లో 40 వేల మంది తెలుగువారు నివశిస్తున్నారు.

అఖిలపక్ష సమావేశానికి సి.పి.ఐ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 25:

రామజన్మభూమి సమస్య గురించి అన్ని రాజకీయపార్టీలు కలసి సమావేశమై ఒక పరిష్కారమార్గాన్ని అన్వేషించాలని భారత కమ్యూనిస్టుపార్టీ (సి.పి.ఐ) ప్రధానకార్యదర్శి శ్రీ ఇంద్రజిత్‌గుప్తా విజ్ఞప్తి చేశారు. దేశఐక్యతకు విఘాతం కలిగించే విధంగా వున్న అయోధ్య సమస్యకు పరిష్కారం చేతకాలని ఆయన అన్నారు. డిసెంబర్ 6న కరసేవ జరిపేందుకు విశ్వహిందూపరిషత్ ఇచ్చిన పిలుపు గురించి ప్రస్తావిస్తూ శ్రీ గుప్తా ప్రధానికి ఒక లేఖ పంపించారు. దేశప్రజల జక్యతను కాపాడేందుకు ప్రభుత్వం ఈ సమస్యను పాలెంట్రాగా తీసుకోవాలని ఆయన లేఖలో కోరారు.

డిసెంబర్ 6న కరసేవకు వి.హెచ్.పి. తలపెట్టినందున రెండుమతాలమధ్య తలెత్తి ఉద్రిక్తపరిస్థితులు ఏర్పడగలవని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అన్ని పార్టీలను సమావేశపరచి అయోధ్య సమస్య పరిష్కరించాలని ఆయన కోరారు.

ఇంటర్వ్యూలువాయిదా

హైదరాబాద్, నవంబర్ 25:

తెలుగువిశ్వవిద్యాలయంలోని తులనాత్మక అధ్యయన కేంద్రంలో లెక్చరర్ పోస్టులకు డిసెంబర్ 1వ తేదీ జరగవలసిన ఇంటర్వ్యూలను పరిపాలన సంబంధమైన కారణాలవల్ల వాయిదా వేసినట్లు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్వ్యూలు మళ్ళీ ఎప్పుడు జరిగేది తరువాత ప్రకటిస్తామని ఆయన తెలిపారు.

సంచలన వార్త! ఆంధ్రసచిత్రవారపత్రిక లో పాఠకులకోసం

విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, నటరత్న, డాక్టర్ ఎన్.టి.రామారావు ప్రత్యేకంగాయిచ్చిన స్పెషల్-సెన్సేషనల్ ఇంటర్వ్యూ!

- 'నటరత్న' దృష్టిలో దైవమంటే ఎవరు? అది ఎలా వుంటుంది?
- ఎన్టీఆర్-జీవితంలో మరిచిపోలేని-పుణ్యస్మృతి ఏమిటి?
- టి.వి-"రామాయణం" - "మహాభారత్"ల కంటే ఘనంగా నేషనల్ నెట్‌వర్క్ ప్రోగ్రామ్‌లో ఒక మహత్తర కళావైభవాన్ని నిర్మించే అవకాశం వుందా?
- డాక్టర్ నందమూరి దినచర్య ఏమిటి? రోజూ- బ్రహ్మముహూర్తంలోనే ఆయన ఎందుకు మేల్కొంటారు?
- వెన్నెల వెండితెర మీద 'బొబ్బిలిపులి' - 'కొండవీటి సింహం' లాంటి చిత్ర రత్నాల్లో 'నటరత్న' మళ్లీ కనుల విందు చేయనున్నారా?
- "బుద్ధుని వంటి మానవత్వం గల సంఘ సంస్కర్త నాకు మరెవరూ కన్పించలేదు!" -బుద్ధుని గురించి ఆయన వ్యాఖ్యానం ఏమిటి?
- ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న 'నా దేశం' పత్రిక ఎప్పుడు వెలువడుతుంది?
- "భారతదేశం" పార్టీ గురించి శ్రీ నందమూరి ఆలోచన ఏమిటి?
- "యుగపురుషుడు" జీవితాశయం ఏమిటి???

ఆంధ్రపత్రిక సినీ స్పెషల్ రిపోర్టర్ శ్రీ భీశెట్టి జరిపిన లేటెస్ట్ ఇంటర్వ్యూ

త్వరలో!

వారపత్రికల్లో మేటిపత్రిక అందరు మెచ్చే ఆంధ్రసచిత్రవారపత్రిక

అతి త్వరలో!

ఆకాశవాణి 26-11-90 సోమవారం

హైదరాబాద్ "ఎ"

ఉ. 5.55 వందేమాతరం, మంగళధ్వని, దేశభక్తి గేయం
6.10 భక్తిరంజని
7.00 ఈనాటిప్రసారవిశేషాలు
7.15 ఉదయతరంగిణి
8.30 కర్నాటకసంగీతం
మ. 12.40 మన్నక్కల్ ఎస్.రంగరాజన్-కర్నాటకగాత్రసంగీతం
సా. 6.30 గ్రామసీమలు
రా. 9.30 చిత్రసీమ
10.00 ఆకాశవాణి సంగీతసమ్మేళనం
11.10 వాతావరణసూచన

హైదరాబాద్ "బి"

ఉ. 6.30 వందేమాతరం, మంగళధ్వని
7.15 ఆం.ప్ర.సాంఘిక విశ్వవిద్యాలయంపాఠాలు
8.00 యువవాణి-తెలుగు
మ. 2.30 మరాఠికార్